

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 116 పేజీలు : 10+4 వెల : 6.50


**ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ నేడు సిఎం కెసిఆర్‌తో భేటీ** 3లో

**జూన్ 15 నుంచి ఎంసెట్ కౌన్సెలింగ్**



శుక్రవారం కొత్త పార్లమెంటు భవనాన్ని పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

## జాతి గర్వించే రీతిలో
# కొత్త పార్లమెంటు

**ఉభయసభల ప్రాంగణాన్ని పరిశీలించిన ప్రధాని మోడీ**

**స్పీకర్ ఛాంబర్, మిగిలిన ప్రాంగణంలో కలయదిరిగిన పిఎం**

**రేపు తెల్లవారుజామున యాగం, బహు మత ప్రార్థనలతో వేడుక ఆరంభం**

**నాలుగు అంతస్తుల భవనం 64,500 చ.మీ. విస్తీర్ణంలో నిర్మాణం**

**న్యూఢిల్లీ, మే 26:** ప్రతిభారతీయుడు గర్వించదగిన రీతిలో కొత్త పార్లమెంటు భవనం ఉందని ప్రధాని మోడీశుక్రవారం వెల్లడించారు. కొత్తగా నిర్మించిన పార్లమెంటు కాంప్లెక్స్ విడియోను తన ట్విట్టర్‌లో పోస్టుచేసారు. మై పార్లమెంట్ మై ప్రైడ్ హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లో పంచుకోవాలని ప్రజలను కోరారు. తాను రీట్వీట్‌చేసే విడియోను వారే స్వీయ స్వరంతో సోషల్ మీడియాలో ప్రచారంచేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. శుక్రవారం కొత్త పార్లమెంటు భవనంలోని లోక్‌సభ ప్రాంగణంలో మోడీ స్వయంగా పర్యటించి అన్నింటినీ పరిశీలించారు. స్పీకర్ ఛాంబర్‌తోపాటు సభాప్రాంగణం మొత్తం కలియతిరిగారు. అనంతరం విడియోను సైతంతన ట్విట్టర్‌ఖాతాలో ట్వీట్‌చేసారు. లోక్‌సభ, రాజ్యసభ ప్రాంగణాలను మొత్తం ప్రధాని పరిశీలించారు. కాగా కొత్త పార్లమెంటు భవనాన్ని ఆదివారం ≫2



**రూ. 75 ప్రత్యేక నాణెం**



**న్యూఢిల్లీ, మే 26:** దేశరాజధానిలో కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఆర్థిక మంత్రిత్వ శాఖ రూ.75 నాణేన్ని విడుదలచేస్తోంది. ఈ నాణెంపై ప్రధానంగా పార్లమెంటుభవనం ముందు ఉంచిన అశోకస్తంభంపైఉన్న సింహం గుర్తుతో ≫2

**రాజదండం రూపశిల్పులకు ఆహ్వానం** 5లో



# రైతు గుండెకు 'నకిలీ' పోటు..

## రాష్ట్రంలో భారీగా నకిలీ విత్తనాల పట్టివేత

గద్వాలలో రూ. 2 కోట్ల విలువైన 23 క్వింటాళ్లు సీజ్

వికారాబాద్‌లో 10 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్‌లో రూ.85 లక్షల విలువైన 2.65 టన్నులు స్వాధీనం



వికారాబాద్‌లో మాట్లాడుతున్న ఎస్పీ



గద్వాలలో పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ విత్తనాలు

**హైదరాబాద్/వికారాబాద్/గద్వాల, మే 26, ప్రభాతవార్త:** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో నకిలీ విత్తనాల పట్టుబడ్డాయి. వానా కాలం దగ్గరపడటంతో నకిలీ విత్తనాల దందాకు కొందరు నకిలీ వ్యాపారులు తెరలేపారు. తక్కువ ధరకే విత్తన ప్యాకెట్లు విక్రయిస్తామని రైతులకు ఎరవేసి నకిలీ దందాను కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని పలు చోట్ల శుక్రవారం జరిపిన దాడుల్లో పెద్ద ఎత్తున నకిలీ విత్తనాలను టాస్క్‌ఫోర్స్ బృందాలు స్వాధీనం చేసుకున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో శుక్రవారం టాస్క్ ఫోర్స్ బృందాలు దాడులు చేసి దాదాపు 23 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. ప్రముఖ కంపెనీకి చెందినవిగా భావిస్తున్న ఈ విత్తనాలను ధరూర్, మల్దకల్ మండలాలకు చెందిన ముగ్గురు వ్యక్తుల ఇండ్లలో నిల్వ ≫7

# దేశానికే ఆదర్శం

## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా హ్యాట్రిక్ తథ్యం

### మిర్యాలగూడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీష్



**మిర్యాలగూడ క్రైం, మే 26 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పలు పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని,అ పథకాల అమల్లో రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర వైద్యరోగ్యశాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌తో కలిసి ప్రాంతీయ అసుపత్రిలో రూ.14 కోట్ల వ్యయంతో 200పడకల భవన నిర్మాణంతో పాటు పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో బస్తీదావఖాన, రూ.5,6కోట్లతో నిర్మిస్తున్న 28 ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనాలు తదితర అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేశారు.

అనంతరం స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపు గ్రౌండ్‌లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కేసీఆర్ పాలనను దేశమే గర్విస్తుందని, అందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను నఖలు కొట్టి కేంద్ర ప్రభుత్వం పేర్లు మార్చి దేశమంతా అమలు చేస్తుందన్నారు. పదేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరువేల ఉద్యోగాలు ఇస్తే..9ఏళ్లకాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 13,500 ఉద్యోగాలు ఇచ్చిందని, నిరుద్యోగం తెలగాణలో లేదని, కాంగ్రెస్ పార్టీలో పదవుల నిరుద్యోగం ఉందన్నారు. ప్రత్యేక ప్రణాళికతో మనం చేస్తున్న అభివృద్ధిని, పథకాలు అమలు చూసి పంచాయతీరాజ్ విభాగంలో కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో పలు అవార్డులు ఇచ్చిందని, ఢిల్లీలో అవార్డు ఇచ్చి గల్లీలో తిడుతుందని, వారికి అభివృద్ధి అనే ఆయుధంతో సమాధానం చెబుతామన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉతన్సవాలను పండుగ వాతావరణంలో సాధించిన విజయాలను 21 రోజుల పాటు వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలియజేస్తూ ఘనంగా నిర్వహించుకుందామన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రతికార్యకర్త ≫2



**అవినాష్ బెయిల్‌పై హైకోర్టులో**

# 'సాగుతున్న' విచారణ

**నేడు మూడవ రోజు కొనసాగింపు**

**వివేకా హత్యకేసు**

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వరుసగా రెండవ రోజు కూడా వాదనలు కొనసాగాయి. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గురువారం నాడు వెకేషన్ కోర్టులో మొదలైన వాదనలు శుక్రవారం కూడా కొనసాగాయి. మొదట అవినాష్ రెడ్డి తరపు న్యాయవాది ఐదు గంటల ≫2

**ఎర్ర గంగిరెడ్డి వ్యవహారంలో హైకోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే** 3లో



# ప్రముఖ దర్శకుడు కె. వాసు కన్నుమూత

**హైదరాబాద్, మే 26,ప్రభాతవార్త:** సినీపరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. సీనియర్‌నటుడు శరత్‌బాబు మరణవార్త మరవకముందే ప్రముఖ దర్శకుడు కే.వాసు కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్న ఆయన ఓప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో సినీపరిశ్రమలో విషాదం నెలకొంది. సీనియర్ దర్శకుడు ≫2

# ఈ యేడాది సాధారణ వర్షపాతమే

**వాతావరణ శాఖ తాజా అంచనా**

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** మంట పెడుతున్న ఉష్ణోగ్రతలు, ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు పెద్దగా కురిసే అవకాశాలు తక్కువని ఇప్పటికే ప్రకటించిన భారత వాతావరణ శాఖతాజాగా చల్లటి కబులు చెప్పింది. ఈ ఏడాది సాధారణ స్థాయిలో వర్షాలు ఉండవచ్చంటూ తాజాఅంచనాలను శుక్రవారం వాతావరణ శాఖ వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు బలంగా ఏర్పడిన తర్వాతే జూన్ 4వ తేదీ నాటికి కేరళలోకి ప్రవేశిస్తాయని అంచనా వేసింది. జూన్ 1వ తేదీ లోపు రుతుపవనాలు వస్తాయని ఆశించడం లేదని తెలియచేసింది, దేశంలో జూన్ నుండి సెప్టెంబర్ నెల వరకూ నైరుతి రుతుపవన కాలంలో వర్షపాతం అధిక శాతం సాధారణ స్థాయిలో ఉండొచ్చని తెలిపింది. దీర్ఘకాల సగటు వర్షపాతం 96 శాతం నుండి 104 శాతం మధ్య నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.

ఈ ఏడాది రుతుపవనాలు సాధారణంగా ఉండే వీలుందని వెల్లడించింది. వచ్చే వారం వరకూ అరేబియా సముద్రంలో తుఫాను వచ్చే అవకాశం కనిపించడం లేదని తేల్చి చెప్పింది. భారత్‌లో ప్రాంతాలవారీగా ≫2

## 'ఢిల్లీ లిక్కర్'కంటే
# ఓఆర్ఆర్ పెద్ద స్కాం

**లక్షల కోట్ల ఆస్తిని రూ. 7 వేల కోట్లకు తాకట్టు పెట్టారు**

**కన్సెషన్ అగ్రిమెంట్ నిజమా, కాదా?**

**రాష్ట్రంలో బిఆర్ఎస్ గెలవాలని బిజెపి కోరుకుంటోంది**

**తీవ్ర ఆరోపణలు చేసిన పిసిసి చీఫ్ రేవంత్**



**హైదరాబాద్, మే 26 ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే ఓఆర్ఆర్ టోల్ స్కాం వెయ్యిరెట్లు పెద్దదని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రూ.లక్షల కోట్ల విలువైన ఔటర్ రింగ్ రోడ్డును రూ.7000కోట్లకు తెగనమ్మారన్నారు. ఓఆర్ఆర్ కెటిఆర్ ధన దాహానికి బలైందని ఆరోపించారు. ఓఆర్ఆర్ టెండర్ల వ్యవహారంలో కల్వకుంట్ల కుటుంబం దారిదోపిడికి పాల్పడిందన్నారు. ఇందులో కెసిఆర్, కెటిఆర్ లబ్దిదారులు అయితే సూత్రదారులు, పాత్రదారులు సోమేష్‌కుమార్ అరవింద్‌కుమార్‌లు అంటూ ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓఆర్ఆర్ టోల్ స్కాంపై కేంద్రం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఎందుకు విచారణ జరిపించడం లేదని నిలదీశారు. గతంలో ఇదే అంశంపై టెండర్ దక్కించుకున్న సంస్థకు అనుకులంగా నిబంధనలు మార్చడం, బేస్ ప్రైస్ లేకుండా టెండర్లు పిలవడం, హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ 2031తో ముగుస్తుందన్నారు.

ఈ నేపథ్యంలో 30 సంవత్సరాలు లీజుకు ఇస్తే సమస్యలువస్తాయని, అంత సుదీర్ఘకాలం కాకుండా వ్యవధి ఉండాలన్నారు. అంతేకాకుండా దేశంలో ఏ రహదారి టెండర్‌అయినా 15 నుంచి 20 సంవత్సరాలకు మించి లేదన్నారు. ఈ విషయం ఎన్‌హెచ్ఏఐ సూచించిన పట్టించుకోకుండా టెండర్ ప్రక్రియను చేపట్టిన విధానాన్ని ప్రస్తావించారన్నారు. నాకున్న సమాచారం మేరకు టెండరు దక్కించుకున్న సంస్థ టెండరు మొత్తం విలువలో 10 శాతాన్ని 30 రోజుల్లోగా, మిగిలిన 90శాతాన్ని 120 రోజుల్లోగా చెల్లించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఇటువంటి నిబంధనలు లేవని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మీడియా సమావేశంలో వెల్లడించారన్నారు. కానీ డబ్బుల చెల్లింపుకు సంబంధించిన కన్సెన్ అగ్రిమెంట్‌లో స్పష్టంగా నిబందనలు ఉన్నాయన్నారు. అగ్రిమెంట్‌లోని 20,21 పేజీల్లో మేం చెప్పిన నిబంధనలు ఉన్నాయన్నారు. నేను చెప్పింది 10శాతమేనని, కానీ వాస్తవంగా 30 రోజుల్లో 25శాతం టెండర్ పొందిన సంస్థ చెల్లించాలని, 75 శాతాన్ని 120 రోజుల్లో ≫2



పాలిసెట్ ఫలితాలను విడుదల చేస్తున్న నవీన్ మిట్టల్

## పాలిసెట్‌లో
# బాలికల హవా

**మొత్తం ఉత్తీర్ణత 82.77%**

**బాలికలు-86.63%, బాలురు-78.62%**

**జూన్ 14 నుంచి మొదటి విడత కౌన్సెలింగ్**

**జులై 15 నుంచి క్లాసులు**

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో 3 సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతోపాటు వ్యవసాయ, ఉద్యానవన మరియు వెటర్నరీ డిప్లమా కోర్సుల్లో చేరేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష పాలీసెట్-2023 ఫలితాలు విడుదల చేశారు. పాలీసెట్-2023లో పరీక్షకు హాజరైన వారిలో 82.77 శాతం అర్హత సాధించారు. అర్హత సాధించిన వారిలో అబ్బాయిల కంటే అమ్మాయిల శాతం ఎక్కువగా ఉంది. పరీక్షకు హాజరైన వారిలో బాలురు 78.62 శాతం అర్హత సాధించగా.. బాలికలు 86.63 శాతం అర్హత సాధించారు. పాలీసెట్-2023 ఫలితాలను సాంకేతిక విద్య శాఖ కమిషనర్ నవీనన మిత్తల్ శుక్రవారం మాసబ్‌టాంక్‌లోని సాంకేతిక భవన్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ శ్రీనాథ్ పాల్గొన్నారు. పాలీసెట్ మొదటి విడత కౌన్సెలింగ్‌ను జూన్ 14 నుంచి ప్రారంభించనున్నట్టు నవీన్ మిత్తల్ ప్రకటనలో తెలిపారు. పాలీసెట్-2023కు రాష్ట్ర వ్యాప్తంగా 1,05,742 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 98,274 మంది అర్హత సాధించారని తెలిపారు. ఎంపిసి విభాగంలో బాలురు 43,001 మంది, బాలికలు 37,357 మంది అర్హత సాధించారు. ఇక ఎంబైపిసి విభాగంలో బాలురు 43,006 మంది.. బాలికలు 37,746 మంది అర్హత సాధించారు. పాలీసెట్-2023లో 30 శాతం మార్కులను అర్హతగా ప్రకటించినట్టు తెలిపారు. ఎస్సీలో 17,091 మందికి ఎస్టీల్లో 7861 మందికి ర్యాంకులను ప్రకటించారు.

**ఎంపిసిలో టాప్ 3 ర్యాంకుల వివరాలు..**

ఎంపిసి విభాగంలో 120 మార్కులకు గానూ 119 మార్కులతో సూర్యాపేట జిల్లాకు చెందిన సురభి శరణ్య మొదటి ర్యాంక్‌ను సాధించింది. 118 మార్కులతో సూర్యాపేటకు చెందిన షేక్ అబుబాకర్ సిద్ధికీ 2వ ర్యాంక్‌ను సొంతం చేసుకోగా, 118 మార్కులతో మెదక్ జిల్లాకు చెందిన గౌడిచర్ల ప్రియాన్ష్ కుమార్, హైదరాబాద్ జిల్లాకు చెందిన ప్రొద్దటూరి ప్రణీత్ 3వ ర్యాంక్‌ను సాధించారు.

**ఎంబైపిసిలో టాప్ 3 ర్యాంకుల వివరాలు..**

ఎంబైపిసికి సంబంధించి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన చీర్ల ఆకాశ్ 116 మార్కులతో 1వ ర్యాంక్‌ను సాధించాడు. సూర్యాపేట జిల్లాకు చెందిన మిర్యాల అక్షయతారా ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో 'ఇండియా డిఫెన్స్ కాన్‌క్లేవ్'కు హాజరైన కేంద్రమంత్రి జితేంద్రసింగ్

## కొత్త పార్లమెంటు

≫ప్రారంభించనున్నారు. ఈ వేడుకలు తెల్లవారుజామున హవన్ మరియు బహుళ మత ప్రార్థనలతో ప్రారంభిస్తారు. ఉదయం ఏడు గంటలకు కొత్తభవనం వెలుపల హవనం నిర్వహిస్తారని, క్రైస్తవమానికి చెందిన ప్రధాన అర్చకులు ఉత్సవ రాజదండాన్ని మోదీకి అందజేస్తారని లోక్‌సభ సెక్రటేరియట్ అధికారులు తెలిపారు. కొత్తపార్లమెంటు భవనంలో స్పీకర్ కుర్చీకి సమీపంలో సెంగోల్ అంటేఈ రాజదండాన్ని ఏర్పాటుచేస్తారు. ఈకార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, మాజీ ప్రధాని హెచ్‌డీదేవెగౌడ, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌నారాయణ్ తదితరులు హాజరవుతున్నారు. త్రిభుజాకారంలో నాలుగు అంతస్తుల పార్లమెంటు భవనం 64,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. ఈ భవనంలో జ్ఞానద్వార్, శక్తిద్వార్, కర్మద్వార్ అనే మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి. అనంతరం లోక్‌సభను ప్రధానమోదీ లాంఛనంగా ప్రారంభిస్తారు.

## ప్రత్యేక నాణెం

≫ఉంటుంది. మధ్యలో సింహం దిగువభాగంలో సత్యమేవ్‌జయతే అన్న అక్షరాలు లిఖించి ఉంటాయి. అశోక స్తంభంపై భారత్ అనే పదాలు దేవనాగరి లిపిలో ముద్రించారు. అలాగే ఆంగ్లంలో ఇండియా అన్న పదం కుడివైపున ముద్రించారు. వెనుకభాగంలో ఈ నాణెంపై పార్లమెంటు కాంప్లెక్స్ చిత్రం ఉంటుంది. 2023 సంవత్సరం కూడా ఈ కాంప్లెక్స్ కిందనే ముద్రించినట్లు ఆర్థికశాఖ వివరించింది. వృత్తాకారంలో ఉండే ఈ కాయిన్ 44 మిల్లీమీటర్ల డయామీటర్ వైశాల్యంతో ఉంటుంది. 35 గ్రాముల బరువు ఉంది. 50శాతం వెండి, 40శాతం రాగి, ఐదు శాతం నికెల్, ఐదుశాతం జింక్ మూలవనరులుగా ఈ నాణేన్ని తయారుచేసారు. 2023లోనే భారత్ 75వ స్వాతంత్ర్యదినోత్సవ సంవత్సరం జరుపుకుంటోంది.

## కె. వాసు కన్నుమూత

≫ కె.ప్రత్యగాత్మ కుమారుడే కె.వాసు. ఆయన బాబాయి హేమాంబరధరరావు దర్శకులే. కృష్ణాజిల్లా ముదునూరుకు చెందిన ఆయన తండ్రి బాటలోనే సినీపరిశ్రమలోకి అడుగుపెట్టి ప్రేక్షకులను అలరించేలా పలు చిత్రాలు తెరకెక్కించారు. కె.వాసు దర్శకత్వంలో వచ్చిన తొలిచిత్రం "ఆడపిల్ల తండ్రి "కృష్ణంరాజు హీరోగా నటించిన ఈసినిమా బాక్సాఫీసు వద్ద మంచి విజయాన్ని అందుకుంది. 'ప్రాణం ఖరీదు'తో ఈయనే చిరంజీవిని నటుడిగా పరిచయం చేశారు. 'కోతలరాయుడు' 'సరదా రాముడు' పక్కింటి అమ్మాయి 'కలహాల కాపురం' అల్లుళ్ళొస్తున్నారు "కొత్తదంపతులు' 'ఆడపిల్ల' 'పుట్టినిల్లా మెట్టినిల్లా' చిత్రాలు వాసుకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. 2008లో విడుదలైన 'గజిబిజి' సినిమా తర్వాత వాసు దర్శకత్వానికి దూరమయ్యారు.

# 'సాగుతున్న' విచారణ

≫పాటు తన వాదనలు వినిపించారు. ఈ కేసులో అవినాష్ రెడ్డి పేరు మొదట్లో లేదని, అయితే కొంత కాలం తరువాత ఎర్ర గంగిరెడ్డి వాంగ్మూలం, అప్రూవర్‌గా మారడం వంటి అంశాల నేపథ్యంలో సిబిఐ అధికారులు చేర్చారని న్యాయవాది తెలిపారు. 2020 జులై తొమ్మిదవ తేదీన వివేకా హత్య కేసుపై సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయగా 2021 జులై 21వ తేదీన రంగన్నను సిబిఐ విచారించిందని అవినాష్ రెడ్డి తరపు న్యాయవాది వాదించారు. రంగన్న స్టేట్‌మెంట్ రికార్డు చేసి ఏడాది పాటు వదిలేశారని, అందులో నలుగురి పేర్లే ఉన్నాయని ఆయన తెలిపారు. ఇదే సమయంలో సిబిఐ అధికారులు దస్తగిరిని నెల రోజుల పాటు విచారణకు పిలవలేదని, మున్నా దగ్గర డబ్బులు దొరికినా ఛార్జిషీట్‌లో ఈ విషయాన్ని చేర్చలేదని న్యాయవాది వాదించారు. దస్తగిరి వాంగ్మూలంలో అవినాష్ రెడ్డి పేరు ఎక్కడైనా చెప్పాడా...? అని జడ్జి ప్రశ్నించారు. దీనికి అవినాష్ రెడ్డి తరపు న్యాయవాది బదులిస్తూ మొదటి వాంగ్మూలంలో దస్తగిరి అవినాష్ రెడ్డి పేరు చెప్పలేదని, చివరి వాంగ్మూలంలో తన వెనుకాల అవినాష్ రెడ్డి ఉన్నట్లు చెప్పాడని న్యాయవాది తెలిపారు. కాగా అవినాష్ రెడ్డి తరపు న్యాయవాది ఐదు గంటల పాటు తన వాదనలు వినిపించడంతో తనకు కూడా అంతేసమయం ఇవ్వాలని వివేకా తనయ డాక్టర్ సునీత రెడ్డి తరపు న్యాయవాది కోరగా దీనిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సునీత రెడ్డి న్యాయవాదిపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయమూర్తి హద్దులు మీరవద్దని కోరారు. కాగా శుక్రవారం అవినాష్ రెడ్డి తరపు న్యాయవాది ఐదు గంటలు వాదనలు వినిపించగా సునీతా రెడ్డి న్యాయవాది గంట పాటు వాదించారు. అనంతరం దీనిపై విచారణను శనివారానికి వాయిదా వేశారు. శనివారం ఉదయం 10.30 గంటలకు తిరిగి దీనిపై వాదనలు మొదలవుతాయి.

## తమిళనాడు విద్యుత్ మంత్రి సెంథిల్‌బాలాజీ
# సోదరుడి నివాసాల్లో ఐటి సోదాలు

**కరూర్, మే 26:** కరూర్, మరికొన్ని ఇతర ప్రదేశాల్లో తమిళనాడు విద్యుత్, ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి వి.సెంథిల్‌బాలాజీతో అవినాభావ సంబంధాలున్న వారి ఇళ్లు ఇతర ప్రదేశాల్లో ఆదాయం పన్ను అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. మిగతా ప్రాంతాలతోపాటు కరూర్‌లో రామకృష్ణపురంలోని మంత్రి సెంథిల్ బాలాజీ సోదరుడి నివాసం ఐటి అధికారులు శుక్రవారం ఉదయం 6.30 గంటలకే సోదాలు మొదలెట్టారని, ఈ తనిఖీలు రోజంతా కొనసాగే అవకాశం ఉంది. రాష్ట్రంలోని టస్‌మాక్ అవుట్‌లెట్‌లతోపాటు వాటికి అనుబంధంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రైవేట్ బార్లలో పెద్ద ఎత్తున అ క్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ మేరకు ప్రతిపక్ష పార్టీలు ఎఐఎడిఎంకె, బిజెపి వేర్వేరుగా గవర్నర్ ఆర్‌ఎన్ రవికి పిటిషన్లు అందజేసిన కొద్దిరోజులకే ఐటి సోదాలు మొదలయ్యాయి. అయితే.. మంత్రి బంధువుల నివాసాల్లో ఐటి సోదాలు జరుగుతున్న విషయం తెలియగానే మంత్రి సెంథిల్ బాలాజీ మద్దతుదారులు, పెద్ద సంఖ్యలో డిఎంకె కార్యకర్తలు మంత్రి సోదరుడు అశోక్ నివాసం వద్ద గుమికూడారు. ఆదాయపు పన్ను అధికారుల చర్యలపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతే కాకుండా అశోక్ నివాసంలోకి ప్రవేశించేందుకు యత్నిస్తున్న ఓ మహిళా ఐటి అధికారిని పార్టీ కార్యకర్తలు ఘెరావ్ చేశారు. ఈ సందర్భంగావారు ఆమెతో వాదానికి దిగుతూ ఆమె గుర్తింపుకార్డు చూపాలని పట్టుబట్టారు. పైగా తమ ఆఅధికారిదాడికి పాల్పడ్డారని డిఎంకె కార్యకర్తలు పేర్కొన్నారు. అంతటితో ఆగని నిరసనకారులు ఆదాయపుపన్ను అధికారులకు చెందిన ఓవాహనంపై రాళ్లురువ్వడంతో కారు అద్దాలు పలిగిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

# దేశానికే ఆదర్శం

≫ ఇంటింటి ప్రచారం నిర్వహించి, నియోజకవర్గంలో సుమారు 80వేల మంది ఈ పథకాల వల్ల లబ్దిపొందారని, కాంగ్రెస్, బిజెపి శ్రేణుల విష ప్రచారాలపై విజ్ఞతతో సమాధానం చెప్పాలన్నారు. ప్రాంతీయ అనుపత్రికి బ్లడ్‌బ్యాంక్‌ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయరంగ అభివృద్ధికి సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రత్యేకమైన కార్యచరణతో పనిచేస్తుందని, అందులో భాగంగానే 24గంటలు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్, చిన్ననీటి వనరుల అభివృద్ధితో పాటు యాదాద్రిపవర్ ప్లాంట్ నిర్మాణం తదితర చారిత్రాత్మక పథకాలతో జిల్లానే బిఆర్‌ఎస్ ఖిల్లాగా మార్చిందన్నారు.




మణిపూర్‌లో శాంతియుత పరిస్థితులకోసం ప్రదర్శన జరుపుతున్న ప్రజలు

# చైనాలో కరోనా కొత్త వేరియంట్ కలకలం

**చైనా, మే 26:** కరోనా పుట్టినిల్లు అయిన చైనాలో మళ్లీ కరోనా విజృంభిస్తోంది. దేశంలో కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ ఎక్స్‌బిబి కేసుల సంఖ్య భారీగా పెరుగుతున్నాయి. జూన్‌లో అదికాస్త గరిష్టస్థాయికి చేరుకుంటుందని, చివరి వారం కల్లా దాదాపు 6.5 కోట్ల మంది ఈ వ్యాధి బారినపడే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కరోనాను నిరోధించే వ్యాక్సిన్‌ల నిల్వను పెంచే దిశగా చర్యలు ప్రారంభించింది. అలాగే ఈ కొత్త వేరియంట్‌ని ఎదుర్కొనేలా వ్యాక్సిన్‌లను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నట్లు ప్రముఖ చైనీస్ ఎపిడెమియాలజిస్ట్ ఝూంగ్ నాన్షాన్ తెలిపారు. అలాగే వృద్ధులు జనాభాలో మరణాల పెరుగుదలను నివారించడానికి శక్తిమంతమైన టీకా బూస్టర్‌తో పాటు యాంటీ వైరల్ మందులను సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు.

ఇక బీజింగ్ సెంట్రల్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, గత నెల్లో కరోనా కేసులు భారీగా నమోదయ్యాయి. ఏప్రిల్ చివరి వారం కల్లా మరింత ప్రబలంగా కేసులు నమోదవ్వడం ప్రారంభమైంది. ఇదిలా ఉండగా, గత యేడాదిలో శీతాకాలంలో జీరో కొవిడ్ విధానాన్ని ఎత్తివేసినప్పటి నుంచి అనూహ్యంగా కేసులు నమోదవ్వడమే కాకుండా దేశంలో దాదాపు 85శాతం మంది అనారోగ్యం బారినపడిన విషయం విదితమే. కాగా యూనివర్సిటీ హాంకాంగ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఎపిడెమియాలజిస్ట్ మాత్రం ప్రస్తుత వేవ్‌లో కేసుల సంఖ్య తక్కువగా ఉండడమే కాకుండా మరణాలు కూడా తక్కువగానే నమోదవుతాయని చెబుతున్నారు. ఇది తేలికపాటి వేవ్‌గానే పరిగణిస్తున్నాం, కానీ ఈ మహమ్మారి ఇప్పటికీ ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపించడం బాధకరమని ఎపిడెమియాలజిస్ట్ అన్నారు.

# పుతిన్ ప్రాణాలపై ఉక్రెయిన్ గురి
## ఎలా కాపాడుకోవాలో తెలుసన్న రష్యా

**మాస్కో, మే 26:** తమ కిల్‌లిస్ట్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ తొలి స్థానంలో ఉన్నారని ఉక్రెయిన్ నిఘా అధికారి సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనికి రష్యా నుంచి దీటైన కౌంటర్ వచ్చింది. పుతిన్ భద్రత విషయంలో ఏం చేయాలో తమ సిబ్బందికి తెలుసని బదులిచ్చారు. ఉక్రెయిన్ మిలిటరీ ఇంటిలిజెన్స్ సర్వీస్‌కు చెందిన వాదిమ్ స్కిబిట్స్కీ ఓ అంతర్జాతీయ మీడియాతో మాట్లాడుతూ కీవ్ పుతిన్‌ను హత్య చేయాలని అనుకుంటోంది. ఎందుకంటే యుద్ధంలో ఏం జరగాలనేది ఆయనే నిర్ణయిస్తున్నారు మా కిల్‌లిస్ట్‌లో తొలి వరుసలో ఆయన పేరే ఉందని పుతిన్‌కు తెలుసు. మేం చేరువగా వస్తున్నామని పుతిన్ గుర్తించారు. అలాగే సొంత వ్యక్తుల చేతిలో ప్రాణాలు కోల్పోతాననే భయంతో జీవిస్తున్నారు. మా జాబితాలో పుతిన్‌తో పాటు రష్యా ప్రైవేటు సైన్యం వాగ్నర్ గ్రూప్ అధిపతి యెవ్‌గెనీ ప్రిగోజిన్, రక్షణశాఖ మంత్రి సెర్గీ షొయిగు, ఆర్మీ ఉన్నతాధికారులుఉన్నారు. పుతిన్‌ను టార్గెట్ చేయడం కష్టసాధ్యం. ఎందుకంటే ఆయన ఎక్కువగా సురక్షిత ప్రాంతాలకే పరిమితం అవుతున్నారు.

కానీ ఇటీవల తరచూ బహిరంగ కార్యక్రమాల్లో కనిపిస్తున్నారు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అలాగే ప్రతిఒక్కరు తమ చర్యలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో పుతిన్ రక్షణను మరింత కట్టుదిట్టం చేస్తారా?అని ప్రశ్నించగా క్రెమ్లిన్ ప్రతి నిధి దిమిత్రీ పెస్కోవ్ ఘాటుగాసమాధానం ఇచ్చారు. మమ్మల్నినమ్మండి. మాభద్రతా సిబ్బందికి వారు ఏం చేస్తున్నారో, ఏం చేయాలో తెలుసు అని బదులిచ్చారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:26/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 636584
2nd Prize Rs.7000/- 48419
3rd Prize Rs.3500/-
10878 15338 50358 64338 68096
85701 86149 91688 93900 94810
4th Prize Rs.200/-
1067 1456 2291 2470 4547 4610 5077
5414 6094 7076
5th Prize Rs.100/-
0150 0302 0734 1284 2173 2476 3301
8366 8659 9366
6th Prize Rs.50/-
0108 0955 2412 3218 4940 6789 8400
0145 1069 2422 3265 4983 6923 8518
0155 1150 2463 3360 5009 6937 8698
0278 1259 2473 3627 5015 6990 8920
0374 1411 2573 3653 5232 7094 9180
0395 1519 2583 3707 5553 7183 9385
0462 1709 2638 3963 5684 7192 9782
0477 1748 2662 4331 5772 7247 9874
0483 1793 2663 4355 5842 7281 9907
0505 1873 2702 4417 5858 7752 9941
0609 1984 2809 4623 6027 7769
0784 2044 2824 4698 6086 7933
0889 2083 2923 4716 6250 7943
0905 2114 3085 4870 6628 8277
0914 2208 3109 4926 6691 8399

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 344618
2nd Prize Rs.7000/- 32324
3rd Prize Rs.3500/-
31210 41852 41895 48236 55923
63098 63237 70972 81397 87556
4th Prize Rs.200/-
0743 1610 4252 4392 5460 5561 7005
7385 8432 9317
5th Prize Rs.100/-
0725 1070 1501 2768 2791 2930 3363
5931 8512 9338
6th Prize Rs.50/-
0006 1752 2737 4074 5770 7260 8901
0098 1754 2851 4106 5790 7294 9053
0449 1767 2924 4239 5908 7538 9276
0554 1772 2935 4353 5946 7568 9616
0646 1776 2943 4422 6033 7748 9662
0665 1847 2988 4475 6258 7751 9718
0686 1867 3191 4646 6479 7814 9727
0768 2065 3203 4717 6723 7929 9820
0825 2196 3294 4931 6818 7967 9849
0939 2233 3464 5115 6878 8402 9884
1022 2248 3540 5147 6900 8450
1038 2416 3755 5151 7155 8477
1086 2434 3778 5259 7157 8594
1145 2570 3827 5436 7189 8774
1549 2666 3874 5535 7195 8863

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:26/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 528431
2nd Prize Rs.7000/- 07739
3rd Prize Rs.3500/-
04269 11256 16907 27879 28280
59608 69300 76590 82120 86673
4th Prize Rs.200/-
0421 0486 2863 4579 5364 5843 6002
8444 9016 9127
5th Prize Rs.100/-
1349 1731 2009 2187 2433 2777 7413
8290 8897 9611
6th Prize Rs.50/-
0032 1597 3453 5188 6514 7849 9203
0283 1827 3515 5190 6683 7905 9338
0411 2065 3690 5594 6740 7916 9426
0721 2096 3693 5636 6832 7937 9520
1025 2165 3720 5730 6899 7945 9549
1065 2216 3885 5797 6948 8032 9565
1077 2413 3903 5834 6962 8198 9732
1098 2425 3945 5873 7025 8228 9837
1131 2654 3967 5967 7183 8571 9841
1314 3019 4215 6288 7296 8763 9916
1325 3235 4455 6309 7407 8817
1338 3250 4894 6346 7410 8888
1350 3348 4965 6456 7417 8922
1472 3363 5008 6463 7509 9023
1501 3395 5045 6467 7641 9096

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 454176
2nd Prize Rs.7000/- 96850
3rd Prize Rs.3500/-
04541 33792 34531 41088 43265
48849 56617 57240 75730 87454
4th Prize Rs.200/-
0566 0918 1783 3728 4764 5321 7947
8974 9004 9410
5th Prize Rs.100/-
0660 2553 2788 3018 5188 5754 6512
7088 7147 8538
6th Prize Rs.50/-
0273 1244 2129 3664 4701 6660 8097
0304 1279 2197 3806 4918 6680 8123
0464 1314 2248 3814 4940 6823 8143
0589 1489 2346 3824 4972 6884 8169
0710 1547 2373 3899 5066 6937 8325
0805 1549 2380 4021 5318 7004 8412
0849 1603 2544 4082 5401 7050 9161
0857 1653 2633 4179 5438 7269 9279
0885 1663 2845 4240 5614 7361 9635
0912 1731 2891 4353 5664 7437 9929
0919 1739 3010 4360 5984 7472
0924 1800 3136 4447 5989 7756
0965 1885 3169 4496 6356 7809
0980 1889 3212 4508 6363 7821
1056 2109 3341 4584 6367 7841

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:26/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 985969
2nd Prize Rs.7000/- 85586
3rd Prize Rs.3500/-
04990 08779 18775 31570 45168
48281 50176 51373 58557 66502
4th Prize Rs.200/-
3749 4565 4998 5254 5812 6382 8459
9091 9246 9678
5th Prize Rs.100/-
0026 0718 1534 3253 3329 6089 6670
7667 7851 8191
6th Prize Rs.50/-
0380 1421 2568 3875 5299 6994 8512
0498 1546 2696 3918 5577 6998 9029
0555 1581 2697 3932 5675 7090 9175
0567 1669 2713 3992 5714 7126 9273
0607 1708 2745 4166 5815 7344 9514
0820 1754 2755 4191 6001 7446 9574
0896 1773 2915 4200 6016 7612 9606
0927 1854 3164 4302 6023 7803 9648
0982 2001 3177 4329 6077 8008 9718
1021 2028 3215 4395 6350 8067 9925
1076 2089 3238 4542 6378 8090
1145 2242 3376 4681 6475 8095
1174 2339 3633 4704 6487 8332
1187 2407 3651 4771 6621 8396
1420 2427 3852 4820 6680 8415

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 723357
2nd Prize Rs.7000/- 60175
3rd Prize Rs.3500/-
04426 16880 18654 25680 50142
52140 62815 72192 87986 98617
4th Prize Rs.200/-
1189 1793 3604 4050 4226 5850 6014
7409 8639 8932
5th Prize Rs.100/-
0707 0968 4019 4600 5812 6005 8466
8881 9661 9702
6th Prize Rs.50/-
0117 1689 3165 4490 5984 7203 8681
0235 1700 3223 4496 6023 7336 8702
0320 1754 3441 4621 6117 7517 9249
0369 1960 3637 4651 6120 7618 9434
0522 2179 3746 4733 6339 7624 9455
0754 2243 3891 4809 6462 7653 9636
0773 2529 3912 4969 6472 7739 9709
0784 2552 4032 5078 6602 7862 9751
0843 2611 4075 5224 6697 7961 9793
0919 2624 4079 5254 6716 8241 9996
1192 2629 4107 5338 6730 8258
1199 2664 4174 5466 6823 8338
1203 2681 4231 5529 6976 8404
1276 2899 4266 5536 7040 8528
1584 3033 4380 5632 7162 8550

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:26/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 421137
2nd Prize Rs.7000/- 15234
3rd Prize Rs.3500/-
07350 19383 20989 21509 37587
57828 59503 75914 81880 96654
4th Prize Rs.200/-
1489 1988 4441 4456 6269 6560 8945
9554 9836 9864
5th Prize Rs.100/-
0288 0956 1590 1691 2344 2553 5968
6456 7148 7961
6th Prize Rs.50/-
0008 1656 2720 3746 5697 7562 8773
0161 1735 2966 3862 5733 7850 8787
0315 1867 2977 3865 5739 7918 8864
0725 1955 3076 4418 5776 7958 8963
0760 2075 3093 4711 5856 8010 8965
0813 2192 3164 4767 5998 8148 9044
0983 2278 3230 4789 6072 8169 9322
1019 2284 3246 4894 6084 8253 9708
1069 2406 3338 4991 6333 8296 9731
1154 2416 3463 5014 6532 8310 9790
1236 2522 3574 5029 6692 8369
1306 2612 3582 5193 6775 8567
1370 2639 3598 5298 7115 8580
1470 2663 3703 5367 7336 8656
1481 2702 3733 5536 7385 8717

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 136974
2nd Prize Rs.7000/- 61466
3rd Prize Rs.3500/-
05252 19980 25538 27773 52558
58886 63267 76638 80390 91155
4th Prize Rs.200/-
1642 1653 4868 4927 4933 5825 6060
6360 7444 9099
5th Prize Rs.100/-
0876 1011 1301 1493 2226 2960 3198
4580 7793 8132
6th Prize Rs.50/-
0022 1422 2646 4221 6063 7919 9259
0045 1489 2732 4255 6075 7958 9308
0062 1513 2828 4289 6367 8231 9460
0297 1970 2864 4362 6440 8316 9582
0543 2010 2902 4661 6750 8357 9591
0584 2110 3157 4891 6757 8358 9605
0595 2147 3173 5019 6842 8391 9666
0668 2201 3453 5052 6880 8443 9730
0684 2278 3549 5237 7100 8648 9828
0778 2301 3630 5304 7201 8719 9930
0894 2340 3998 5310 7353 8781
1191 2373 4000 5675 7541 9010
1346 2483 4010 5803 7547 9084
1361 2562 4100 5892 7579 9105
1378 2644 4211 5928 7837 9124

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:26/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 384438
2nd Prize Rs.7000/- 72183
3rd Prize Rs.3500/-
03732 14453 21132 22287 29450
36562 40053 49236 56965 93367
4th Prize Rs.200/-
1195 1752 2417 2663 3620 3868 3958
5163 6224 7917
5th Prize Rs.100/-
1062 1454 1571 4549 4759 5574 6995
7142 8775 9440
6th Prize Rs.50/-
0039 1649 3241 4255 5256 6968 9087
0117 1788 3411 4258 5325 7118 9100
0229 1902 3418 4297 5417 7130 9224
0645 1951 3468 4311 5602 7268 9354
0663 2083 3560 4437 5867 7423 9483
0768 2240 3652 4496 5900 7469 9627
0769 2264 3680 4518 6104 7489 9755
0835 2270 3681 4530 6317 7728 9964
0863 2362 3773 4532 6438 8023 9965
0981 2374 3888 4624 6522 8134 9970
1121 2407 3924 5059 6567 8247
1224 2752 4004 5144 6718 8464
1270 2840 4016 5223 6768 8893
1483 2852 4123 5229 6886 9004
1527 3085 4166 5236 6912 9047

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 552187
2nd Prize Rs.7000/- 43883
3rd Prize Rs.3500/-
32040 35251 38812 40682 45134
53363 54148 60001 77175 80030
4th Prize Rs.200/-
3289 3398 5888 6545 6645 7304 8279
8895 9400 9541
5th Prize Rs.100/-
3399 3453 3997 5714 5951 6806 8882
9040 9842 9977
6th Prize Rs.50/-
0178 1478 3043 4614 6187 7136 8338
0236 1481 3247 4647 6208 7211 8778
0274 1490 3502 4732 6437 7230 8785
0334 1711 3619 4806 6451 7234 9092
0383 1743 3670 4812 6492 7291 9356
0705 1778 3939 4941 6516 7305 9402
0769 1821 3955 5186 6566 7328 9557
0831 1921 3958 5288 6796 7576 9652
0882 1926 4172 5309 6801 7716 9825
0900 2017 4208 5424 6866 7749 9987
0976 2494 4217 5484 6894 7775
0986 2608 4345 5499 6896 7898
1081 2616 4383 5741 6942 7982
1298 2731 4502 5903 6977 8261
1437 2744 4608 6106 7017 8268

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:26/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 192643
2nd Prize Rs.7000/- 68187
3rd Prize Rs.3500/-
13509 13994 24210 35501 57662
68642 79561 81441 81615 92445
4th Prize Rs.200/-
1570 2593 2943 3083 4812 5768 6420
6601 7230 9349
5th Prize Rs.100/-
2169 2538 2753 3026 4733 4988 5277
6175 6196 8880
6th Prize Rs.50/-
0045 1652 3849 4829 6371 7228 9405
0250 1895 3950 4949 6414 7336 9427
0372 1904 3976 4967 6425 7474 9504
0500 2045 4006 5038 6482 7492 9532
0627 2088 4136 5213 6502 7692 9597
0769 2317 4172 5221 6506 7909 9611
0943 2463 4275 5290 6681 8014 9684
0974 2578 4305 5337 6714 8115 9767
1044 2656 4347 5449 6752 8324 9785
1045 2670 4414 5748 6839 8515 9922
1068 2760 4443 5875 6916 8524
1182 3022 4564 6148 7036 8930
1212 3488 4574 6203 7053 8955
1315 3609 4703 6276 7085 9008
1429 3614 4723 6277 7114 9191

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 434421
2nd Prize Rs.7000/- 89577
3rd Prize Rs.3500/-
12606 23998 34957 45870 56906
67844 78628 89114 91241 91918
4th Prize Rs.200/-
0340 3400 4482 4545 5916 5959 6773
7895 9561 9865
5th Prize Rs.100/-
3966 4193 4563 5071 5074 6238 7095
7663 7731 9063
6th Prize Rs.50/-
0039 1351 3447 5517 6624 7549 8659
0098 1512 3518 5518 6737 7880 8967
0350 1608 3563 5546 6767 7915 9184
0361 1689 3604 5684 6822 7920 9313
0558 1956 3625 5716 6920 7933 9366
0598 1989 3682 5748 6925 8013 9443
0639 2001 3684 5796 6982 8043 9451
0795 2244 3860 5833 7108 8123 9480
0806 2269 3997 5911 7177 8191 9632
0886 2428 4004 5932 7190 8276 9994
0918 2449 4154 5934 7335 8322
0960 2485 4398 6296 7349 8403
0964 2651 4671 6321 7368 8615
0971 2841 5079 6599 7428 8626
1190 2981 5234 6611 7537 8656

# వర్షపాతమే

≫ అంచనాలను గమనిస్తే దక్షిణ పీఠభూమి, మధ్య భారత్‌లోని ప్రాంతాలు, ఈశాన్య భారత్‌లో వర్షపాతం దీర్ఘకాల సగటు ఆధారంగాచూస్తే సాధారణస్థాయిలోనే నమోదు కావచ్చని లెక్కకట్టింది. అదే వాయువ్య భారత్‌లోని ప్రాంతాల్లో దీర్ఘకాల సగటులో 92 శాతం కంటే తక్కువే నమోదయ్యే వీలుందని వెల్లడించింది.

వర్షపాతం విస్తరణ అంతటా సమానంగా ఉంటే వ్యవసాయంపై పెద్దగా ప్రభావం ఉండదని చెప్పింది.

# ఓఆర్‌ఆర్ పెద్ద స్కాం

≫ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ నిబంధనలు ఏమైనా మార్చి ఉంటే ఆ మార్చిన నిబంధనలు ఏమిటో బయటపెట్టాలన్నారు. ఓఆర్‌ఆర్ టెండరుకు సంబంధించిన ఏప్రిల్ 27, 2023 లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ జరిగిందన్నారు. 30 రోజుల గడువు ముగిసిందన్నారు. అయితే రూ.7300కోట్లలో 25శాతం అంటే రూ.1800కోట్లు ప్రభుత్వానికి ఐఆర్‌బి చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ఆ సంస్థ డబ్బులు చెల్లించిదో లేదో తెలియదన్నారు. ఒక వేళ చెల్లించకుంటే నిబంధనలు ఉల్లంఘించినందుకు టెండర్ రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ విషయంలో మంత్రి కెటిఆర్ స్పందించాలన్నారు. అయితే విదేశీ పర్యటనలో బిజీగా ఉంటే అరవింద్‌కుమార్ స్పందించాలని, ఏ మాత్ర నిర్లక్ష్యం వహించిన అరవింద్‌కుమార్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ టెండరు నిబంధనలు మారిస్తే ఇది కూడా ఢిల్లీ లిక్కర్ స్కాం తరహా స్కాం అవుతుందన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపొందించినప్పుడు మొదట్లో నిబంధనలు కఠినతరంగా ఉంటే బిఆర్‌ఎస్ నాయకురాలు కవిత వెళ్లి లాబియింగ్ చేసి సౌత్ గ్రూప్‌కు అనుకూలంగా నిబంధనలు మార్చేలా చేశారు. ఆ వ్యవహారంలో రూ.100 కోట్ల రూపాయలు లంచంగా ఇచ్చారనేది ప్రధాన అభియోగం అన్నారు. దీన్ని అడ్డం పెట్టుకుని బిజెపి ప్రభుత్వం పెద్ద ఎత్తున అరెస్టులు చేసిందన్నారు. ఓఆర్ అంతకంటే పెద్ద అభియోగం అన్నారు. దాన్ని అడ్డంపెట్టుకుని పెద్ద ఎత్తున అరెస్టులు చేసిందన్నారు. ఓఆర్‌ఆర్ అంతకంటే పెద్ద స్కాం. లక్ష కోట్ల విలువైన ప్రాజెక్టులను రూ.7000కోట్లకు అప్పగించరన్నారు.

బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు ఒకే తానుముక్కలన్నారు. దీనికి తమిళనాడు, కర్ణాటక ఇంచార్జ్‌గా ఉండి ఇప్పుడు మధ్యప్రదేశ్‌కు ఇంచార్జ్‌గా ఉన్న నాయకుడు చేసిన వ్యాఖ్యలు ఇందుకునిదర్శనం అన్నారు. తెలంగాణలో బిజెపిది మూడో స్థానం అని వాళ్ల జాతీయ నాయకులే చెప్తున్నారన్నారు.

ఏ హామీలు అమలు చేశారని, ప్రజలకు ఏం నమ్మకం కలిగించారని హరీష్ తమ పాలనను సమర్థించుకుంటున్నారని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దళితులకుమూడు ఎకరాలు భూమి ఇచ్చినందుకా? టిఎస్‌పిఎస్‌పి పేపర్ లీకుకుండా చూసినందుకా, ఉద్యోగాలు భర్తీ చేయనందుకా, పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు పూర్తిచేయనందుకా ఏ విషయంలోన ప్రజలకు నమ్మకం కలిగించాలన్నారు. తాను స్వాతిముత్యం, మామ ఆణిముత్యం అంటే సరిపోదన్నారు.

# బాలికల హవా

≫ కూడా 116 మార్కులు సాధించినప్పటికీ 2వ ర్యాంక్‌ను సొంతం చేసుకోగా.. సూర్యాపేటకు జిల్లాకు చెందిన కైరోజు శశివర్ధన్ కూడా 116 మార్కులతో 3వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు.

**పాలిసెట్- 2023 కౌన్సెలింగ్ వివరాలు..**

**జూన్ 14 నుంచి పాలిసెట్ మొదటి విడత కౌన్సెలింగ్**

జూన్ 14 నుంచి 18 వరకు విద్యార్థులు స్లాట్ బుక్ చేసుకోవాలి.. 16 నుంచి 19 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. 16 నుంచి 21 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. 25న ప్రాథమిక సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన విద్యార్థులు 25 నుంచి 29 లోపు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఇక ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌కు సంబంధించి జులై 1న స్లాట్ బుక్ చేసుకోవాలి. 2న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. జులై 1 నుంచి 3 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇచ్చారు. 7న సీట్ల కేటాయింపు చేస్తారు. జులై 7 నుంచి 10 వరకు కాలేజీల్లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. సీటు పొందిన విద్యార్థులు జులై 12లోపు ఆయా కాలేజీల్లో రిపోర్ట్ చేయాలి. జులై 7 నుంచి 14 వరకు విద్యార్థులకు ఓరియంటేషన్ ఉంటుంది. జులై 15 నుంచి క్లాసులు ప్రారంభించనున్నారు.

**స్పాట్ అడ్మిషన్లు..**

జులై 7 నుంచి స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నారు. 8, 9 తేదిల్లో ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. 10న ర్యాంక్‌ను జనరేట్ చేస్తారు. 8 నుంచి 11 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జులై 14న సీట్ల కేటాయింపు చేస్తారు. 14, 15 తేదిల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. జులై 17లోపు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని.. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారంతో జూన్ 9న నోటిఫికేషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండనుందని సాంకేతిక విద్య శాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ జారీ చేసిన షెడ్యూల్ పేర్కొన్నారు.

**ఈ ఏడాది నుంచి 3 కొత్త ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు ప్రారంభం**

ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 3 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను ప్రారంభిస్తున్నట్టు నవీన్ మిత్తల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో మూడు బ్రాంచ్‌ల్లో 60 సీట్ల చొప్పున 180 సీట్లతో.. అలాగే భద్రాద్రి కొత్తగూడం జిల్లా మణుగూరులో మరో పాలిటెక్నిక్ కాలేజీలో అక్కడ 3 బ్రాంచ్‌ల్లో 60 సీట్లతో 180 సీట్లతో .. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో కూడా మరో పాలిటెక్నిక్ కాలేజీని 3 బ్రాంచ్‌ల్లో 60 సీట్ల చొప్పున 180 సీట్లతో మొత్తంగా 3 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను ప్రారంభించనున్నట్టు నవీన్ మిత్తల్ ప్రకటనలో పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

**27-5-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె రోహిణి
అష్టమి పూర్తి; మఖ రా.09-26
వర్జ్యం ఉ.08-08 ల 09-54
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి వ్యాపారస్తులకు లాభం. ఉద్యోగస్తులకు పని వత్తిడి ఉంటుంది.

**వృషభం:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. ప్రముఖులను కలుస్తారు.

**మిథునం:** రుణాలు తీరుస్తారు. చిరకాల స్వప్నం ఫలించే సూచనలు అధికం.

**కర్కాటకం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు తీరుస్తారు.

**సింహం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**కన్య:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి పదోన్నతి. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**తుల:** ఉద్యోగులకు పదోన్నతి. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ఉత్సాహం గడుస్తుంది.

**వృశ్చికం:** ఉన్నతాధికారుల వత్తిడి ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**ధనుస్సు:** చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా ఉండండి.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ అధికం. సంయమనం కోల్పోకండి.

**కుంభం:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. స్త్రీలకు శుభ యోగం.

**మీనం:** వ్యాపారులకు సమస్యలు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# జూన్ 15 నుంచి ఎంసెట్ కౌన్సెలింగ్!

- 10న ఇంజినీరింగ్ కాలేజీలకు గుర్తింపు ఇవ్వనున్న ఎఐసిటిఇ
- ఆ తరువాతే కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభించే అవకాశం
- నేడు ఎంసెట్ అడ్మిషన్ల కమిటీ సమావేశం

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంసెట్-2023కి సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియ జూన్ 15 తరువాత ప్రారంభించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి ఎంసెట్ అడ్మిషన్ల కమిటీ సమావేశం నేడు(శనివారం) జరగనుంది.

సమావేశంలో కౌన్సెలింగ్ తేదిలను నిర్ణయించే అవకాశం ఉంది. సమావేశం అనంతరం ఎంసెట్-2023కి సంబంధించిన కౌన్సెలింగ్ తేదిలను ప్రకటించే అవకాశం ఉంది. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు జూన్ 10న అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ) గుర్తింపు ఇవ్వడానికి తుది గడువుగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో జూన్ 10లోపు ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు గుర్తింపు ప్రక్రియ పూర్తి కాదు. ఏఐసీటీఈ గుర్తింపు ప్రక్రియ తరువాత రాష్ట్రంలోని జేఎన్‌టీయూ, ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ యూనివర్సిటీలు తమ వర్సిటీ పరిధుల్లోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు 2023-24 విద్యా సంవత్సరానికి గుర్తింపును ఇవ్వాల్సి ఉంటుంది.

ఇప్పటికే రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఏఐసీటీఈ గుర్తింపు ఇచ్చే దానికంటే ముందే యూనివర్సిటీలు తమ పరిధిలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలను తనిఖీలు నిర్వహించి అనుమతులు ఇవ్వడం కోసం తగిన నివేదికలను సిద్ధం చేసుకొని ఉంటాయి. ఏఐసీటీఈ గుర్తింపు ఇచ్చిన వెంటనే యూనివర్సిటీలు కూడా గుర్తింపు ప్రక్రియను పూర్తి చేస్తాయి.

అయితే ఎంసెట్ కౌన్సెలింగ్‌కు సంబంధించి దోస్త్ అడ్మిషన్లకు క్లాష్ కాకుండా అధికారులు తగిన జాగ్రత్తలను తీసకుంటున్నారు. గత ఏడాది ఆగస్టు 21 నుంచి ఎంసెట్ కౌన్సిలింగ్ ప్రారంభమైన నేపథ్యంలో ఈ ఏడాది ముందుగానే కౌన్సెలింగ్ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఎంసెట్-2023 ఇంజనీరింగ్‌కు 2,05,351 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,95,275 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 1,56,879 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 80.33 శాతం మంది అర్హత సాధించారు. అలాగే అగ్రికల్చర్, ఫార్మసీలో 1,15,332 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,01,544 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 91,935 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 86.31 శాతం మంది అర్హత సాధించారు.

జోరందుకున్న శ్రీనివాససేతు మూడోదశ పనులు

## జూన్ 15కి పూర్తిస్థాయిలో వాహనాల రాకపోకలకు సిద్ధం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుపతి స్మార్ట్‌సిటీలో నిర్మాణంలో ఉన్న శ్రీనివాససేతు వారధిని జూన్ 15వతేదీకి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు టిటిడి నిర్ణయించింది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశవిదేశాల నుండి ప్రతి రోజూ వస్తున్న లక్షమందికిపైగా భక్తులు సాఫీగా కొండకుచేరుకునేందుకు తిరుపతిలో నిర్మాణంలో ఉన్న 'శ్రీనివాససేతు' ఫ్లయిఓవర్ పనులు మరింత చకచకా సాగడానికి టిటిడిచొరవతీసుకుంది. దాదాపు684కోట్ల రూపాయలు బడ్జెట్‌లో టిటిడి వాటాగా 458.28కోట్లు రూపాయలు, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు నుండి 225.72కోట్ల రూపాయలు నిధులు వ్యయం చేయాలి. టిటిడి ఇప్పటికే 287కోట్లు కేటాయిం చడంతో మిగిలిన వందకోట్ల రూపాయలు పైగా నిధులు త్వరలోనే విడుదల చేయ నున్నారు. శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ మొదటి దశను ఆర్టీసి బస్టాండ్ శ్రీనివాసం వద్దనుంచి కపిలతీర్థం సమీపంవరకు పూర్తిచేసి వాహనాల రాకపోకలకు అనుకూలం గా 2021లో అందుబాటులోకి తీసుకువచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిచేప్రారంభించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో లీలామహల్ కూడలి నుంచి కరకంబాడి మార్గం వరకు అందుబాటులోకి వచ్చింది. శ్రీనివాససేతు ఫ్లయి ఓవర్ మూడవదశ పనులు రేణిగుంట వెళ్ళే మార్గంలో, తిరుచానూరు వైపు వెళ్ళే మార్గంలోమేనెలాఖరుకు పూర్తిచేయాలని లక్ష్యంగా తీసుకున్నారు. చెన్నై, పుత్తూరు మార్గంలో వచ్చిన యాత్రికులు తిరుచానూరు వైపుగానీ, ఆర్టీసి బస్టాండు మీదుగా తిరుమలకు చేరుకోవాలన్నా రామానుజ కూడలి కీలకంగా మారనుంది.

## మొబైల్ పడిపోయిందని 21 లక్షల లీటర్ల నీరు తోడేశాడు!

### లక్ష రూపాయల సెల్‌ఫోన్ కోసం రిజర్వాయర్ ఖాళీ చేసిన ఘనుడు

### అధికారి సస్పెన్షన్

**రాయ్‌పూర్, మే 26:** ఛత్తీస్‌గఢ్‌లో ఒక ప్రభుత్వాధికారి తన ఫోన్ రిజర్వాయర్‌లో పడిపోయిందని, మొబైల్ వెలికి తీసేందుకు ఏకంగా రిజర్వాయర్‌లోని 21 లక్షల నీటిని తోడించి ఖాళీచేయించాడు. చివరకు ఆతనికి తన ఫోన్ లభించినా అది పనిచేయనిస్థితిలోకి వెళ్లింది. ఆతడి ఘనకార్యానికి మూల్యంకూడా చెల్లించుకున్నాడు. సెల్ఫీకోసం దిగి ఏకంగా రిజర్వాయర్‌లో నీటిని ఎత్తిపోయించడంపై ప్రభుత్వం సీరియస్ అయింది. కోయలిబెడ బ్లాక్‌కు చెందిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్ విశ్వాస్ సెలవురోజున కంకేర్ జిల్లాలోని ఖేర్‌కట్టా రిజర్వాయరుకు తన మిత్రులతోకలిసి ఈనెల 21వ తేదీ పిక్నిక్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో సెల్ఫీ దిగేందుకు యత్నించాడు. చేయిజారి తన 96వేల రూపాయల విలువైన శాంసంగ్ ఎస్23 ఫోన్ రిజర్వాయరులో పడిపోయింది. ముఖ్యమైన డేటా ఉందంటూ ఫోన్‌కోసం ఈతగాళ్లతో వెతికిం చాడు. ఫలితం కనిపించక పోవడంతో



విశ్వాస్ నీటిపారు దలశాఖ కార్యాలయానికి వెళ్లాడు. డ్యాంగ్‌లోమునిగిన తనఫోన్‌ను సాధించే అంశంపై చర్చించాడు. రిజర్వాయరునుంచి నీటిని బయటకు తోడాలనినిర్ణయించుకున్నాడు. 30 హార్స్‌పవర్ డీజిల్‌పంపులతో వరుసగా మూడురోజులపాటు 15 అడుగుల నీటిని తోడించేసాడు. తర్వాత ఆతడిఫోన్ లభించింది. కానీ అప్పటికే పూర్తిగా తడిసిపోవడంతో ఫోన్ పనిచేయలేదు. ఎంతప్రయత్నించినాఫోన్ ఆన్‌కాలేదు. మూడు రోజులు ఆరబెట్టాడు. అయినా ఫోన్ పనిచేయలేదు. కానీ పెద్ద మొత్తంలో సాగునీరు వృధాచేసాడని ఆతనిపై ఫిర్యాదులు వెళ్లాయి. 22నుంచి 25వరకూ పంపులద్వారా 21 లోల లీటర్లనీటిని తోడేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం అయింది. కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో నీటిపారుదల, జలవనరులశాఖ అధికారులు సంఘటనా స్థలానికిచేరుకుని ఆప్రక్రియను నిలిపివేసారు. అధికార దుర్వినియోగంతోపాటు నీటిని ఖాళీచేయించడంపై అనుమతి తీసుకోలదని కంకేర్‌జిల్లా కలెక్టర్ ఈ అధికారి రాజేశ్ విశ్వాస్‌ను విధులనుంచి సస్పెండ్‌చేసాడు.

వివేకానందరెడ్డి హత్య కేసు..

## ఎర్ర గంగిరెడ్డి వ్యవహారంలో హైకోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడుగా వున్న ఎర్ర గంగిరెడ్డి వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం కోర్టు శుక్రవారం నాడు స్టే ఇచ్చింది. గంగిరెడ్డి బెయిల్‌తో పాటు విడు దల విషయంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సిబిఐతో పాటు వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లను విచారించిన సుప్రీం కోర్టు దీనిపై స్టే ఇచ్చింది. ఈ కేసును జస్టిస్ నరసింహ, జస్టిస్ పంకజ్ మిత్తల్‌లతో కూడిన వేసవి సెలవుల ధర్మాసనం విచారించింది. ఈ కేసులో మొదట సిబిఐ తరపున సోలిసిటర్ జనరల్ సంజయ్ జైన్ వాదనలు వినిపిస్తూ తెలంగాణ హైకోర్టు గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయడంతో పాటు లొంగిపోవాలనే చెబుతూనే అతన్ని జూలై ఒకటవ తేదీన విడుదల చేయాలని ఆదేశాలే ఇచ్చిందని తెలిపారు. ఇది ఒక వింత ఘటనగా ఆయన అభివర్ణించారు. డాక్టర్ సునీతా రెడ్డి తరపున వాదించిన న్యాయవాది కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనిపై విచారించిన ద్విసభ్య ధర్మాసనం గంగిరెడ్డి వ్యవహారం లో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టే ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ స్టే కొనసాగుతుం దని సుప్రీం కోర్టు పేర్కొంది. మరోవైపు తన బెయిల్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై గంగిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పైనా సుప్రీం కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేయాల్సిన అవసరం లేదని, కోర్టు సెలవుల తరువాత జూలై 14 తేదీకి వాయిదా వేస్తూ ధర్మాసనం ఆదేశించింది.

## టిటిడితో ఎంవిఎస్ ప్రసాద్ అనుబంధం ఆయన సేవలను కొనియాడిన ఉద్యోగులు

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పూర్వపు ఇఒ ఎంవిఎస్ ప్రసాద్ ఇఒగా చేసినసేవలను ఉద్యోగులు గుర్తుచేసు కుంటున్నారు. ఎంవిఎస్ ప్రసాద్ ఆలయంలో భక్తు లకు చేపట్టిన సదుపాయాలు, ఉద్యోగుల సంక్షేమానికి కృషి తదితర వాటిని చర్చించుకున్నారు. మాజీ ఇఒ ఎంవిఎస్‌ప్రసాద్ అకాలమృతి చెందడంతో శుక్రవారం టిటిడి వర్గాలు, ఉద్యోగసంఘాల నాయకులు, కార్మిక సంఘాలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం మాజీ ఇఒ ప్రసాద్ మృతికి సంతాపం ప్రకటించారు.

## నేడు కేజ్రీవాల్ హైదరాబాద్ రాక

### సిఎం కెసిఆర్‌తో భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** కేంద్రం ఆర్డినెన్స్‌పై ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ విపక్షాల మద్దతు కూడగడుతున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో ఆయన శనివారం హైదరాబాద్‌లో భేటీ కానున్నారు. ఈ అంశంపై ఇప్పటికే పలువురు విపక్ష నేతలను ఆయన కలిశారు. దేశ రాజధాని పరిధి ఢిల్లీలో గ్రూప్ ఏ అధికారుల బదిలీలు,నియామకాలు,క్రమశిక్షణ చర్యలకుగాను కేంద్ర ప్రభుత్వం మే 19న ప్రత్యేక ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. సంబంధిత ఉద్యోగుల విషయాలపై నిర్ణయాలు తీసుకోవడానికి జాతీయ రాజధాని సివిల్ సర్వీస్ అథారిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఢిల్లీ ముఖ్యమంత్రి చైర్మన్‌గా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,హోం శాఖ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. మెజారిటీ సభ్యుల నిర్ణయం ప్రకారం ఉద్యోగుల బదిలీలు, నియామకాలు జరుగుతాయని ఆర్డినెన్స్‌లో పేర్కొన్నారు. ఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, బదిలీలపై నియంత్రణాధికారం ఆ రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పును అమలు పరచాల్సిందేనని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు మంత్రులు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పును ఆర్డినెన్స్ ద్వారా అడ్డుకునేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని కేజ్రీవాల్ ట్వీట్ కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా విపక్షాల మద్దతు కూగట్టేందుకు కేజ్రీవాల్ పలువురు నేతలను కలిశారు. ఈ క్రమంలోనే శనివారం సిఎం కెసిఆర్‌తో భేటీ కానున్నారు. ఢిల్లీలో పాలనాధికారాలపై కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ను వ్యతిరేకంగా కేజ్రీవాల్ విపక్ష పార్టీ నేతల మద్దతు కూడగడుతున్నారు. పార్లమెంట్‌లో ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించాలని ఆయన కేసీఆర్‌ను కోరనున్నారు.


**నీతి అయోగ్ భేటీకి కేజ్రీవాల్ డుమ్మా..**

శనివారం జరిగే నీతి అయోగ్ భేటీని బహిష్కరిస్తున్నట్లు కేజ్రీవాల్ వెల్లడించారు. ఈ మేరకు ప్రధాని మోడీకి ఆయన లేఖ రాశారు. ప్రధాన మంత్రే సుప్రీంకోర్టు తీర్పునకు కట్టుబడి ఉండటం లేదని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎక్కడికి వెళ్లాలని ప్రజలు అడుగుతున్నారన్నారు. సహకార సమాఖ్య అనేది అపహాస్యం అవుతున్న వేళ... నీతి అయోగ్ భేటీ వల్ల ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. కాగా, ఇప్పటికే నీతి అయోగ్ భేటీని సిఎంలు మమత బెనర్జీ,భగవంత్ మాన్ బహిష్కరించారు.

## ఎన్‌విఎస్ 01 ఉపగ్రహంతో ఎంతో మేలు

### 29న సహచర ఉపగ్రహాలతో చేరనున్న నావిక్

### శ్రీహరికోటలో ఆదివారం ఉదయం నుంచి కౌంట్‌డౌన్



జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ శీర్షభాగంలో హీట్‌షీల్డ్ మధ్య భద్రంగా ఎన్‌విఎస్ 01 ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), మే 26 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ స్వదేశీ పరిజ్ఞానంతో నావిగేషన్ వ్యవస్థను పటిష్టం చేసుకోవడానికి ఎన్‌విఎస్ 01 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది. శ్రీహరికోట నుంచి ఈ నెల 29న ఉదయం జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ ద్వారా 2232 కిలోల బరువు ఉన్న ఈ నావిక్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చనున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహ సేవలను 12 సంవత్సరాల పాటు పొందాలని లక్ష్యంగా అత్యంత శక్తివం తంగా దీన్ని రూపొందించారు. నావిక్ సిరీస్‌లో ఐఆర్ఎన్ఎస్ఎస్ 1జి అనే ఉపగ్రహం సేవలు నిలిచిపోవడంతో దానికి బదులుగా ఈ ఉపగ్రహాన్ని ప్రయో గిస్తున్నారు. అత్యంత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ఉపగ్రహంలో పొందుపరి చారు. నావిక్ అంటే మన మొత్తం భారతదేశంతో పాటు మరియు దేశ సరిహ ద్దుకు ఆవలివైపు 1500 కిలోమీటర్ల దాకా కవరేజి ఉండే విధంగా రూపొం దించబడిన ఉపగ్రహాల శ్రేణి. అంటే ఇది మన రక్షణ రంగానికి కూడా ఎంతో ఉపయోగపడనుంది.

ఈ ఒక్క ఉపగ్రహాన్ని ఒక అతిపెద్ద రాకెట్ ద్వారా ఇస్రో ప్రయోగిస్తోంది. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్‌వెహికల్ ద్వారా కేవలం మన స్వదేశీ నావిక్ ఉపగ్రహం కోసమే ప్రయోగిస్తున్నారంటే దీని ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫార్ ఆర్బిట్‌లో ఉపగ్రహం ప్రవేశించిన అనంతరం దీన్ని శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి సరైన కక్ష్యలోకి ప్రవేశపెడతారు. అనంతరం ఈ ఉపగ్రహ సేవలు భూకేంద్రాల్లోని శాస్త్రవే త్తల కు అందు తాయి. నావిక్ సిరీస్ సేవలను మరింత విస్తృతం చేయడానికి ఈ ఉపగ్రహంలో అదనంగా ఎల్1 బ్యాండ్ సిగ్నల్‌లను అమర్చారు. అత్యా ధునిక స్వదేశీ వ్యవస్థను కూడా ఇందులో పొందుపరిచారు. ఇదిలావుంటే జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ ప్రయోగానికి సంబంధించి తనిఖీలు, లాంచ్ రిహా ర్సల్స్ నిర్వహిస్తున్నారు. షార్‌లో ఆదివారం ఉదయం నుంచి కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. సోమవారం ఉదయం ఈ రాకెట్ షార్‌లోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి నింగికి ఎగరనుంది.

## 'మా' సభ్యత్వం రద్దుపై న్యాయపోరాటం

### సినీనటి కరాటే కల్యాణి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సభ్యత్వాన్ని రద్దు చేస్తూ అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ తీసుకున్న నిర్ణయంపై న్యాయపోరాటం చేయాలని సీనియర్ నటి కరాటే కల్యాణి నిర్ణయించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహం గురించి మాట్లాడినందుకే తనను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నుండి సస్పెంచ్ చేశారని ఆరోపించారు. షోకాజ్ నోటీస్ ఇచ్చిన తర్వాత తన తరుపు న్యాయవాదితో వివరణ ఇచ్చానని తెలిపారు. ఇక ఎన్టీఆర్ విగ్రహం విషయమై తాను వేసిన పిటీషన్‌కు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కారణం లేకుండా సస్పెండ్ చేయడంపై న్యాయపోరాటం చేయనున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా తాను ఎన్టీఆర్‌కు వీరాభిమానినని, కానీ శ్రీకృష్ణుడి రూపంలో విగ్రహం పెట్టడాన్ని మాత్రం తాను వ్యతిరేకిస్తున్న ట్లు మరోసారి పునరుద్ఘాటించారు. అయితే శివుని పాత్రలో చిరంజీవి, వెంకటేశ్వరుని రూపంలో సుమన్ నటించారని, వారు కూడా అలాగే విగ్రహాలు పెడితే ఎలా కుదురుతుందన్నారు. కాగా ఖమ్మంలో శ్రీకృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ విషయమై కరాటే కల్యాణి వ్యతిరేకంగా మాట్లాడటంపై సీరియస్ అయిన మా అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ ఆమెకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కరాటే కల్యాణి ఇచ్చిన వివరణమై మూవీ ఆర్టిస్ట్స్ కార్యవర్గం సంతృప్తి చెంద లేదని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రఘుబాబు స్పష్టం చేశారు. అందుకే కర్యాటే కల్యాణిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

ఢిల్లీ లిక్కర్ స్కాం..

## మాజీమంత్రి సత్యేంద్ర జైన్‌కు ఆరువారాల మధ్యంతర బెయిల్

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మూడు నెలలకు పైగా తీహార్ జైల్లో రిమాండ్ ఖైదీగా వున్న మాజీ మంత్రి ఆప్ నేత సత్యేంద్ర జైన్‌కు అనారోగ్య కారణాల కారణంగా సుప్రీం కోర్టు ఆరు వారాల మధ్యంతర బెయిలు మంజూరు చేస్తూ శుక్రవారం నాడు ఆదేశాలు జారీ చేసింది.

రెండు రోజుల క్రితం ఆయన తీహార్ జైల్లో బాత్‌రూంలో అనారోగ్యంతో కుప్పకూలడం తెలిసిందే. అంతకు ముందు కూడా ఒకసారి ఇలాగే జరగడం విదితమే. దీంతో జైన్‌ను తీహార్ జైలు అధికారులు ఢిల్లీలోని లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఆసుపత్రికి తరలించారు. ఐసియులో ఆయనకు చికిత్స అందిస్తున్నారు.

జైన్ ఆసుపత్రి పాలవడంతో ఆయన కుటుంబ సభ్యులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విచారించిన సుప్రీం కోర్టు ఆరు వారాల మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది, ఇదే సమయంలో కొన్ని షరతులను కూడా విధించింది. అనుమతి లేకుండా ఢిల్లీ విడిచి వెళ్లరాదని, మీడియా ముందు ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదని ఆంక్షలు విధించింది.

## నాణ్యతలో రాజీలేకుండా సంస్థ అభివృద్ధికి కృషి


### లక్ష్యసాధనకు ఆర్థిక క్రమశిక్షణ అవసరం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిచెందిన ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే నిత్య కైంకర్యాలతోబాటు దేశంలోని అనుబంధ ఆలయాల్లో జరిగే దైనందిన పూజాకార్యక్రమాలు ప్రసారం చేయడంలో నాణ్యతలో రాజీలేకుండా ఎస్వీబిసి పనితీరు సంస్థ అభివృద్ధికి దోహదపడుతోందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. సంస్థ లక్ష్యాలను సాధించడానికి ఆర్థిక క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని అన్నారు. గత మూడేళ్ళలో ఎస్వీబిసి ఈ ఘనత సాధిం చిందని అన్నారు. ఎస్వీబిసి కార్యాలయంలో శుక్రవారం ఎస్వీబిసిలో పనిచే స్తున్న ఉద్యోగులతో ముఖాముఖి జరిగింది. ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్‌తో కలసి ఇఒ ఏవి ధర్మారెడ్డి పాల్గొని ఉద్యోగులతో స్వయంగా మాట్లా డి సంస్థ అభివృద్ధికి తీసుకోవాల్సిన సూచనలు, సలహాలపై వివరించారు. ప్రస్తుత సిఇఒ షణ్ముఖకుమార్ సమర్థవంతంగా సమన్వయం చేసుకుని ఎస్వీబిసి పరిపాలన, ఆర్థిక అంశాల్లోని లోపాలను అధిగమించారన్నారు. భగవద్గీతలోని కొన్ని శ్లోకాలను అర్థంతోబాటు ఉదహరిస్తూ ప్రతి ఉద్యోగి సంస్థను సొంతంగా భావించి, దానిప్రతిష్టకోసం కృషి చేయాలని కోరారు. సుందరకాండ,భగవద్గీత ,యోగదర్శనంమొదలైన కార్యక్రమాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు, ప్రేక్షకుల నుంచి ఎస్వీబిసికి విశేష ఆదరణ, పేరు ప్రఖ్యాతులు లభించాయన్నారు. గత మూడుసంవత్సరాల నుండి ఎస్వీబిసి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఆధ్యాత్మిక ఛానెల్‌లలో అగ్రస్థానంలో ఉందని, ప్రసారమయ్యే



కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అం దుకుంటున్నాయన్నారు. 50శాతం దాదాపు అనవసర ఖర్చులను తగ్గించడం ద్వారా ఈ ఘనతను సాధించామని, అదే సమయంలో కార్యక్రమాల నాణ్య తలో ఎక్కడా రాజీపడలేదని, ఇదే స్ఫూర్తితో అందరూ సమిష్టి కృషితో ముం దుకెళ్ళాలని పిలుపునిచ్చారు. త్వరలో ఎస్వీబిసిలో భక్తుల కోసం ఏ విధమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు రూపొందించాలని, కార్యక్రమాల నాణ్యతపై ఉద్యోగులు, సిబ్బంది అభిప్రాయాలు,సూచనలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎస్వీబిసి పరిపాలన, న్యూస్, ప్రొడక్షన్, సాంకేతిక, ఆర్థిక,ఇతర విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్న నైజీరియన్, శ్రీలంక పౌరుడి అరెస్టు



డ్రగ్స్ స్మగర్ల నుంచి జప్తు చేసిన మాదకద్రవ్యాలను మీడియాకు చూపుతున్న పోలీసు అధికారులు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల స్మగ్లింగ్ చేసేందుకు అడ్డా కోసం వెతుకున్న ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్లను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పో లీసులతో పాటు, సెంట్రల్ జోన్ శాంతి భద్రతల పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 60 గ్రాముల మెఫిడ్రోన్ అనే సింథటిక్ డ్రగ్‌ను జప్తు చేశారు.

కాగా పట్టుబడ్డ ఇద్దరు స్మగ్లర్లలో ఒకతను నైజీరియన్ కాగా మరొకడు శ్రీలంక పౌరుడు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫో ర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. మహారాష్ట్రలోని థానే ప్రాంతంలోగల ముంబ్రాలో వుంటున్న శ్రీలంక పౌరుడు సోహైల్ అహ్మద్ మహమ్మద్ హాసన్ షేక్ (40), నైజీరియాకు చెందిన చుక్వుమెక (35) (ఇతను నవీ ముంబాయిలోని కర్గర్‌లో వుంటున్నాడు)తో కలిసి కొంత కాలంగా పలు రకాల సింథటిక్ డ్రగ్స్‌ను అమ్ముతున్నారు. వీరిద్దరు థానే, ముంబాయిలో చిన్నపాటి వ్యాపారాలు చేస్తున్నారు. అయితే తమ వ్యాపారాల్లో ఆశించినంత మేరకు లాభాలు రాకపోవడంతో ఇద్దరు దారితప్పి డ్రగ్స్ స్మగ్లర్లుగా మారారు. ఈ క్రమంలోనే తమకు పరిచయం వున్న డ్రగ్స్ స్మగ్లర్ల నుంచి తక్కువ ధరకు సింథటిక్ డ్రగ్స్‌ను కొని వాటిని ఎక్కువ ధరకు ఇతరులకు అమ్మసాగారు. ముంబాయి సహా పలు ప్రాంతాలలో వీరు వీటిని అమ్ముతున్నారు. తమ వ్యాపారాన్ని హైదరాబాద్‌కు విస్తరించేందుకు నిర్ణయించిన వీరు కొద్ది రోజులుగా ఇందుకోసం కసరత్తులు చేశారు. ఇందులో భాగంగా మొదట చుక్వుమెక శుక్రవారం నాడు ఉదయం లక్‌డికాపూల్‌కు వచ్చి తన వద్ద వున్న 20 గ్రాముల మె ఫిడ్రోమ్ డ్రగ్స్‌ను విక్రయించేందుకు యత్నిస్తుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీసు బృ ందంతో పాటు సెంట్రల్ జోన్ శాంతి భద్రతల పోలీసులు ఏకకాలంలో దాడిచేసి పట్టుకున్నారు. ఇతన్ని విచారించగా సోహైల్ అహ్మద్ గురించి తెలిసింది. అనంతరం నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో మరోచోట సోహైల్ అహ్మద్‌ను కూడా పట్టుకుని ఇతని వద్ద నుంచి 40 గ్రాముల మెఫిడ్రోమ్ డ్రగ్స్‌ను జప్తు చేశారు.

పట్టుబడ్డ ఇద్దరు నిందితులను తదుపరి విచారణ నిమిత్తం నాంపల్లి పోలీసులకు అప్పగించారు. కాగా ఇద్దరి పాస్‌పోర్టుల గురించి విచారణ చేయసాగారు. ఇద్దరు నిందితులు విదేశీ పౌ రులవడంతో వీరిద్దరి పాస్‌పోర్టులు సరిగ్గానే వున్నాయా...? ఒకవేళ వీసా గడువు ముగిసినా అక్రమంగా భారత్‌లో వుంటున్నారా...? అనే వివరాల కోసం నిందితుల ను కస్టడీలోకి తీసుకోవాలని పోలీసులు నిర్ణయించారు.

## వారాంతం లక్షకుపైగా భక్తులతో కొండ కిటకిట

### వెంకన్న సర్వదర్శనానికి 40గంటలు

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వేసవిసెల వులు..ఆపై వారాంతం శని,ఆదివారాలు కలసి రావడంతో శుక్రవారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుం ఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపల శిలాతో రణం వరకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 36గంటలు సమయంపడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మ రో10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్నిఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారిసేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 54వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా వేసవి సెలవుల రద్దీతో తిరుమల ఆలయంలో సామాన్యభక్తులకు ప్రాధాన్యతనిచ్చేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.

ఆలయంలో శుక్రవారం ఉదయం వెంకన్నకు నిర్వహించే అభిషేకంసేవ సమయం 6.30గంటలకు పూర్తి చేసేలా చూశారు. సుప్రభాత సేవనుంచి అభిషేకం వరకు ప్రతినిమిషం పర్య వేక్షిం చారు. స్వామివారికి అలంకరణపూర్తిచేసి ఉదయం 8.30గంటలకే సామాన్య భక్తు లకు దర్శనం ప్రారంభించేలా చూశారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.లు 2050/120 to 123/CE(D&P, LWE, RSW, QC, Admn. & RR)/LWE/EE/DEE/AEE2/2023-24, తేది: 25.05.2023 ప్రకారం 2023-24 సంవత్సరానికి RCPLWEA పథకం క్రింద పదకొండు (11) పనులు ములుగు జిల్లాలో, ఆరు (06) పనులు ఆసిఫాబాద్ జిల్లా, ఒక (1) పని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు ఒక (1) పని మంచిర్యాల జిల్లాలో పనులకు టెండర్లు కోరబడుతున్నవి. చివరి తేది: 05.06.2023 సా.4.00 గం. వరకు. టెండరుదారులు టెండరు షెడ్యూల్స్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును మరియు తదుపరి వివరాలు https://tender.telangana.gov.in వద్ద.
సం/- చీఫ్ ఇంజనీర్ (R&B) తరపున
DIPR.No.505-DP/CL/Advt/1/2023-24, తేది: 26.05.2023

వార్త


ఎంత సారవంతమైన క్షేత్రమైనప్పటికీ దున్నకపోతే గుట్టలు, ముళ్లపొదలే మొలుస్తాయి.మానవుని మనస్సు కూడా అంతే.

-అవిలా సెయింట్ థెరిస్సా

# ధరణి తిప్పలు తప్పేనా?

భూ హక్కుల రికార్డులను పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూ యజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి,భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్తరెవెన్యూ చట్టం ఇంకా బాలారిష్టాల నుంచి బయట పడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది భూయజమానులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. అన్నింటి కంటే ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానంపట్ల అంతగా అవగాహన లేని సిబ్బంది వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో? ఎవరు పరిష్కరిస్తారో? తెలియని మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. ఆన్‌లైన్‌లో పెట్టిన దరఖాస్తుల విషయంలో కేవలం తిరస్కరించినట్లు సందేశాలు వస్తున్నాయే తప్ప ఎందుకు తిరస్కరిస్తున్నారు?దాన్ని సవరించేందుకు ఏంచేయాలి? తదితర వివరాలు చెప్పేవారు లేకుండాపోయారు. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకత్వంతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణి పోర్టల్ సమస్యల వలయంగా మారి కొందరు దళారులకు కల్పతరువుగా ఏర్పడింది. ముఖ్యంగా తెల్లకాగితాలపై ఒప్పందాలతో భూములు కొనుగోలు చేసినవారు వాటిపై శాశ్వత హక్కుల కోసం ఎదురుచూస్తున్నారు. ధరణిలో అవి నమోదు కాకపోవడంతో ఏం చేయాలో? ఎలా చేయాలో అర్థంకాక సతమతమవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ తప్ప అన్ని జిల్లాల్లో సాదాబైనామా ఒప్పందాలతో కొనుగోలు చేసిన భూములు ఎన్నో ఉన్నాయి. అలా కొనుగోలు చేసినవారు సాగులో ఉన్నా, పాసు పుస్తకాలు యాజమాన్య హక్కులు లేవు. దీంతో రైతుబంధు, వడ్డీమాఫీ వంటి పథకాలతోపాటు బ్యాంకు రుణాలు కూడా లభించడం లేదు. సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల క్రితం ప్రారంభించినా ఇప్పటికీ పూర్తికాలేదనే చెప్పొచ్చు.2014కు ముందు తెల్లకాగితాలపై రాసుకొని భూములు కొనుగోలు చేసిన వారు రాష్ట్రంలో భారీ ఎత్తునే ఉన్నారు. అయితే ధరణిపోర్టల్ వచ్చిన తర్వాత తమ పేరు సాగులో కానీ, ప్రభుత్వ రికార్డుల్లో కానీ లేకపోవడం, పాత యజమానుల పేర్లే కొనసాగడంతో అయోమయంలోపడ్డారు. అంతేకాదు ప్రభుత్వం నుంచి వస్తున్న రైతుబంధుతోసహా అనేక పథకాలు పాత యజమానులకే అందుతున్నాయి. దీనికితోడు అనధికారికంగా ఈ భూముల అమ్మకాలు కూడా జరుగుతున్నట్లు సమాచారం. తెలంగాణ ఆవిర్భావానికి ముందు 2014 జూన్ 2కు ముందు సాదాబైనామాలతో జరిగిన భూ కొనుగోళ్ల క్రమబద్ధీకరణకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. మొదటిదశలో 2016లో 11లక్షల 19వేల దరఖాస్తులు చేసుకోగా ఆరులక్షల పద్దెనిమిదివేల మందికి క్రమబద్ధీకరించి పట్టాలు మంజూరు చేశారు. రెండోదశలో 2020అక్టోబరు చివరి వరకు వచ్చిన రెండు లక్షల ఇరవైనాలుగువేల దరఖాస్తులు రాగా మళ్లీ నవంబరు వరకు పొడిగించడంతో మరో ఆరులక్షల అరవైఆరు వేల దరఖాస్తులు వచ్చాయి.గత యేడాది భూసమస్యలతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినా ఈ సమస్యల పరిష్కారంఇంకా ఒక కొలిక్కిరాలేదని చెప్పొచ్చు. సంస్కరణలను,చట్టాలను ఏమి తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. అందులోని కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణసాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఆ మేరకు సాంకేతిక నైపుణ్యం ఉందా? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయా? అవి ఎవరు పరిష్కరించాలి?తదితర కోణాల్లో కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఈ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గూర్చి అంతగా పట్టించుకున్నట్లు కన్పించడం లేదు.రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు గత పాలకులు కూడా ఎన్నో చట్టాలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గలేదనే చెప్పొచ్చు.దశాబ్దాల తరబడి వేలాదికేసులు న్యాయ స్థానాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్తచట్టం (ధరణి పోర్టల్) రికార్డు పరంగా ఎంతో ఉపయోగకరంగా కన్పిస్తున్నా ఆచరణలో అనేక ఇబ్బందులు ఎదరవుతున్నాయి. క్షేత్ర స్థాయిలో అధికారులు చేసిన, చేస్తున్న చిన్నచిన్న పొర పాట్లకు భూయజమానులు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతూ సమయం వృధా చేసుకోవడమే కాదు ఎంతో వ్యయం చేసుకుంటున్నారు. కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం పట్ల గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడంతో కొత్త దళారులు పుట్టుకొచ్చారు. గతంలో వందల రూపాయిల్లో అయిపోయే పని ఇప్పుడు వేలు, లక్షల్లోకి చేరుకుంది. ఈ విషయంలో పాలకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను సేకరించి సమస్యల పరిష్కారం వైపు అడుగులు వేయాలి. భూముల విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా అన్ని కోణాల్లో ఆలోచించాలి. గతంలో భూముల విషయాల్లో జోక్యం చేసుకొని చేతులే కాదు ఒళ్లు కాల్చుకున్న పెద్దలున్నారు. అవన్నీ దృష్టిలో పెట్టుకోవాలి.

సంపన్నమైన హృదయం లేనప్పుడు ఎంత సంపద ఉన్నప్పటికీ అది వికారమైన బిచ్చగాడిలా కన్పిస్తుంది.



ఎమర్సన్

మానవ చరిత్రను నిర్ణయించేది మానవ హృదయాల్లో వచ్చే మార్పులే కాని,ఆకాశంలోని గ్రహాల చలనాలు కాదు.

సర్ ఆర్థర్ కీత్

## ప్రజావాక్కు

### పోలీసు సిబ్బంది నియామకాలేవి?

రాష్ట్ర పోలీసుశాఖలో దాదాపు25వేల ఉద్యోగాలుఖాళీ ఉండగా 6511 మంది కానిస్టేబుళ్ల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలు నిర్వహించి ఫిబ్రవరి మాసంలో తుది ఫలితాలను వెల్లడించారు.అయితే ఇంతవరకు నియామకాలుచేపట్టలేదు. మరోవైపు అవినీతి, నిబంధనల ఉల్లంఘన వంటి పలు కారణాలతో పలువురు సిబ్బంది విధులకు దూరం అవుతున్నారు. శాంతి భద్రతల పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రతి అంశంలోనూ ప్రచార ఆర్భాటం తప్పితే ఆచరణలో పూర్తిగా డొల్లతనమే. క్విడ్ ప్రోకో లేకుండా అడుగు ముందుకు పడటం లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఎడారి, స్మశానం అని కీర్తించిన పాలకులు ఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేదవారికందరికీ పంచుతారట.మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాత గారుఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు. ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా! ఇడుపులపాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగే మూడు రాజధానులు అంటున్నవారు విశాఖలో, ఆక్రమించుకుంటూ, అమరావతిలో పంచుతారా? మరి కర్నూలు పేదలు అమరావతి ఇచ్చి ఉంటారా? ఇదెక్కడి చోద్యం? నవ్విపోదురు గాక నాకేటిసిగ్గు అన్నట్లు ఉంది పాలకుల ధోరణి!

-జి.భారతి, ఏలూరుజిల్లా

### ఆన్‌లైన్ మోసాలకు కళ్లెం వేయాలి

దేశవ్యాప్తంగా ప్రతీరోజు ఎవరో ఒకరు, ఎక్కడో ఒక దగ్గర ఆన్‌లైన్ మోసానికి బలవుతున్నారు. ఈ మధ్యనే హైదరాబాద్‌కిచెందిన ఒకవ్యాపారి క్రిప్టోకరెన్సీ ముసుగులో రెండు కోట్లరూపాయలు పోగొట్టుకున్నాడు. మోసాలకువాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలను ఎంచుకుంటున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ సొమ్ము సంపాదించవచ్చని, ఇంటివద్ద నుండే పనిచేసుకుంటూ జీతం తీసుకోండంటూ, ఉచితంగా మొబైల్ రీఛార్జ్ పొందండని, తక్కువ ధరకే మొబైల్ ఫోన్లు కొనుగోలు చెయ్యండంటూ లింక్ పంపిస్తారు. అది క్లిక్ చేయగానే మన అకౌంట్ వివరాలన్నీ తెలుసుకొని అకౌంట్‌లో డబ్బులని కొల్లగొడుతున్నారు. ఇటువంటి మోసాలు జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్‌కి తెలియచేయాలని, లింకులు తెరవ రాదని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారికి వార్తాపత్రికలు, టి.వి ఛానళ్ల ద్వారా, అవగాహన కల్పించాలి.

-డి.జె మోహన్ రావు, శ్రీకాకుళంజిల్లా

### ఖాళీల భర్తీ మాటేమిటి?

పేదల తలరాతలు మార్చేది విద్యే అని ముఖ్యమంత్రి గారు చెప్పింది నిజమే. అయితే ఆచరణలో గత నాలుగు సంవత్సరాలలో ఒక్క ఉపాధ్యాయుని కూడా నియమించలేదు. అలాగే అనేక ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకులను నియమించలేదు. సరైన బోధన లేక పేద విద్యార్థులు మధ్యలోనే బడి మానేస్తున్నారు.వారికిచ్చే పుస్తకాలు సకాలంలో అందవు. ఉన్న ఉపాధ్యాయులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. ఆపైన వారికి అనేక ఇతర బాధ్యతలు అప్పచెప్పి వేధింపులకు గురిచేస్తున్నారు.అనేకపాఠశాలల్లో మరుగుదొడ్లు లేవు. మంచి నీటి సౌకర్యంలేని పరిస్థితి.పేదలకు అందుబాటులో ఉన్న అనేక బడులు అర్థాంతరంగా మూసివేశారు. అదీ పేదల తలరాత. ఇక ముఖ్యమంత్రి మాటలకు విలువ, విశ్వసనీయత ఎక్కడ?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కుక్కల బెడద

ప్రపంచంలోనే గొప్ప ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం అయిన ఉత్తర ప్రదేశ్‌లోని కాశీనగరంలో కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చి నగర ప్రజలను మాత్రమే కాక యాత్రికులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.నిత్యం కాశీనగరానికి లక్షలాది మంది గంగాస్నానం, కాశీ విశ్వేశ్వరుడు,విశాలాక్షి, మిగతా ఆలయాలు, గాట్లను సందర్శించి వెళుతూఉంటారు. ఘాట్ల దగ్గర గుంపులు, గుంపులుగా కుక్కలు తిరుగుతూ భక్తులమీద దాడులుచేస్తున్నాయి. ఘట్టాల దగ్గర విడిచిన దుస్తులను లాక్కుపోతున్నాయి. వింత అరుపులతో కుక్కలు వాటికి అవే కరుచుకుంటూ రోడ్ల మీద పరుగెత్తి యాత్రికులకు చుక్కలు చూపిస్తున్నాయి. కాశీలోని మున్సిపల్ అధికారులు కుక్కలని ఘాట్‌లలోకి రాకుండా నియంత్రించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రుణాలు మంజూరు చేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమశాఖ ద్వారా నిరుద్యోగ వికలాంగుల నుండి స్వయం ఉపాధి నిమిత్తంరుణాల కోసం దరఖాస్తులు స్వీకరించింది. ఉన్నత విద్యలను అభ్యసించినవారు, వయోపరిమితి దాటిపోతున్న నిరుద్యోగ వికలాంగులకు, అంధులకు రుణాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించారు. నిరుద్యోగ వికలాంగులు ఏ పనిచేయలేరు. కుటుంబ పోషణ నిమిత్తం, భార్యపిల్లలను పెంచి పోషించడం కోసం రుణాలు మంజూరు చేయాలి. వికలాంగులను అన్ని విధాల సహాయపడే చర్యలు చేపట్టాలి.

-రాపాక రవీందర్, జనగాం

# 'నకిలీ'లతో ప్రజారోగ్యానికి తూట్లు!

*దేశంలో దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా వైద్యానికే వెచ్చిస్తున్నారు. అన్నింటికంటే మించి మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతానంచునకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా ముప్పైవేల రకాలకుపైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపుస్థాయిలో అనధికారికంగా నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. భారతదేశంలో నకిలీ మందుల వ్యాపారం దాదాపు ఇరవై వేల కోట్లకుపైగా ఉండవచ్చునని అంచనా. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న ఈ నకిలీ మందులను మార్కెట్లో ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత తగ్గుతున్నందువల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. వీటి నివారణకు పాలకులు తీసుకొంటున్న చర్యలు అంతగా ఫలితాలివ్వడం లేదు.*

**దామెర్ల సాయిబాబ**

జనారోగ్యమే జాతిమహాభాగ్యం అంటూ ఆ ఆశయం కోసం, లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికీ వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా, ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి వైద్యం అనేది కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా భారత్‌లో దాదాపు యాభైకోట్ల మంది అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. కోట్లాది మంది కనీస వైద్యసదుపాయాలకు నోచుకోక ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక దేశంలో దిగువ మధ్య తరగతి ప్రజలు పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా వైద్యానికే వెచ్చిస్తున్నారు. అన్నింటికంటే మించి మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా జనారోగ్యాన్నిపతనం అంచునకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా ముప్పైవేల రకాలకుపైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపుస్థాయిలో అనధికారికంగా నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. భారతదేశంలో నకిలీ మందుల వ్యాపారం దాదాపు ఇరవై వేల కోట్లకుపైగా ఉండవచ్చునని అంచనా. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న ఈ నకిలీ మందులను మార్కెట్లో ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత తగ్గుతున్నందువల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. వీటి నివారణకు పాలకులు తీసుకొంటున్న చర్యలు అంతగా ఫలితాలివ్వడం లేదు. గతంలో ముంబాయిలోని ఒక ఆస్పత్రిలో 'మానిటాల్' అనే మెదడువాపుకు వాడే మందులో కల్తీ జరిగి ఏకంగా పద్నాలుగు మంది మరణించారు. ఆనాడు దేశంలో పెద్దఎత్తున నిరసనలు, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. కలవరపడిన ఆనాటి పాలకులు జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను, అవినీతిని లెంటిన్ ఎత్తిచూపుతూ సమగ్ర నివేదిక అందించారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను, సిఫారులను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల జరిగే దుష్ప్రభావాలను అటుంచి జబ్బుతగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? వాడిన మందులు కారణామా? అర్థంకాక వైద్యులు మళ్లీ, మళ్లీ పరీక్షల మీద పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగిపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కుంగిపోతున్నాడు. అసలు వైద్య ఆరోగ్య విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్నటి కరోనా విజృంభణలో మన వైద్యఆరోగ్య రంగం డొల్లతనం స్పష్టంగా బయటపడింది. మందుల సంగతి అటుంచి మనిషి జీవించడానికి ప్రాణధారమైన ప్రాణవాయువులను అందించలేక పోవడం ఎంతటి దుర్భర పరిస్థితుల్లో భారతదేశవైద్యరంగం ఉందో స్పష్టమైంది. కరోనా కోరల్లో చిక్కుకున్న అనేక మంది అభాగ్యులు ప్రాణవాయువు అందక అసువులు కోల్పోయారు. దాహం వేసినప్పుడు బావి తవ్వుకున్నట్లు కరోనా విజృంభించి లక్షలాది మందిని అస్వస్థపాలు చేసిన తర్వాత కానీ పాలకులు కళ్లుతెరవలేదు. వెంటిలేటర్ల కొరత, సిబ్బంది కొరత, మందుల కొరత, మాస్క్ లాంటివి కూడా సకాలంలో సరఫరా చేయలేక పోయారంటే ఏమనుకోవాలి? ఎవరిని నిందించాలి? ఇప్పటికీ పరిస్థితుల్లో మార్పులు వచ్చినట్లు కన్పించడం లేదు. దారిద్ర్య రేఖకు దిగువనున్న కోట్లాది మంది బడుగు వర్గాలకు వైద్యం అందుబాటులో లేదనే చెప్పొచ్చు. గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు.కనీసం మందుల పేర్లు కూడా రాయలేని వారు ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ముఖ్యంగా వర్షాకాలం ఆరంభంలో వచ్చే కొత్తనీరుతో ముంచుకువస్తున్న రోగాలతో గిరిపుత్రులు విలవిల్లాడిపోతున్నారు. శతాబ్దాల నాటి పసర్లు, వేర్ల లాంటి నాటువైద్యం

**ఒక్క మాట**

తో ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ నకిలీ, నాసిరకం మందుల విజృంభణ ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. భారత్‌లో విక్రయిస్తున్న ఔషధాల్లో దాదాపు తక్కువలో తక్కువ పదిశాతం వరకు నకిలీవేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏనాడో హెచ్చరించింది. 2021లో దేశవ్యాప్తంగా మార్కెట్లోకి వచ్చినవాటిల్లో మూడుశాతంపైగా ఔషధాలు నాసిరకమని, 0.29 శాతంకు పైగా పూర్తిగా నకిలీవని ఇటీవల కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నివేదిక బయటపెట్టింది. నకిలీ మందులను గుర్తించడం పెద్ద సవాలుగా మారుతున్నది. నకిలీ, నాసిరకం మందులు కనిపెట్టేందుకు అవసరమైన పరీక్షాకేంద్రాలు లేవు. మందుల పరీక్షకు తీవ్రజాప్యం జరుగుతున్నది. గత నాలుగేళ్లలో ఒక కర్ణాటక రాష్ట్రంలోనే జన్‌ఔషధ్ కేంద్రాల్లో విక్రయిస్తున్న 632 ఔషధాలను నాణ్యత లేనివిగా గుర్తించి వెనక్కి పంపారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో నిత్యం నకిలీ ఔషధాలు బయటపడుతూనే ఉన్నాయి. మొన్నటి కరోనా సమయంలో కూడా బ్లాక్ ఫంగస్ మందులకు నకిలీవి సృష్టించి కొందరు సొమ్ము చేసుకున్నారు. ఈ నకిలీ, నాసిరకం మందులు దేశప్రతిష్టను కూడా దెబ్బతీస్తున్నాయి. ఎగుమతి అవుతున్న మందుల్లో నాసిరకం ఉండడంతో ఆయా దేశాలు వెనక్కి పంపుతున్నాయి. మొన్న తమిళనాడుకు చెందిన ఒక ఫార్మా కంపెనీ ఎగుమతి చేసిన కంటిచుక్కల మందును అమెరికా తన మార్కెట్ నుంచి ఉపసంహరించింది. ఆ మందులు కళ్లలో వేసుకున్న వారిలో ఒకరు మరణించగా యాభైనాలుగు మందికిపైగా కంటి సమస్యలకు గురయ్యారు. కొందరికి కంటిచూపు కూడా పోయింది. అంతకుముందు ఉజ్బెకిస్థాన్, గాంబియా దేశాల్లో భారతీయ కంపెనీలు విక్రయించిన దగ్గు మందులు పలువురు చిన్నారులను బలితీసుకున్నాయి. చనిపోయిన వారిలో గాంబియా ఆరోగ్యశాఖ మంత్రి సమీప బంధువు ఉండడంతో పెద్దఎత్తున చర్చకు దారితీసి చర్యలకు ఉపక్రమించారు. హర్యానాకు చెందిన ఒక ఫార్మాసూటికల్ సంస్థ గాంబియాకు దగ్గుమందు ఎగుమతి చేయగా, ఢిల్లీ సమీపంలో నోయిడాకు చెందిన మరొక కంపెనీ ఉజ్బెకిస్థాన్‌కు సరఫరా చేసింది. వీటిలో డైఇథిలిన్‌గ్లైకాల్, ఇథిలిన్‌గ్లైకాల్‌తో కలుషితమైనట్లు ఆ రెండుదేశాలు వెల్లడించాయి. ఈ కేసులకు సంబంధించి ఆ కంపెనీకి చెందిన ఉద్యోగులను అరెస్టు చేశారు. ఉత్పత్తులు నిలిపివేయాలని కూడా ఆదేశించారు. అదే కంపెనీ కొన్నేళ్ల కిందట వియత్నాంకు సరఫరా చేసిన మందుల్లో కల్తీ ఉన్నట్లు బయటపడింది. ఆ కేసులో ఇద్దరు ఉన్నతాధికారులకు న్యాయస్థానం జైలుశిక్ష విధించింది. ప్రపంచ దేశాలకు అరవైశాతం టీకాలను, ఇరవైశాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తున్నది. అత్యధికంగా ఉత్తర అమెరికా ఖండానికి మనదేశం నుంచే ఎగుమతి అవుతున్నాయి. ఆఫ్రికా దేశాలకు కావాల్సిన జనరిక్ మందుల్లో సగంపైగా మనమే సరఫరా చేస్తున్నాం. అంత ప్రధానమైన ఆఫ్రికా మార్కెట్లో భారతీయ ఔషధాల నాణ్యత ప్రశ్నార్థకం కావడం ఆందోళన కలిగించే అంశం. భారతీయ మందులను అనేక దేశాలు పదేపదే మార్కెట్ నుంచి ఉపసంహరిస్తున్నాయి. వివిధ వ్యాధులను నియంత్రించేందుకు వాడే ఆయింట్‌మెంట్‌ను అమెరికా ఇటీవల ఉపసంహరించింది. భారతీయ కంపెనీలు మధుమేహ నియంత్రణకు ఉపయోగించే మాత్రలలో నకిలీవి ఉన్నట్లు గతంలో గుర్తించారు. ఆ కంపెనీ కూడా అంగీకరించాల్సి వచ్చింది. అందుకోసం నష్టపరిహారం కూడా చెల్లించింది. మొన్న కొవిడ్ ఉధృతంగా ఉన్న తరుణంలో కొన్ని సంస్థలు ఇండియా నుంచి నకిలీ రెమ్‌డెసివిర్ ఔషధాలను ఎగుమతి చేశాయి.ఇలా నకిలీ నాసిరకం మందులను అటు విదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నా పటిష్టమైన చర్యలు తీసుకోవడంలో వెనుకబడుతున్నామని చెప్పొచ్చు. ఇందుకు కారణాలు ఎన్నోఉన్నా పటిష్టమైన చట్టం లేకపోవడమే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. కల్తీ ఔషధాల తయారీతో రోగుల మరణానికి కారణమయ్యేవారికి మరణశిక్ష విధించాలని 2003లో మషేల్కర్ కమిటీ చేసిన సిఫార్సులను నేటికీ పట్టించుకోలేదు. 2016 ఔషధాల చట్టానికి చేసిన సవరణ ప్రకారం దోషులకు మూడేళ్ల నుంచి ఐదేళ్ల శిక్ష కానీ, పదివేల జరిమానా కానీ విధిస్తే సరిపోతుంది. ఈ జరిమానా చెల్లించి బయటపడుతున్నవారు ఎందరో ఉన్నారు. అందుకే ఈ నాసిరకం, నకిలీ మందుల నిరోధానికి పటిష్టమైన ప్రణాళికలు రూపుదిద్దాలి. ఏ పరిస్థితుల్లోనూ చట్టం నుంచి తప్పించుకోలేమనే భయం ఆ వ్యాపారుల్లో కల్పించాలి. ఇందులో నిర్లక్ష్యం చేస్తే ఎందరో అమాయకులు బలికాకతప్పదు. ●

# లాభాపేక్ష కన్నా ప్రజాప్రయోజనమే ముఖ్యం

**జి.వి.సాయికుమార్ గుంత**

మున్నుపెన్నడూ లేని విధంగా భారత రైల్వే వ్యవస్థ వార్తల్లో ప్రముఖంగా నిలుస్తుంది.స్వదేశీ గడ్డ మీద తయారైన వందేభారత్ రైళ్లను పట్టాల మీదపరుగులు పెట్టించడం డెబ్భైఐదేళ్ల స్వాతంత్ర భారతావనికి గర్వకారణంతో పాటు జాతిపితకి అసలైన నివాళి. సామాన్యుడి రథంగా ముద్ర పడిన రైలుబండి సంస్కరణల దిశగా పయనిస్తున్నప్పటికీ అది సామాన్యుడికి అందనంత దూరంగా వెళ్తుంది అన్నది నేటి చేదు వాస్తవం. బ్రిటిష్‌వారి దోపిడీ కార్యక్రమంకోసం రైళ్లను ఆరంభించినప్పటికీ కాలక్రమేణ స్వాతంత్ర భారత సామాన్యుడి జీవనానికి ఊతంగా నిలిచింది. నామమాత్రపు రుసుములతో సుదూరపు ప్రయాణాలు సైతం రైలు ద్వారా సులభమైంది. నేడు రోడ్లపై ప్రయాణం అంటే ప్రాణాలతో చెలగాటం ఆడినట్లే. నెత్తురోడ్డుతున్న రోడ్లు వాహనచోదకుల్లో తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం ప్రపంచంలో జరిగే 10రోడ్డు ప్రమాదాల్లో ఒకటి మనదేశంలో జరుగుతుంది.అంటే మనదేశంలో రోడ్డు భద్రత ఎంత దీనస్థితిలోఉందో అర్థం చేసుకోవచ్చు. ఇటువంటి సంక్లిష్టస్థితిలో రైల్వేవ్యవస్థ సురక్షిత ప్రయాణానికి ఊతంగా నిలిచింది. ఒకవైపు వందే భారత్ రైళ్ల పట్టాల మీద పరుగులు పెడుతుంటే మరోవైపు భారత రైల్వే వ్యవస్థ లాభాల్లో అదే జోరు చూపిస్తుంది. ఇటీవల రైల్వేశాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం రైల్వే 2.40లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించి 25శాతం వృద్ధిని నమోదు చేసింది. 2026వ సంవత్సరానికి ముంబాయి-అహ్మదాబాద్ మధ్య బులెట్ రైలు ప్రారంభానికి సంసిద్ధంగా ఉన్నట్లు రైల్వేమంత్రితేల్చి చెప్పారు.నామమాత్రపు రుసుముతో సామాన్య ప్రయాణికులకు ఆసరాగా నిలిచిన ప్యాసింజర్ రైళ్లు కొవిడ్ పుణ్యమాని ఇప్పుడు వాటిల్లో ప్రయాణించాలిఅంటే ఎక్స్‌ప్రెస్ రైలురుసుము చెల్లించాల్సిందే.క్లుప్తంగా చెప్పాలి అంటే నాటిప్యాసింజర్ రైళ్లు నేడు కనుమరుగయ్యాయి. తీవ్రద్రవ్యోల్బణంతో అల్లాడిపోతున్న వారికి గొడ్డలిపెట్టు లాంటిది ఈ నిర్ణయం.ఒక సగటు ప్యాసింజర్ రైలుఎంతో మందికి జీవన ఉపాధి కల్పిస్తుంది. తినుబండారాలు అమ్మేవారు, నిత్యం పల్లెల నుంచి పట్టణాలకు వెళ్లేకార్మికులు మొదలగు అసంఘటిత రంగానికి వెన్నుదన్నుగా నిలిచింది. నేడు అది కనుమరుగు అవ్వడం, వారి జీవనోపాధి మీద తీవ్రప్రభావం చూపుతుంది. రైలుప్రయాణం రుసుములు పెరిగినప్పటికీ ప్యాసింజర్ రైలులో ప్రయాణించే వారికి క్రాసింగ్ ఇబ్బందులు తప్పట్లేదు. ప్రత్యేక రైళ్లు, సూపర్ ఫాస్ట్ తదితర వాటికి మార్గం కొరకు స్టేషన్లలోనే నిలిపేస్తున్నారు.ఒక్కసారి ఆగితేమళ్లీబండి ముందుకు ఎప్పుడు కదులుతుందో తెలీని పరిస్థితి. నిర్ణీత సమయానికి ప్యాసింజర్ రైళ్లు చేరుకున్న సందర్భాలు వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. గంటల కొలదీ ఆలస్యంతోపాటు ఒక్కోసారి ముందస్తు సమాచారం లేకుండానే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం మొదలగునవి వీటిపట్ల పాలకులకు,అధికారులకు ఉన్న శ్రద్ధాసక్తులను ప్రతిబిం బిస్తుంది. భారీ రుసుములతో ఒకవైపు ప్రజల నడ్డి విరుస్తూ మరోవైపు ఎన్ని కోట్లు ఆదాయం ఆర్జించినా లాభమేమి? పేద, మధ్య తరగతి ప్రజల కొరకు రైల్వేశాఖ లాభాపేక్ష పక్కనపెట్టి రుసుములు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రచించాలి. రైల్వేశాఖకు భారీగా ఆదాయాన్ని సమకూర్చే సరుకు రవాణా విభాగం మీద ఖర్చు భారం పెంచి ప్యాసింజర్ విభాగంలో రుమసులు చౌకగా ఉండేలా విధానాలు రూపొందించాలి. వృద్ధు లకు రాయితీని పునరుద్ధరించాలి.తృతీయ స్థాయి ఆరోగ్యసేవల కొరకు పల్లెల నుంచి మెట్రో నగరాలు రావాల్సి ఉంటుంది. రాయతీలుంటే వారికి ఉపశమనం కలుగుతుంది. హైదరాబాద్ మెట్రో లాంటి విజయవంతంగా నిర్వహించబడుతున్న మెట్రోల నుంచి రైల్వే శాఖ వారు స్ఫూర్తి పొందాలి. మెట్రో రైలులోకి టికెట్ లేకుండా ప్రవేశించడం అసాధ్యం. అటువంటి పటిష్ట వ్యవస్థల్ని భారత రైల్వేశాఖ అవలంబించాలి. తద్వారా అధిక రుసుములు వడ్డించకుండానే ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉంటుంది.టికెట్ లేకుండా రైలుప్రయాణం చేసేవారు కోకొల్లలు. కొన్నిరాష్ట్రాల్లో టికెట్ అడిగితే ఎక్కడా దాడిచేస్తారో అనిసిబ్బంది భయపడే పరిస్థితిఉంది.ఇటువంటి వాటిల్లో ఇంకా సంస్కరణలు చేపట్టాలి. టెక్నాలజీని అందిపుచ్చుకుని టికెట్‌లేని ప్రయాణానికి అడ్డుకట్ట వేయాలి. రైల్వేవ్యవస్థలో ఎన్ని సంస్కరణలు వచ్చినా, ఎన్ని ఆవిష్కరణలు వచ్చినా రైలు ప్రయాణం అందరికి అందుబాటులో ఉంటేనే అసలు లక్ష్యం నెరవేరుతుంది. ●

# నోటు ఉపసంహారణతో చెమట పట్టేదెవరికి?

**బి.మధుసూదన్ రెడ్డి**

దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో ఇన్‌కమ్ టాక్స్ రైడ్స్ జరిగినా అపరిమిత, అసమాన ఆస్తుల ఫిర్యాదులతో రైడ్స్ జరిగినా ఆయా ఆఫీసులు, గృహాలు, రహస్య స్థావరాల్లో కోట్లలో రూ. 2000 నోట్ల కట్టల గుట్టలు బయటపడడం విస్తుపోయి చూస్తున్నాం.మార్కెట్లో రూ.2000 నోటును సామాన్యుడు చూసి చాలా రోజులు అయింది. రూ.2000 నోటు పేదలకు దూరమైన కుబేరులు, అక్రమార్కులు, అవినీతిపరులు,రాజకీయ నాయకుల పక్షాన చేరి నల్లధనం రూపంలో బందీ అయింది. అవసరమైనప్పుడు ఓట్లు కొనాలనుకున్నప్పుడు, అక్రమ ఆస్తుల క్రయవిక్రయాలు జరిగినప్పుడు ఆ నల్లధనం గుట్టలు బయటపడి, సామాన్యుల చేతుల్లో నాట్యం చేస్తాయి. ఓట్లు రాల్చుతాయని అనాదిగా చూస్తున్నాం. వింటున్నాం. రూ.2000 నోట్ల చెలామణి 08 నవంబర్ 2016న (ఆర్‌బిఐ చట్టం సెక్షన్ 24(1), 1934కు అనుగుణంగా) ప్రవేశపెట్టినప్పుడే దీనికి అర్థాయువే ఉందంటూ నిపుణులు భవిష్యవాణి చెప్పడం చూశాం. మే 19, 2023న భారత రిజర్వుబ్యాంకు రూ. 2000 నోట్లను 'క్లీన్ నోట్ పాలసీ' పేరున ఉపసంహరిస్తున్నామని 30 సెప్టెంబరు 2023 నాటికి (గరిష్టంగా 20,000వరకు) వాటిని మార్చుకోవాలని లేదా తమతమ అకౌంట్లలో వేసుకోవాలని, బ్యాంకులు రూ.2000 నోట్లను ఎవ్వరికీ ఇవ్వకూడదని పలు మార్గదర్శకాలను విడుదల చేయడం తాజా వార్తలుగా వింటున్నాం. నవంబరు 2016లో ప్రకటించిన డీమానిటైజేషన్‌లో భాగంగా చెలామణిలో ఉన్న రూ.500 రూ.1000 నోట్లను రద్దు చేయడం అందరూ నానాతంటాలు పడడం, బ్యాంకులు ముందు చాంతాడంత క్యూలు కట్టడం అనుభవించాం. ఈ సందర్భంగా మార్కెట్లో నగదు నిల్వలు, సర్కులేషన్ యధావిధిగా కొనసాగడానికి రూ.2000 నోట్లను ఆర్‌బిఐ ప్రవేశపెట్టడం జరిగింది. మార్చి 2017కు పూర్వమే 89 శాతం రూ.2000 నోట్లను ముద్రించి ప్రవేశపెట్టడం, 2018-19 తరువాత ముద్రణ ఆపివేయడం జరిగిందని తెలుస్తున్నది. రూ.2000 నోట్ల జీవిత కాలం 4-5 ఏళ్ల మాత్రమే ఉందంటూ నేడు 'క్లీన్ నోట్ పాలసీ' లో భాగంగా ఉపసంహరిస్తున్నామని ఆర్‌బిఐ వివరించింది. ఆర్‌బిఐ చెలామణిలోకి తెచ్చిన కరెన్సీ నోట్లలో రూ.2,5,10,20, 50,100,200,500, 2000 ఉండగా నాణాల రూపంలో 50పైసలు రూ.1-,2-,5-,10-,20-కరెన్సీ చెలామణి అవుతున్నది. 2022 మార్చి నాటికి రూ.2000 నోట్ల సంఖ్య 21,240 లక్షలు (విలువ రూ. 4,28,394 కోట్లు) రూ. 500



నోట్ల సంఖ్య 4,55,468 లక్షలు (విలువ రూ. 22,77,340 కోట్లు) రూ.200 నోట్ల ఖ్య 60,441 లక్షలు (విలువ రూ. 1,20,881కోట్లు) రూ. 100 నోట్ల సంఖ్య 1,81,420 లక్షలు (విలువ రూ.1,81,421 కోట్లు) రూ.50 నోట్ల ఖ్య 87,141 లక్షలు( విలువ రూ.43,571 కోట్లు) రూ.20 నోట్ల సంఖ్య 1,10,129 లక్షలు (విలువ రూ.22,026 కోట్లు) రూ.10 నోట్ల సంఖ్య 2,78,046 లక్షలు (విలువ రూ.27,805 కోట్లు)గా చెలామణిలో ఉన్నాయని ఆర్‌బిఐ తెలిపింది. మార్చి 2022లో మొత్తం చెలామణిలో ఉన్న అన్ని కరెన్సీ నోట్ల సంఖ్యలో రూ. 2000 నోట్ల సంఖ్య 1.6 శాతం మాత్రమే అని తెలుస్తున్నది. మార్చి 2022 నాటికి మొత్తం కరెన్సీలో 34.9 శాతం, రూ. 500 నోట్లు, 21.3 శాతం రూ.10 నోట్లు చెలామణిలో ఉన్నాయి. ప్రస్తుతం రూ. 3.6 లక్షల కోట్ల విలువైన రూ.2000 కరెన్సీ నోట్లు చెలామణిలో ఉన్నాయి. సామాన్యుల వద్ద రూ. 2000 నోట్లు అందుబాటులో లేవు. లేదా ఒకవేళ ఉన్నా చాలా తక్కువగా ఉన్నాయి. వీటిని సామాన్య జనం మార్చుకోవడానికి పెద్ద అవరోధాలు ఏమీ ఉండవు. డిజిటల్ చెల్లింపులు పెరగడంతో నోట్ల వాడకం కూడా క్రమంగా తగ్గిపోవడం చూస్తున్నాం. రూ.2000 నోట్లను ఉపసంహరించడంతో డిజిటల్ చెల్లింపులు పెరుగుతాయని రూ.500 నోట్ల చెలామణి విపరీతంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. 2016లో ప్రకటించిన 500-1000 నోట్ల రద్దుతో ఒకేసారి 86 శాతం దేశ కరెన్సీని ప్రజానీకం మార్చుకోవలసి వచ్చింది. నేడు రూ.2000 నోట్లను వెనక్కి తీసుకోవడంతో సామాన్యులు బులియన్ మార్కెట్, వ్యాపార వర్గాలపై పెద్దగా ప్రభావం ఏమీ పడకపోవచ్చునని వింటున్నాం. మొత్తం కరెన్సీలో రూ.2000 నోట్ల చెలామణి మార్చి 2020లో 22.6 శాతం, మార్చి 2021లో 17.3 శాతం, మార్చి 2022లో 13.8 శాతం, మార్చి 2023 నాటికి 10.8 శాతం కరెన్సీ మాత్రమే అని విశ్లేషించారు. రూ.2000 నోట్లను వెనక్కి తీసుకోవడంతో అక్రమార్కులు, కుబేరులు, అక్రమ రాజకీయ వ్యవస్థలకు చెమటల వరదలు పారుతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యంగా మార్చడానికి రూ.2000 నోట్లు వారధిగా మారాయి. ఓట్లను నోట్లతో కొనడానికి రూ.2000 నోట్లు బాగా ఉపయోగపడ్డాయి. ముందు ముందు ఉపయోగపడతాయి. చీకటి గదుల్లో బందీలైన రూ.2000 నోట్ల కట్టలు నేడు యజమానులను చూసి పరిహాసంగా నవ్వుతున్నాయి. ఓటు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నది. పనిలో పనిగా రూ.500 నోట్లను కూడా ఉపసంహరించాలనే గళాలు పెరుగుతున్నాయి.నల్లధనం తెల్లబోతున్నది. ఈ రూ.2000 నోటు వెనక్కి తీసుకోవడానికి అసలైన ఉద్దేశం 'క్లీన్ నోట్ పాలసీ' కాకపోవచ్చని 'క్లీన్ బ్లాక్ మనీ పాలసీ' కావచ్చని వింటున్నాం.ఎవరు ఓడినా, ఎవరు గెలిచినా ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని కోరుకుందాం.నోటుకు నినాదానికి పాతరేద్దాం. అంతరిస్తున్న 2000నోటుకు నల్లధనానికి వీడ్కోలుపలుకుదాం. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కంబోడియాలో వృద్ధుడిపై 40 మొసళ్ల దాడి

**ఫాంపెన్, మే 26:** కంబోడియా దేశంలో దారుణం జరిగింది. వృద్ధుడిపై మొసళ్ల దాడి చేసి చంపేశాయి. సీమ్‌రీప్ నగరంలో ఉన్న మొసళ్ల ఫామ్‌లో వెళ్లిన 72 ఏళ్ల వృద్ధుడు ప్రమాదవశాత్తు మొసళ్ల ఎన్‌క్లోజర్‌లో పడడంతో ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు. 40 మొసళ్లు ఒక్కసారిగా ఆ వ్యక్తిపై అతి క్రూరంగా దాడి చేసి చంపేసినట్లు వివరించారు. ఆ మొసళ్ల ఫామ్ వృద్ధుడి బంధువులదని అని తెలిపారు. వృద్ధుడి మృతదేహంపై మొత్తం గాయాలు ఉన్నట్లు తెలిపారు. రక్తపు మడుగులో పడి ఉన్న వృద్ధుడి శవాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఫామ్‌లో ఉన్న ఓ మొసలి ఒక బోనులో గుడ్లు పెట్టిందని పోలీసులు తెలిపారు. ఆ బోనులో ఉన్న మొసలిని ఆ వృద్ధుడు బయటికి రప్పించేందుకు ప్రయత్నించడంతో అది దాడికి దిగిందని పేర్కొన్నారు. వృద్ధుడు పట్టుకున్న కర్రను మొసలి తన నోటితో లాగేసింది. ఆ సమయంలో ఆ వృద్ధుడు ఎన్‌క్లోజర్‌లో పడిపోయారని సీమ్‌రీప్ పోలీస్ చీఫ్ మే సావి చెప్పారు. వృద్ధుడు ఎన్‌క్లోజర్‌లో పడగానే మొసలి దాడికి దిగినట్లు పోలీసులు చెప్పారు. అది గమనించిన మిగతా మొసళ్లు కూడా ఆ వ్యక్తిపై మూకుమ్మడిగా దాడి చేశాయని చెప్పారు. దాదాపు ఒకేసారి 40 మొసళ్లు వృద్ధుడిపై దాడి చేసి చంపేశాయని తెలిపారు. వృద్ధుని శరీరం నిండా మొసళ్ల కొరికిన గాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. వృద్ధుడి ఒక చేయి మొత్తం విరిచేసి మొసళ్లు దాన్ని తిన్నట్లు గుర్తించారు. గతంలోనూ ఇలాంటి భయంకరమైన సంఘటనలు జరిగినట్లు చెప్పారు. 2019లో అదే గ్రామంలో మొసళ్ల ఫామ్‌లో ఆడుకుంటున్న రెండేళ్ల బాలికను అవి చంపి తిన్నాయని వెల్లడించారు. సీమ్‌రీప్ నగరంలో మొసళ్లను పెంచే ఫామ్‌లు చాలా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మాంసం, గుడ్లు, మొసళ్ల చర్మం కోసం వీటిని పెంచుతారని వివరించారు.

# సోనియా కుటుంబానికి ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, మే 26:** సోనియా గాంధీ కుటుంబానికి ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తమ పన్ను మదింపులను సెంట్రల్ సర్కిల్‌కు బదిలీ చేయాలన్న ఐటి అధికారుల నిర్ణయాన్ని సవాలు చేస్తూ పిటిషన్లు దాఖలువేశారు ఆమె కుటుంబ సభ్యులు. అయితే ఆ పిటిషన్లను హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది.



ఐటి శాఖ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ, ఇతర స్వచ్ఛంద ట్రస్టులు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. వీటిపై విచారణ చేపట్టిన జస్టిస్ మన్మోహన్, జస్టిస్ దినేష్ కుమార్ శర్మలతో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం ఆ పిటిషన్లను కొట్టేసింది. ఐటి తీసుకున్న బదిలీ నిర్ణయం చట్టానికి లోబడి జరిగిందని తాము గుర్తించినట్లు బెంచ్ ఈ సందర్భంగా పేర్కొంది. సమన్వయంతో కూడిన దర్యాప్తు కోసమే ఐటి శాఖ ఈ బదలీ నిర్ణయం తీసుకుంది. అందుకే ఐటి అధికారులు జారీచేసిన ఆదేశాలను సమర్థిస్తున్నాం. న్యాయపరమైన ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉన్నందున ఇందులో జోక్యం చేసుకోదల్చుకోలేదు. మెరిట్ ఆధారంగా ఈ వ్యవహారాన్ని మరింత క్షుణ్ణంగా పరిశీలించదని బెంచ్ స్పష్టం చేసింది. అయితే తాము పిటిషన్లు కొట్టేసి నప్పటికీ, తగిన చట్టబద్ధమైన అధికారం వ్యవస్థ ముందు తమ వాదనలు వినిపించే స్వేచ్ఛ పిటిషనర్లకు ఉంటుందని మాత్రం బెంచ్ సూచించింది.

# రాజదండం రూపశిల్పులకు కేంద్రం ఆహ్వానం



## పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి వుమ్మిడి బంగారుచెట్టి కుటుంబం

**చెన్నై, మే 26:** చరిత్రాత్మక సువర్ణ రాజదండం రూపొందించిన తమిళనాడులోని వుమ్మిడిబంగారుచెట్టి కుటుంబ ప్రతినిదులకు కొత్త పార్లమెంటుభవనంప్రారంబోత్స వానికి ఆహ్వానం అందిది. ఆకుటుంబం రూపొందించిన రాజదండాన్నే ఇపుడు పార్లమెంటులో స్పీకర్ పోడియం వద్ద ప్రతిష్టించనున్నారు. 95 ఏళ్ల వుమ్మిడి యతిరాజు మాట్లాడుతూ తనకు 20 ఏళ్ల వయసులో ఉన్నపుడు ఈ రాజదండం నిర్మాణంలో ఇతరులతోకలిసి పాలుపంచుకున్నట్లు తెలిపాడు. భారత్‌కు స్వాతంత్రం ఇచ్చేందుకు కసరత్తులు జరుగుతున్న తరుణంలో చివరి వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటెన్ మొట్ట మొదటి ప్రధాని కాబోతున్న జవహర్‌లాల్‌నెహ్రూను అధికార బదలీకి చిహ్నాం ఎలా ఉండాలనికోరారు. బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి భారత్‌కు అప్పగించేందుకువీలుగా నెహ్రూ ఆనాటి గవర్నర్ జనరల్ సి.రాజగోపాలాచారిని సలహా కోరారు. దీనితో రాజగోపాలాచారి తమిళ సాంప్రదాయంప్రకారం ఉన్నతస్థాయి మతాధీశుడు ఒక రాజదండాన్ని కొత్తగా పాలన చేపట్టే రాజుకు అందచేయడం అధికార బదలీగా పరిగణిస్తారని సూచించారు. చోళరాజుల కాల నుంచి ఈ సాంప్రదాయం ఉందని రాజగోపాలాచారి చెపుతూ రాజదండాన్ని వినియోగించాలని సూచించినట్లు తెలిపారు. ఇందుకోసం రాజగోపాలాచారి అత్యంత పురాతన శివమఠాల్లోని తిరువదుతురరై అధీనంనుం సంద్రపించారు. ఆనాటి మఠాధీశుడు ఈ బాద్యతలను స్వీకరించి వుమ్మిడి బంగారుచెట్టి అనే ఆనాటి మద్రాసు ఆభరణాల వ్యాపారికి ఈ పనులు అప్పగించారు. ఇపుడు దశాబ్దాల తర్వాత వుమ్మిడి కుటుంబ వారసులు పార్లమెంటుభవనం ప్రారంభోత్స వం సందర్భంగా ఆహ్వానాలు అందుకున్నారు. ఇటీవలి కాలంవరకూ ఈ రాజదండాన్ని అలహాబాద్ మ్యూజియంలోని నెహ్రూ గ్యాలరీలో ఉంచారు. ఇపుడు ఈ దండాన్ని కొత్తపార్లమెంటు భవనంలో ఉంచేందుకుగాను తరలించారు. అన్ని పురావస్తుశాలలకు లేఖలు రాసామని, ఏడాదిగా తమకు సమాధానం రాలేదని, చివరిగా అలహాబాద్ మ్యూజియంకు లేఖలురాసామని, మూడునాలుగు నెలల తర్వాత తాము వివరించిన మూలాలతోనే ఉన్న ఒక రాజదండం ఉన్నట్లు వారు తెలిపారని వుమ్మిడి బంగారు జ్యూయలర్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ వుమ్మడి అమరేంద్రన్ తెలిపారు.

తమిళసాంప్రదాయంలో ఉన్నట్లుగానే ఈ రాజదండం ఉందని గుర్తించినట్లు తెలిపారు. ఆనాటి చివరి గవర్నర్ జనరల్ రాజగోపాలాచారికి తమిళసాంప్రదాయాలు అన్నీ తెలుసునని అందుకు అనుగుణంగానే తమ కుటుంబం ఈ రాజదండం రూపొందించి ఇచ్చామన్నారు. కొత్త పార్లమెంటు భవనం ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ 20 మఠాధిపతులనుంచి ఈ రాజదండాన్ని అందుకుంటారు. దేశంలోని 25 రాజకీయ పక్షాలు ఈప్రారంభోత్స వానికి హాజరవుతుంటే కాంగ్రెస్‌తో సహా 20 ప్రతిపక్షాలు బాయ్‌కాట్‌చేస్తున్నటు ప్రకటించాయి.

# ప్రపంచదేశాల్లో 68.92 కోట్లమంది వైరస్ బాధితులు
## 68.82 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 26:** ప్రపంచదేశాల్లో కరోనా వైరస్‌ప్రభావం ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.92కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 68.82 లక్షలమందిచనిపోయారు. మరో 38,194 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.16కోట్లకుపైగా నమోదుకాగా మో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా బాధితులు 24.93 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 20.60 లక్షలమందిచనిపోయారు. మరో 5797 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.69 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.33 లక్షలమందిచనిపోయారు. మరో 6220 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.25కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.74 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 1,5424 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.10 కోట్లకుపైగా నమోదయితే మరో 1.47 కోట్లవరకూ బాధితులు వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమందిచనిపోయారు. మరో 10,119 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8.84 లక్షలమంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,58,765 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా ఉన్నాయి. మరకో 4,79,299 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.43కోట్లకుపైగా నమోదుకాగా 27,858 మంది చనిపోయారు. రికవరీలు 1.41కోట్లవరకూ ఉంటే మరో 1,45,455 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆదేశాలు తమతమ హెల్త్‌బులిటెన్లలోప్రకటించాయి.

# చిక్కుల్లో ప్రపంచంలోనే అతిపెద్ద అణు కేంద్రం!
## కీలక పత్రాలు పోగొట్టిన ఉద్యోగి

**టోక్యో, మే 26:** ప్రపంచంలోనే అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రరీ కాషీవాజాకీ-కరీవా' కు మరిన్ని చిక్కులు వచ్చిపడ్డాయి. ఇప్పటికే భద్రతా లోపాల కారణంగా జపాన్‌లోని ఈ న్యూక్లియర్ ప్లాంట్ పునః ప్రారంభం వాయిదా పడగా, తాజాగా ఇక్కడి ఓ ఉద్యోగి ప్లాంట్‌కు సంబంధించిన కీలక పత్రాలను పోగొట్టడం చర్చనీయంశంగా మారింది. ఆ ఉద్యోగి, సంబంధిత పత్రాలను కారు మీద పెట్టి మర్చిపోయారని ప్లాంట్‌ను నిర్వహించే టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ' వెల్లడించడం విశేషం. జపాన్‌లో ప్రస్తుతం 33 క్రియాశీల అణు రియా క్టర్లు ఉన్నాయి. జాతీయ అణు నియం త్రణ ప్రాధికార సంస్థ వీటిని పర్యవేక్షి స్తుంది. అయితే 2021 పుకుషిమా విపత్తు నేపథ్యంలో చాలా వాటిని మూసివేశారు. ఇప్పుడు వాటి పునఃప్రారంభానికి భద్ర తాపర లోపాలు, కఠినమైన నియంత్రణ చర్యలు సవాళ్లుగా నిలుస్తున్నాయి.



 ' కాషీవాజాకీ-కరీవా' ప్లాంట్‌లో చేపట్టిన భద్రతాపర ఏర్పాట్లు చాలవని చెబుతూ, దానిపై విధించిన నిషేధాన్ని కొనసాగించాలని వారు క్రితమే అణు పర్యవేక్షణ సంస్థ నిర్ణయించింది. ఈ క్రమంలోనే కీలక పత్రాలు పోగొట్టడం ప్లాంట్‌కు కొత్త తలనొప్పిగా మారింది.' కాషీవాజాకీ-కరీవా' ప్లాంట్‌కు సంబంధించిన కొన్ని కీలక పత్రాలు ఇటీవల ఓ స్థానికుడికి దొరకడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఆ పేపర్లను తిరిగి పొందేందుకు సంస్థ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మరోవైపు విధి నిర్వహణలో నిర్లక్ష్యం విషయంలో ఉద్యోగులు, మేనేజర్లకు' టెప్కో' హెచ్చరికలు జారీచేసింది. కీలక పత్రాలు, సమాచారం విషయంలో సిబ్బంది కఠినమైన నియమాలను పాటించేలా చర్యలు తీసుకుంటామని తెలిపింది.



# రాహుల్ పాస్‌పోర్టు జారీకి కోర్టు ఓకే

**న్యూఢిల్లీ, మే 26:** మరికొద్ది రోజుల్లో అమెరికా పర్యటనకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కొత్త పాస్‌పోర్టు విషయంలో ఊరట లభించింది.' సాధారణ పాస్‌పోర్టు' కోసం నిరభ్యంతర పత్రం కోరుతూ ఆయన చేసిన అభ్యర్థనను ఢిల్లీ కోర్టు అంగీకరించింది. మూడేళ్ల కాలానికి గానూ ఆయనకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ జారీచేసింది. దీంతో రాహుల్ త్వరలోనే కొత్త పాస్‌పోర్టు పొందేందుకు వీలు లభించినట్లయింది.' మోడీ ఇంటిపేరు' వ్యాఖ్యల కేసులో రెండేళ్ల జైలు శిక్షపడడంతో రాహుల్‌పై అనర్హత వేటు పడిన విషయం విదితమే. దీంతో ఆయన లోక్‌సబ సభ్యత్వం కోల్పోయారు. ఫలితంగా తన దౌత్య హోదా పాస్‌పోర్టును ఆయన అధికారులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో కొత్తగా సాధారణ పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే బిజెపి నేత సుబ్రమణ్యస్వామి ఫిర్యాదుతో నమోదైన నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ నిందితుడు. ఇందులో 2015 నుంచి ఆయన బెయిల్‌పై ఉన్నారు. దీంతో పాస్‌పోర్టు జారీ కోసం నిరభ్యంతరం పత్రం కోరుతూ ఆయన ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై రెండు రోజుల క్రితం విచారణ జరిపిన న్యాయస్థానం బెయిల్ మంజూరు సమయంలో రాహుల్‌పై ఎలాంటి ప్రయాణ ఆంక్షలు విధించలేదని తెలిపింది. అయితే రాహుల్ ఎన్‌ఒసి పిటిషన్‌ను సుబ్రమణ్యస్వామి వ్యతిరేకించారు. ఆయనకు పాస్‌పోర్టు మంజూరైతే, అది నేషనల్ హెరాల్డ్ కేసుపై ప్రభావం చూపే అవకాశం ఉందని వాదించారు. దీంతో అభ్యంతరాలను లిఃతపూర్వకంగా సమర్పించాలని స్వామిని న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం విచారణను వాయిదా వేసింది. తాజాగా శుక్రవారం మరోసారి విచారణ జరిపిన న్యాయస్థానం, సుబ్రమణ్యస్వామి వాదనలను తిరస్కరించింది. రాహుల్‌కు నిరభ్యంతర పత్రం ఇచ్చేందుకు కోర్టు అంగీకరించింది. అయితే ఆయన కోరినట్లు 10యేళ్లకు కాకుండా, మూడేళ్ల కాలానికి ఎన్‌ఒసి జారీ చేస్తున్నట్లు తెలిపింది. దీంతో రాహుల్ కొత్త పాస్‌పోర్టు పొందొచ్చు.



# హెడ్మాస్టర్‌ను జుట్టుపట్టుకొని ఈడ్చుకొచ్చి చితకబాదిన లేడీ టీచర్లు!

**పాట్నా,మే 26:** విద్యార్థులను భావిపౌరులుగా తీర్చిదిద్దే పాటశాలల్లో ఉపాధ్యాయులు జట్లుపట్టుకుని కొట్టుకున్న సంఘటన సోషల్‌మీడియాలో వైరల్ కావడంపై విద్యాశాఖ సీరియస్ అయింది. ఒకే పాఠశాలలో లేడీ హెడ్‌మాస్టర్‌తోపాటు మరో ఇద్దరు మహిళా టీచర్లమధ్య ఇలాంటి వ్యక్తిగత అంశాల్లో గొడవలు ఎక్కువయ్యాయి. చివరకు రోడ్డుమీదకు వచ్చి జుట్టుపట్టుకుని కొట్టుకునేవరకూ వెళ్లింది. రాజధాని పాట్నాకు సమీపంలోనే ఉన్న కూరియా పంచాయితీప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠవాలలో శాంతకుమారి హెడ్‌మాస్టర్‌గా కొనసాగుతున్నారు. ఇదే స్కూలులో అనితాకుమారి అలియాస్ అనితా, మీనాబాయ్ అనే మేడమ్‌తోపాటు కొంతమంది టీచర్లుగా ఉద్యోగాలు చేస్తున్నారు. కొంతకాలంనుంచి హెడ్‌మాస్టర్ శాంతకుమారితో కొంతమంది టీచర్లకు గొడవులు జరుగుతున్నాయి. లేడీ టీచర్ల వ్యక్తిగత విషయాలు లీక్‌కావడంతో మరింత పెరిగాయి. టీచర్ అనిత స్కూలులో క్లాస్ చెపుతున్న సమయంలో హెడ్‌మిస్ట్రెస్ శాంతకుమారి క్లాస్‌రూమ్‌లోకి వెళ్లారు. క్లాస్‌రూమ్ కిటికీలు మూసివేసే సమయంలో గొడవజరిగింది. ఆ మయంలో హెడ్‌మాస్టర్ శాంతకుమారి, అనితాకుమారిలమధ్య క్లాస్‌రూమ్‌లో విద్యార్థులముందే ఘర్సణ జరిగింది. సహనం కోల్పోయిన అనిత శాంతకుమారిని క్లాస్‌నుంచి బయటకు లాగి చితకబాదేసింది. తర్వాత లేడీ హెడ్‌మాస్టర్ శాంతకుమారిని బయటకు తరిమి కొట్టారు. మరో లేడీ టీచర్ మీనాబాయ్‌కూడా వెళ్లి చెప్పులు తీసుకుని లేడీ హెడ్‌మాస్టర్‌ను చితకబాదేసారు.

# ఉక్రెయిన్‌పై దాడికోసం బెలారస్‌కు రష్యా అణ్వాయుధాలు!

**మిన్స్క్(బెలారస్), మే 26:** ఉక్రెయిన్‌పై రష్యా మలిదశ యుద్ధానికి ఉపక్రమిస్తోంది. వ్యూహాత్మక అణ్వాయుధాలను ప్రయోగించేందుకు వాటిని రష్యానుంచి సరిహద్దుల్లోనే ఉన్న బెలారస్‌కు తరలిస్తున్నది. బెలారస్ నేత అలెగ్జాండర్ లుకాషెంకో స్వయంగా ఈ సమాచారం వెల్లడించారు. తమ ప్రాదేశిక ప్రాంతంలోకి రష్యా తమ అణ్వాయుధాలను తరలిస్తోందని బెలారస్ యూరోపియన్ యూనియన్ దేశాలతో సరిహద్దును కలిగి ఉందని ఆయన చెప్పారు. ఉక్రెయిన్ వివాదంతో పాశ్చాత్యదేశాలనుంచి ముప్పు ఎదురవుతున్నందున వ్యూహాత్మకంగా తన అణుసంపదను మొత్తం బెలారస్‌కు తరలిస్తోంది. ఇక దౌత్యపరంగాచూస్తే తాజాగా ఉక్రెయిన్‌కోసం చైనా నియమించిన ప్రనత్యేక రాయబారి లీహ్యూయి రష్యా సందర్శనకు రానున్నారు. రష్యా విదేశాంగమంత్రి సెర్గెయి లావ్రోవ్‌ను కలుసుకుని చర్చలు జరుపుతారు. ఇప్పటికే ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీని క్యీవ్‌లో కలిసి చర్చలుజరిపారు. ఈతరుణంలోనే బెలారస్ నేత లుకాషెంకో చేసిన వ్యాఖ్యలు ఇపుడు ఉద్రిక్తతలను లేవనెత్తుతున్నాయి. అణ్వాయుధ సామగ్రి తరలింపుప్రారంభించిందని చెప్పారు. మాస్కో పర్యటనలో అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌ను కలుసుకునేందుకు వచ్చిన సందర్భంగా ఆయన ఈ తరలింపుపైనే ఎక్కువ చర్చలుజరిపారు. ఇక వాషింగ్టన్‌పరంగా ఈ వ్యాఖ్యలపై శ్వేతసౌధం తీవ్రంగా స్పందించింది. ప్రెస్ సెక్రటరీ కరైన్ జీన్ పియరీ రష్యా చర్యలు రెచ్చగొట్టేవిధంగాను, బాధ్యతా రాహిత్యంగాను ఉన్నాయని వ్యాఖ్యానించారు.



రష్యా తమకు ఎలాంటి అణ్వాయుధాలను బెలారస్‌కు చేరవేస్తున్నట్లు సమాచారం రాలేదని బెలారస్‌నుంచి రష్యా ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలను ప్రయోగించనున్నట్లు కూడా నిఘా సమాచారం ఏదీలేదని వెల్లడించారు. అణ్వాయుధ బదలీలపై ఇప్పటివరకూ రష్యానుంచి అధికారిక ప్రకటన ఏదీ రాలేదు. అమెరికా వైమానికదళ యుద్ధవిమానాలు బాల్టిక్ సముద్రంవైపు తరలి రావడాన్ని అడ్డుకున్నామని రష్యా ఇటీవలే ప్రకటించింది. అలాగే జపాన్ కూడా రష్యా విమానాలు తమ కోస్తాతీరంవైపునకు చొచ్చుకువస్తుండటాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తామని, యుద్ధ విమా నాలను మొహరింప చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే చైనా, ఉక్రెయిన్‌లకోసమే ఏర్పాటయిన ప్రత్యేక దూత లీకి యూరోపియన్ యూనియన్ దేశాలు రష్యాపై వత్తిడిపెంచాలనిసూచించాయి. ఉక్రెయిన్‌నుంచి దళాలను వెంటనే ఉపసంహరింపచేయాలని స్పష్టంచ 'యా.ఇ రష్యాచైనాదేశాలు రెండూ కూడా సన్నిహితంగా కొనసాగు తున్నాయి ఐరోపాకూటమి విదేశీ వ్యవహారాలశాఖ అధికారి ఎన్రిక్ మోరా బ్రస్సెల్స్‌లో లీని కలిసి చర్చలుజరిపారు. యూరేసియన్ వ్యవహారాల ప్రతినిధిగా లీ మొదటిసారి యూరోప్ ప్రాంతానికి వచ్చారు. ముందు ప్రధానంగా ఉక్రెయిన్ యుద్ధంపైనే లీ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గత మార్చిలోనే మాస్కో పర్యటనలో రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలు కొత్తశకంలోకి మారుతున్నాయని అన్నారు. ఉక్రెయిన్ వివాదంపై తాము తటస్థంగా ఉన్నామని, మాస్కో దండ యాత్రను విమర్శిం చేందుకు సైతం నిరాకరించింది. ఇదిలా ఉంటే ఉక్రెయిన్‌పై ఇరాన్ తయారీ క్షిపణులు షహీద్‌లను ప్రయోగిస్తు న్నా యని 36 ప్రయోగించినా ఏవీ లక్ష్యాలను ఛేదించలేక 'పోయాయయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. మా వైమానిక రక్షణదళాలు నూరుశాతం ప్రతిఘటించాయన్నారు.



## ఇక శాఖల కేటాయింపుపైనా
# సిద్ధు వర్సెస్ డికెఎస్
## కీలక మంత్రిత్వశాఖలు కావాలంటూ హైకమాండ్‌కు డిమాండ్

**బెంగళూరు, మే 26:** అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా మెజార్టీని సాధించి 135 స్థానాలతో ప్రభుత్వం ఏర్పాటుచేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మాత్రం తగ్గలేదు. మెజార్టీ శాఖలు తమకే కావాలంటూ అటు ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్, ఇటు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యలు పట్టుబడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి ఇరువురునేతలు మరో 25 మందితో కేబినెట్ విస్తరణకు చేసిన ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేయించుకున్నప్పటికీ మెజార్టీ పరంగా డికెఎస్ తమకు కీలకశాఖలు కావాలని పట్టుబడుతున్నారు. బెంగళూరు నగరాభివృద్ధిశాఖ, భారీ నీటిపారుదలశాఖ, విద్యుత్‌శాఖ, హోంశాఖ, గ్రామీణాభివృద్ధిశాఖ, పంచాయితీరాజ్‌శాఖ తమకే కావాలని డికె పార్టీ హైకమాండ్‌ముందు తేల్చిచెప్పినట్లు తెలిసింది. తనకు ఈ రెండుశాఖలతోపాటు మా వాళ్లకుసైతం కీలకశాఖలు కేటాయించాలని పట్టుబడుతున్నట్లు తేలింది. వీరిద్దరికీ సర్దిచెప్పలేక కాంగ్రెస్ హైకమాండ్‌కు తలనొప్పులు పెరిగాయి. ఈ వివాదం ఎటుపోయి ఎటుతిరుగుతుందోనని హైకమాండ్ హడలిపోతోంది. ఉపముఖ్యమంత్రిగా తాను తప్ప మరొకరు ఎవ్వరూ ఉండకూడదని తెగేసి చెప్పిన శివకుమార్ ఇపుడు కీలకశాఖలు పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. గతంలో పనిచేసిన డిప్యూటిసిఎంలు ఇపుడు మంత్రులుగా పనిచేయాల్సివస్తోందని, అందువల్ల తాను మినహా ఎవ్వరూ డిప్యూటీలు ఉండకూడదని కూడా హామీ తీసుకుని వచ్చారు. గతంలో లాగ ఇద్దరుముగ్గురు ఉపముఖ్యమంత్రులను నియమించేందుకు తాను అంగీకరించనని కూడా తొలినుంచీ డికెఎస్ చెపుతున్నారు. అలాగే కీలకశాఖలు తనకు కావాలని పట్టుబట్టిన డికెఎస్ ప్రతిపాదించిన శాఖల్లో మూడుశాఖలు తనకే కావాలని సిద్ధరామయ్యకూడా డిమాండ్‌చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనితో ఇరువర్గాలకు నచ్చచెప్పలేక హైకమాండ్ తలలుపట్టుకుంటున్నది. ఇదిలా ఉంటే శనివారం 24 మందితో కేబినెట్‌ను విస్తరించేందుకు సిద్ధరామయ్య, డిప్యూటీ డికెఎస్‌లు ఢిల్లీ హైకమాండ్‌తో చర్చలుజరిపి ఆమోదింపచేసుకున్నారు.

# యుఎస్‌క్యాపిటల్‌పై దాడికేసు
## ఓత్‌కీపర్స్ వ్యవస్థాపకుడు స్టెవార్ట్‌రోడ్స్‌కు జైలు



**వాషింగ్టన్, మే 26:** అమెరికా పార్లమెంటు భవనం యుఎస్ క్యాపిటల్‌పై వారంరోజులపాటు దాడులకు కుట్రపన్నిన అభియోగాలపై ఓత్‌కీపర్స్ ఉగ్రవాదగ్రూపు వ్యవస్థాపకుడు స్టెవార్ట్ రోడ్స్‌కు న్యాయస్థానం 18 ఏళ్ల జైలుశిక్షను విధించింది. 2020లో డెమొక్రాట్ల అభ్యర్థిగా జోబైడెన్ ఎన్నికయిన తర్వాత ఆయన్ను పాలనపగ్గాలుచేపట్టకుండా కుట్రపన్ని యుఎస్ క్యాపిటల్ భవనంపై దాడిచేసేందుకు కుట్రలుచేసారని ఆయనపై అభియోగాలునమోదయ్యాయి. దేశద్రోహం, కుట్ర అభియోగాలపైనే 58 ఏళ్ల రోడ్స్‌కు శిక్ష పడింది. క్యాపిటల్‌భవనంపై దాడికేసులు వందలాదిగా నమోదయ్యాయి. ఇపుడు రోడ్స్‌కు శిక్షతో ఇక న్యాయస్థానం విచారణలు వేగవంతం అవుతున్నట్లు తెలుస్తోంది. అమెరికా జస్టిస్ విభాగం జనవరి 6వ తేదీనాటి విచారణప్రకారంచూస్తే దేశద్రోహం కుట్ర అభియోగాలు మరో ఇద్దరునేతలపైనా ఉన్నట్లు తేలింది. వీరుసైతం అతివాద హింసావాద గ్రూపులకు చెందినవారని తెలుస్తోంది. ఈ కుట్రపూరిత విధానాలతో నాటి రిపబ్లికన్ అధ్యక్షుడు జోబైడెన్‌ను అధికారంలో కొనసాగించేందుకు హింసనుప్రేరేపించారని తేలింది. జస్టిస్ శాఖ రోడ్స్ పై నమోదయిన అభియోగాలతో ఏకీభవించింది. ఉగ్రవాదం తరహా కేసుల్లో శిక్షకు 18 ఏళ్లకు తక్కువ కాకుండానే ఉటుందని తేల్చారు. వాదనల్లో భాగంగారోడ్స్ తాను ఒక రాజకీయ ఖైదీనని అధ్యక్షుడు ట్రంప్‌లాగే తాను కూడా దేశాన్ని విఛ్ఛిన్నం చేసేవారిపైనే చర్యలకు దిగుతున్నట్లు వాదించారు. అయితే రోడ్స్ రాజకీయ ఖైదీ కానేకాదని, ఆయన్ను రాజకీయ వ్యవహారాలకింద ప్రాసిక్యూట్‌చేయడంలేదని కేవలం యుఎస్‌క్యాపిటల్‌పై దాడికి కుట్రల అభియోగాలపైనే విచారణచేస్తున్నట్లు జడ్జి వెల్లడించారు. రోడ్స్ ఎంతమాత్రం రాజకీయ ఖైదీకానేకాదని జడ్జి అభిప్రాయపడ్డారు. రోడ్స్‌తోపాటే మరో ఓత్‌కీపర్ ప్రతినిధి దేశద్రోహం అభియోగాలపైనే శిక్షార్హుడయ్యారు. ఫ్లోరిడా చాప్టర్ నేత కెల్లీమెగ్స్‌కు కూడా 12 ఏళ్లపాటు జైలుశిక్ష విదిస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు. ఇదేకేసులో మరికొందరు ఓత్‌కీపర్లపైనా శిక్షపడే అవకాశం ఉంది. వాషింగ్టన్ డిసి జ్యూరి అధ్యక్ష అధికారాలను ఒత్తిడి, హింసాత్మకంగా బదలీచేచేసేందుకు రోడ్స్ కుట్రపన్నారనే వాదనతో ఏకీభవించింది. ప్రాసిక్యూటర్లు తమ వాదనల్లో రోడ్స్ ఈ కుట్రకోసం అనేకమందిని సభ్యులుగా నియమించుకున్నారని, ఆయుధాలను సమకూర్చుకున్నారని, అంతేకాకుండా క్విక్ రియాక్షన్‌ఫోర్స్ బృందాలను వర్జీనియా హోటల్‌కేంద్రంగా ఏర్పాటుచేసారని, దేశ రాజధానిపై ఆయుధాలతోనే దాడికి సిద్ధం అయ్యారని ఆరోపించారు.

# చైనాలో మళ్లీ కొవిడ్ పంజా - జూన్ నాటికి వారానికి 6.5 కోట్ల కేసులు!

**బీజింగ్, మే 26:** కరోనా వైరస్ పుట్టినిల్లు చైనాలో మరోసారి కొవిడ్ మహమ్మారి కోరలు చాచుతోంది. కొవిడ్ కొత్త వేవ్ కారణంగా గత కొన్ని రోజులుగా కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. జూన్ చివరి నాటికి ఈ తీవ్రత గరిష్ట స్థాయికి చేరి వారానికి 6.5 కోట్ల కొత్త కేసులు నమోదయ్యే అవకాశముందని తెలుస్తోంది. ఈ మేరకు డ్రాగన్ దేశంలో కరోనా ఉధృతిపై అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వెలువుడుతున్నాయి. ఒమిక్రాన్ వేరియంట్ కారణంగా చైనాలో ఏప్రిల్ నుంచి రోజువారి కేసు సంఖ్య పెరుగుతోంది. మే చివరి నాటికి వారానికి 4 కోట్ల కేసులు నమోదయ్యే అవకాశముందని స్థానిక వైద్య నిపుణులు చెప్పినట్లు ఆ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇక జూన్ చివరి నాటికి వారానికి 6.5 కోట్ల మంది వైరస్ బారిన పడే ప్రమాదమున్నట్లు అంచనాలు వెలువడ్డాయి. 2022 డిసెంబర్‌లో చైనా జీరో కొవిడ్ విధానానికి స్వస్థి పలికిన విషయం తెలిసిందే. ఆ తర్వాత పలుమార్లు వైరస్ కొత్త వేవ్‌లు వచ్చినప్పటికీ ఈ స్థాయిలో ఉధృతి కనిపించడం ఇప్పుడేనని డ్రాగన్ వైద్య నిపుణులు చెబుతున్నారు. తాజా వైరస్ ఉధృతితో అధికారులు అప్రమత్తమయ్యారు. కొవిడ్ వ్యాప్తిని అరికట్టేందుకు వ్యాక్సినేషన్ ప్రోగ్రామ్‌ను మరింత వేగవంతం చేసేందుకు సన్నాహాలు చేపట్టారు. ఒమిక్రాన్ వేరియంట్లకు రోగనిరోధక శక్తిని ఏ మార్చే సామర్థ్యం ఉండటంతో ఈ కేసులు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎక్స్‌బిబి వేరియంట్లను ఎదుర్కొనే టీకాలను అభివృద్ధి చేస్తున్నామని చైనీస్ అంటువ్యాధుల నిపుణుడు జాంగ్ నన్షాన్ చెప్పినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 490, మృతులు ఇద్దరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,88,916

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 490 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,88,916కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,51,353మంది కోలుకోగా 5707 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,856చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది

## మొదటి రోజు ఐసెట్ పరీక్షలకు 92.5 శాతం హాజరు

### తెలంగాణలో 16 రీజనల్ కేంద్రాల్లో.. ఏపిలో 4 కేంద్రాల్లో పరీక్షలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2023 పరీక్ష శుక్రవారం ప్రారంభమైంది. మొదటి రోజు పరీక్షకు 92.92 శాతం విద్యార్థులు హాజరయ్యారు. శుక్రవారం ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షను నిర్వహించినట్లు ఐ సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పి వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కూడా రెండు సెషన్లలో పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షకు 75,932 మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణలో 16 రీజనల్ కేంద్రాల్లో.. ఏపీలో 4 రీజనల్ కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 75 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 37,112 మంది బాలురు ఉండగా.. 38,815 మంది బాలికలు, 5 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మొదటిరోజు మొదటి సెషన్‌కు 18,983 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 17,554 మంది.. రెండో సెషన్కు 18,985 మంది దరఖాస్తు చేసుకోగా.. 17,719 మంది పరీక్షకు హాజరయ్యారు. మొదటి సెషన్ ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జైన ఆల్టో కారు ఇన్‌సెట్-హార్షిత (ఫైల్)

## ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసి బస్సు, కారు ఢీ

### చిన్నారిసహా ఇద్దరు మృతి.. మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**కొల్చారం, మే 26, ప్రభాతవార్త:** ప్రమాదాలకు నిలయంగా మెదక్-నర్సాపూర్ జాతీయ రహదారికి రోజురోజుకు రక్తసిక్తం అవుతుంది. మెదక్ జిల్లా కొల్చారం మండలం సమీపంలోని జైన దేవాలయం ముందు మెదక్-నర్సాపూర్ జాతీయ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, కారు అదుపు తప్పి శుక్రవారం ఢీ కొన్నాయి. ఈ ఘటనలో అభం శుభం తెలియని తొమ్మిది నెలల చిన్నారితో పాటు మరో వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ముగ్గురికి తీవరవ గాయాలు కాగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులు, క్షతగాత్రులు అందా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో కన్నీరు మున్నీరయ్యారు. మెదక్ రూరల్ సీఐ విజయ్, రూరల్ ఎస్ఐ మోహన్‌రెడ్డి, ఏఎస్ఐ తారాసింగ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన టేక్మాల్ నాగరాజుగౌడ్ (30, టేక్మాల్ హార్షిత (9 నెలలు), టేక్మాల్ దుర్గాగౌడ్, టేక్మాల్ లావణ్య, టేక్మాల్ రామమ్మలు ఆల్టో కారులో శుక్రవారం ఉదయం హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి విందు వేడులకలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో కొల్చారం జైన దేవాలయం సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న ఆర్టీఈసీ బస్సు అదుపుతప్పి బలంగా ఢీ కొట్టింది. ఇందులో నాగ రాజుగౌడ్, హార్షిత అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరికి చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మెదక్ రూరల్ సీఐ విజయ్ తెలిపారు.

## జూన్‌లో కొత్త కలెక్టరేట్లను ప్రారంభించనున్న కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్రంలోని కొత్త జిల్లాల్లో కొత్తగా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్లను నిర్మిస్తున్నది. దీనిలో భాగంగా నిర్మాణాలు పూర్తి అయిన పలు కలెక్టరేట్లలో ఇప్పటికే కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. ఇదిలా ఉంటే, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న మరో నాలుగు జిల్లాల కలెక్ట రేట్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. జూన్ 4న నిర్మల్, 6న నాగర్‌కర్నూల్, 9న మంచిర్యాల, జూన్ 12న గద్వాల జిల్లా కలెక్టరేట్లను సిఎం కెసిఆర్ ప్రారంభించనున్నారు. ఈ నాలుగు జిల్లాల కలెక్టరేట్ల పనులు దాదాపు పూర్తయ్యాయి. దీంతో పరిపాలనను ఆయా నూతన కలెక్టరేట్ల నుంచి ప్రారంభిం చేందుకు సిఎం కెసిఆర్ లాంచనంగా ఆయా రోజుల్లో శ్రీకారం చుట్టనున్నారు.

## రైతులకు 14వ విడత పిఎం కిసాన్ సాయం

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం సొమ్ము రైతుల ఖాతాల్లో త్వరలో జమ కానున్నాయి రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తోంది. పిఎం కిసాన్ పథకంలో ఉన్న రైతులకు 14వ విడత సొమ్ములు ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు చొప్పున అందనున్నాయి. మరోపక్క 13 ఇనస్టాల్ మెంట్ కింద ఫిబ్రవరి నెలలో 2 వేల రూపాయలను విడుదల చేసినప్పుడు కొంద మంది రైతులకు వివిధ కారణాల వల్ల వారి ఖాతాల్లోకి ఈ నిధులు జమ కాలేదు. ఈ సమయంలో దేశ వ్యాప్తంగా 8,80,28,357 మంది రైతుల ఖాతాల్లోకి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేసింది. అయితే కొందరి రైతులకు సంబంధించిన వివరాలు సక్రమంగా లేకపోవడం, అబ్దిదారుల పేర్లలో తేడాలు ఉండటం వంటి సాంకేతిక కారణాల వల్ల వారికి ఈ సొమ్ములు జమ కాలేదు. ఈ నేపథ్యంలో అటువంటి పొరపాట్లను సరిచేసిన తదుపరి త్వరలో విడుదల చేసే 14 వ విడత నిధులను జమ చేయనున్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

## ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై నిఘా

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** తెలంగాణలోని స్థానిక సంస్థలకు కేంద్రం ఇస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగిస్తున్న తీరుతెన్నులపై నిఘా ఉంచనుంది. స్థానిక సంస్థలు ఆర్థిక సంఘం నిధుల ద్వారా జరిపే లావాదేవీలన్నింటినీ కేంద్ర వెబ్ సైట్ ఈ మార్కెట్ ప్లేస్ (జీఈఎం)లో పొదుపరచాలని కేంద్రం స్పష్టం చేసింది. ఇప్పటికే అన్ని రాష్ట్రాలతో పాటు, వాటి పరిధిలోని వివిధ శాఖలు, సంస్థలు ఈ పోర్టల్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతున్నాయి. ఈ విధంగానే ఆర్థిక సంఘం నిధులను గ్రామాల్లో పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు వంటి అవసరాలకు స్థానిక సంస్థలు వినియోగిస్తున్నాయి. తాజాగా అక్టోబరు నెల నుండి జీఈఎం పోర్టల్ ద్వారా కొనుగోళ్లు జరిగితే వాటి వివరాలు కేంద్రానికి చేరతాయి.

# ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు చేపట్టాలి

### పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి
### ప్రభుత్వానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులను చేపట్టాలని హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) రాష్ట్ర అధ్యక్షులు హన్మంత రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్‌తో కలిసి ఎమ్మెల్సీ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు వారు తెలిపారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి ట్రెజరీలో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులు అన్నింటిని వెంటనే మంజూరు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పండిట్, పీఈటీలకు పదోన్నతులను కల్పించాలన్నారు. జీవో నంబర్ 317తో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ప్రతి నెలా 1వ తేదిన వేతనాలు ఇచ్చేలా చూడాలన్నారు. ఎయిడెడ్ టీచర్లకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాల యాలు(కేజీబీవీ)ల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి సర్వీస్ రూల్స్‌ను రూపొందించాలన్నారు. హెల్త్ కార్డులతో ప్రతి ఆసుపత్రిలోనూ చికిత్స పొందేలా ఉత్తర్వులివ్వాలన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులను పాత పెన్షన్ స్కీమ్‌లో వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అవినాష్‌రెడ్డి తల్లి హైదరాబాద్‌కు తరలింపు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** కడప ఎంపి అవినాష్‌రెడ్డి తల్లి శ్రీలక్ష్మిని మెరుగైన వైద్యం కోసం శుక్రవారం నాడు కర్నూలు నుంచి హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో గల ఏఐజి ఆసుపత్రికి తరలించారు. గత వారం రోజుల నుంచి ఆమె కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడం తెలిసిందే. ఆమె ఆరోగ్యం కా స్త మెరుగడంతో శుక్రవారం నాడు వైద్యుల సూచనల మేరకు అవినాష్ రెడ్డి రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేక అంబులెన్స్‌లో ఏఐజి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమెకు వైద్యం కొనసాగుతోంది. కాగా తన తల్లివెంట అవినాష్ రెడ్డి కూడా హైదరాబాద్‌కు వచ్చారు.

**ఉస్మానియా ఆసుపత్రిలో అవినాష్‌రెడ్డి తండ్రికి చికిత్స**

ఇదిలా వుండగా మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడుగా సిబిఐ అరెస్టు చేసిన తరువాత చంచల్‌గూడ జైల్లో వున్న అవినాష్‌రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి శుక్రవారం అనారోగ్యం పాలవడంతో ఆయనను జైలు అధికారులు ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఆయనకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా వుందని అధికారులు తెలిపారు.

### యూనివర్సిటీల్లోని పార్ట్‌టైమ్ లెక్చరర్లకు
# అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించాలి

● సిఎం కెసిఆర్‌కు తమ్మినేని వీరభద్రం లేఖ

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ లెక్చరర్లకు అసిస్టెంట్ ప్రొఫెసర్లు(కాంట్రాక్ట్)గా పదోన్నతులు కల్పించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ్మినేని శుక్రవారం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు లేఖ రాశారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో సుమారు 755 మంది పార్ట్‌టైమ్ లెక్చరర్లు పనిచేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఓయూలో 427 మంది, కాకతీయ వర్సిటీలో 180 మంది, మహాత్మాగాంధీ యూనివర్సిటీలో 28 మంది, తెలంగాణ యూనివర్సిటీలో 48 మంది, పాలయూరు యూనివర్సిటీలో 52 మంది, శాతవాహన వర్సిటీలో 20 మంది పార్ట్‌టైమ్ లెక్చరర్లుగా పనిచేస్తున్నారని సీఎంకు రాసిన లేఖలో తమ్మినేని పేర్కొన్నారు. వర్క్‌లోడ్ మరియు సరిపడా క్లాసులు లేవనే సాకుతో వీరిని పార్ట్‌టైమ్ ప్రాతిపదికనే కొనసాగిస్తున్నారని లేఖలో గుర్తు చేశారు. వాస్తవాన్ని పరిశీలిస్తే వివిధ విభాగాల్లో రెగ్యులర్ ప్రొఫెసర్ల పదవీ విరమణ వల్ల వీరిపై తీవ్ర పనిభారం పెరిగింది తప్ప.. తగ్గలేదని తమ్మినేని పేర్కొన్నారు. పార్ట్‌టైమ్ లెక్చరర్లంతా ఉస్మానియా యూనివర్సిటీ రూపొందించిన సెలక్షన్ కమిటీ ద్వారా నియమించబడినందున తగిన అర్హతలన్నీ కలిగి ఉన్నారని తెలిపారు. కాబట్టి వారానికి 16 గంటల వర్క్‌లోడ్ ఉన్నచోట పార్ట్‌టైమ్ లెక్చరర్లుగా పనిచేస్తున్న వారందరికీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు(కాంట్రాక్ట్)గా పదోన్నతి కల్పించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

# నీతి ఆయోగ్‌ను బహిష్కరించడం మంచిది కాదు

**సిఎం కెసిఆర్‌కు ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్ లేఖ**

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** వివిధ అంశాలపై కేంద్రంతో విభేధించినా, నీతి ఆయోగ్ సమావేశాన్ని మాత్రం బహిష్కరించడం రాష్ట్ర ప్రయోజనాలకు మంచిది కాదని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి శుక్రవారం ఒక లేఖ రాశారు. ప్రజా స్వామ్యంలో భావ సారుప్యం కలిగిన రాజకీయ పార్టీఉ ఉంటాయని, అయినప్పటికీ పరిపాలన విషయంలో అవన్నీ రాజ్యాంగానికి లోబడి వ్యవహరిస్తాయన్నారు. రాష్ట్రాలకు తమ పరిధిలోని విషయాలపై పూర్తి అధికారం ఉన్నా అవి స్వతంత్రంగా వ్యవహరించ లేవని చెప్పారు.
చాలా విషయాల్లో రాష్ట్రాలు కేంద్రంపై ఆధారపడి పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నీతి ఆయోగ్ ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్రాల సమన్వయంతో దేశాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ఫెడరల్ స్ఫూర్తితో గ్రామ స్థాయి నుండి అభివృద్ధి ప్రణాళికలు తదితర వాటిని తయారు చేయడం ఉంటాయన్నారు. అయితే గత కొన్ని ఏళ్లుగా సీఎం నీతి ఆయోగ్ సమావేశాలకు హాజరు కాకపోవడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ సమస్యల పరిష్కారానికి నీతి ఆయోగ్ ఒక వేదిక అని ముఖ్యమంత్రి బేషజాలకు పోయి రాష్ట్ర హితవును పణంగా పెడుతూ అటువంటి సమావేశాలను బహిష్కరిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఎల 27వ తేదిన జరిగే నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం హాజరై తెలంగాణ ప్రాంత అభివృద్ధికి దోహదపడాలని సూచించారు.

# బిసి కులగణనపై కేంద్రమంత్రులు జోక్యం చేసుకోవాలి

● కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి
ఎంపి. ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, మే 26 ,ప్రభాతవార్త:** బిసి కులగణన చేపట్టాలని, 75కోట్ల మంది బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని అందుకు కేంద్ర మంత్రులందరూ జోక్యం చేసుకోవాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని కిషన్‌రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లడుతూ కేంద్రప్రభుత్వాలు గత 75ఏళ్లుగా ఏరంగంలో కూడా జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వలేదని ఉద్యోగ ,రాజకీయ ,ఆర్థిక సామాజిక రంగాల్లో కనీసప్రాతినిథ్యం లభించలేదన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం కాబట్టి అన్నికులాలకు, సామాజిక వర్గాలకు వారివారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలన్నారు. అప్పుడే దేశంలో సమైక్యత, సమగ్రత ,శాంతి ఉంటుందన్నారు. అందుకే బిసిలకు రావాల్సిన వాటాకోసం మరోసారి దేశవ్యాప్తంగా అధ్యయం జరగాలన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బిసిలకు అన్నిరంగాల్లో సమానవాటా ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైందని, స్వయానా ప్రధానమంత్రే బిసి అని కేంద్రమంత్రి వర్గంలో 27మంది బిసిమంత్రులు ఉన్నారన్నారు. అలాగే కేంద్రంలో బిసిలకు మంత్రిత్వశాఖ ఏర్పాటు, బిసిలబడ్జెట్ పెంచడానికి తనవంతు పాత్రగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, భూపేష్‌సాగర్, నందగోపాల్, రామకృష్ణ, రాజ్‌కుమార్, వరప్రసాద్, రాకేశ్, లలిత ముదిరాజ్ తదితరులు ఉన్నారు.



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

# నేటి నుండి ఇ-గరుడ బస్సుల్లో స్నాక్స్

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులకు బస్ టికెట్‌తో పాటు స్నాక్ బాక్స్‌ను ఇవ్వాలని టిఎస్ ఆర్టీసీ నిర్ణయించింది. ఇందు కోసం 30 రూపాయలను టికెట్ రేటులోనే కలిపి వసూలు చేయనున్నారు. తొలుత ప్రయోగాత్మకంగా హైదరాబాద్ నుండి విజయవాడ మార్గంలో తిరిగే 9 ఈ గరుడ బస్సుల్లో దీన్ని శనివారం నుండి అమలు చేయనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో సంస్థ తెలిపింది. స్నాక్ బాక్స్‌లో చిరుధాన్యాలతో తయారు చేసిన కారా, చిక్కి ప్యాకెట్లతో పాటు, మౌత్ ప్రెషనర్, టిష్యూపేపర్ ఉంటాయి. ప్రజలకు మరింతగా చేరువ అయ్యేందుకు వినూత్నకార్యక్రమాల్లో భాగంగా స్నాక్ బాక్స్‌ను ప్రయాణీకులకు అందించాలని నిర్ణయించినట్లు సంస్థ ఎండి సజ్జనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డికి హెచ్‌ఎండిఏ లీగల్ నోటీసులు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి హెచ్‌ఎండిఏ లీగల్ నోటీసులు జారీ చేసింది. హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్ లీజు వ్యవహారంలో అవకతవకలు జరిగాయంటూ రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు బేషరతుగా 48 గంటల్లో మీడియా ముఖంగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని హెచ్‌ఎండిఏ లీగల్ నోటీసులు జారీ చేసింది. ఓఆర్‌ఆర్‌ను టోల్ ఆపరేట్ అండ్ ట్రాన్స్ ఫర్ పద్ధతిలో 30 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చారు. హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ అంతర్జాతీయ బిడ్లు పిలిచి, వాటిలో ఎక్కువ కోట్ చేసిన ఐఆర్‌బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ లిమిటెడ్‌కు లీజుకు ఇచ్చింది. ఈ వ్యవహారంలో అవకతవకలు ఉన్నాయంటూ రేవంత్ ఆరోపించారు. ఐఆర్‌బి ముందుగా చెల్లించాల్సిన 10 శాతం చెల్లించబోమని చెప్పిందని, రూ.లక్ష కోట్ల విలువైన ఓఆర్‌ఆర్ ఆస్తుల్ని తెలంగాణ అమ్మేసుకుందంటూ నిరాధార ఆరోపణలు చేశారు. ఒక జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా ఉంటూ ఇలాంటి ఆరోపణలు చేయడం తగదని హెచ్‌ఎండిఏ పేర్కొంది. ఓఆర్‌ఆర్‌పై చేసిన ఆరోపణలకు బేషరతుగా మీడియా ముందు బహిరంగ క్షమాపణలు చెప్పాలని నోటీసుల్లో పేర్కొంది.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 12

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 12 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,44,212పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3443మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,89,12,189 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,40,007 మంది కోలుకోగా (99.50శాతం) శుక్రవారం 20మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 94కు చేరింది. శుక్రవారం జిహెచ్‌ఎంసి పరిధిలో 5 మందికి పాజిటీవ్‌గా నమోదు అయింది.



సమావేశంలో మాట్లాడుతున్న జయశేఖర్, విగ్రహ శిల్పి పట్టాభి వర్మ తదితరులు

## ఎన్టీఆర్ విగ్రహాపర్పాటుపై ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు

### కోర్టు అనుమతి పొందాకే ఏర్పాటు చేస్తాం
### తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా లకారం ట్యాంక్‌బండ్ వద్ద కోర్టు అనుమతి పొందిన తర్వాతే ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా )మాజీ అధ్యక్షులు,ఎన్నారై తాళ్లూరి జయశేఖర్ అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ విగ్రహాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని సంకల్పించామన్నారు. తానా అధ్యక్షునిగా పనిచేసిన సమయంలో ఖమ్మం జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టామన్నారు. విగ్రహం ఏర్పాటులో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని , దానవీర శూర కర్ణ సినిమాలో ఎన్టీఆర్ రూపాన్ని విగ్రహంగా చేయించామన్నారు. అది శిలాఫలకంపై కూడా స్పష్టంగా లిఃంచామన్నారు.మూడేళ్ల క్రితమే విగ్రహాన్ని పెట్టాలకున్నామని ఈమేరకు మంత్రి పువ్వాడ అజయ్‌తో చర్చించి దాతల సహాయంతో విగ్రహాన్ని పూర్తి చేశామన్నారు. అయినప్పటికీ ఇటీవల కొంతమంది విగ్రహ రూపంపై అభ్యంతరం చెప్పడం వల్ల శ్రీకృష్ణుడి రూపం లేకుండా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈసమావేశంలో విగ్రహ శిల్పి పట్టాభి వర్మ, దొడ్డి రవి, ఉప్పలపాటి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల టిజిటి పోస్టుల దరఖాస్తుకు
# నేడు తుది గడువు

**గడువు పొడిగించాలంటున్న అభ్యర్థులు**

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లోని ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ) పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి నేటి(శనివారం)తో గడువు ముగియనుంది. గత నెల 28 నుంచి దరఖాస్తులను స్వీకరణిస్తున్న సంగతి తెలిసిందే. వివిధ గురుకులాల్లోని వివిధ రకాలైన 9210 పోస్టుల భర్తీ కోసం గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు 9 నోటిఫికేషన్లను జారీ చేసిన సంగతి తెలిసిందే. అందులో అత్యధికంగా 4006 పోస్టులున్న టీజీటీ పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. దరఖాస్తు గడువు మే 27(శనివారం)తో ముగియనుంది. అయితే ఎక్కువ పోస్టులు ఉండటంతోపాటు.. ఈ పోస్టులకే ఎక్కువ మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నట్టు ఇటు నిరుద్యోగులు, అటు రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే మిగిలిన 8 పోస్టులకు సంబంధించిన దరఖాస్తు గుడువు ముగిసింది. నేటితో టీజీటీ పోస్టులకు దరఖాస్తు గడువు కూడా ముగియనుంది. అయితే ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున దరఖాస్తు చేసుకోవడానికి మరికొంత సమయం ఇవ్వాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

## రైతుకు అందుబాటులో వానకాలం విత్తనాలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** వచ్చే వానాకాలం సీజనులో రైతులకు సరఫరా చేసే విత్తనాల ధరలను తెలంగాణ రాష్ట్ర విత్తనాల సంస్థ ఖరారు చేసింది. వానాకాలం సీజనుకు గాను 15 రకాల వరి వంగడాలను అందుబాటులోకి తెచ్చింది. 25 కేజీల ప్యాకింగ్‌తో విత్తన బస్తాలను అందించనున్నారు. ఇందులో ఉమ రకం వంగడం గత సీజన్ నుండే రాష్ట్రంలో ప్రవేశపెట్టింది. కేఎన్‌ఎం 1638 రకం వంగడం ఈ సీజన్‌లో మార్కెట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఇది 125 రోజులోలన దిగుబడి వచ్చే సన్నరకం వరి ప్రయోగాత్మక సాగులో మంచి ఫలితాలు రావడంతో పూర్తిస్థాయి సాగు కోసం రైతులకు సరఫరా చేయనున్నారు. ఇక పప్పు దినుసుల విత్తనాలు 4 కేజీల బస్తాల్లో లభ్యమవుతాయని ప్రకటించింది. పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము విత్తనాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 65 శాతం రాయితీ ఇస్తున్నాయి. వరి, కంది, పప్పు దినుసులు, మొక్కజొన్న, కుసుమ, నువ్వుల విత్తనాలను ఎటువంటి రాయితీ లేకుండానే పూర్తి ధరతో విక్రయించనున్నారు. కాగా వరి, మొక్కజొన్న, పప్పుదినుసులు, నువ్వులు తదతర విత్తనాలను నేరుగా డీలర్ గుర్తింపు ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా మార్కెటింగ్ సొసైటీలు, అగ్రోస్ సంస్థల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచుతోంది.

# దేశ చరిత్రలో తొలిసారి.. రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

**893.08 మిలియన్ టన్నుల వెలికితీత**
**2023-24లో 1,012 మిలియన్ టన్నుల లక్ష్యం**
**106 గనుల వేలం బిడ్‌లకు జూన్ 27 వరకూ గడువు పెంపు**

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** దేశ చరిత్రలోనే రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి జరిగింది. 2022-13 ఆర్థిక సంవత్సరంలో 47 శాతం పెరుగుదలతో 893.08 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగింది. ఇది దేశ చరిత్రలో అత్యధికమని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక గత తొమ్మిదేళ్లలో దేశ మొత్తం బొగ్గు ఉత్పత్తి 45.37 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఇక తుది కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 1012 మిలియన్ టన్నులుగా నిర్ధారించింది. నూతన సాంకేతిక పద్ధతులు అవలంబించడం ద్వారా మొత్తం బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం పెంచడంతో పాటు, కొత్త వాటికి బిడ్లను ఆహ్వానించనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ ప్రక్రియ కొనసాగుతుండగా 2022-23 సంవత్సరంలో 33.224 టన్నుల క్యుములేటివ్ పీక్ రెటెడ్ కెపాసిటీ (పిఆర్‌సి) కలిగిన మొత్తం 23 బొగ్గు గనుల కోసం ఒప్పందాలను కుదుర్చుకుంది.
మరోపక్క 6వ రౌండ్ వాణిజ్య వేలానికి వచ్చిన మంచి స్పందనను పరిగణనలోకి తీసుకుంటే 2023-24 ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య మైనింగ్ కోసం 25 బొగ్గు గనులను కేటాయించే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. కాగా బొగున మంత్రిత్వ శాఖ 7వ రౌండ్ వాణిజ్య బొగ్గు వేలం కింద బిడ్‌లను సమర్పించేందుకు చివరి తేదిని జూన్ 27వ తేదీ వరకూ పొడిగిస్తూ నిర్ణయం తీసకుంది. ఈ తాజా రౌండ్ వేలంలో బ్లాక్‌లో ఉంచబడిన 106 బొగ్గు గనుల కోసం బిడ్‌లను సమర్పించడానికి ఈ నే 30వ తేదీగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే అధిక సంఖ్యలో బిడ్డర్లు నుండి వచ్చిన అభ్యర్థనల దృష్ట్యా వీటి బిడ్లు దాఖలు చేసేందుకు చివరి తేదీని మరో 28 రోజుల పాటు పొడిగించింది. అయితే ఇప్పుడు 7వ రౌండ్ వేలం కోసం బిడ్ సమర్పణకు చివరి తేదీ ఈ నెల 30వ తేదీతో ముగిస్తుండగా, దీన్ని జూన్ 27వ తేదీ వరకూ పొడిగించినట్లు బొగున మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 540 మిలియన్ టన్నుల వార్షిక (ఎంటిపిఏ) క్యుములేటివ్ పీక్ రేటెడ్ కెపాసిటీతో ఇప్పటి వరకూ 133 గనులను కేటాయించడం జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో క్యాప్టివ్, వాణిజ్య గనుల నుండి 162 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా చేసుకున్న వెల్లడించింది.




# మోడీ తొమ్మిదేళ్ల పాలనపై

# కాంగ్రెస్ నౌసాల్ నౌసవాల్ బుక్‌లెట్ ప్రచారం!

**న్యూఢిల్లీ, మే 26:** ఎన్‌డిఎ ప్రభుత్వ ప్రధాన పక్షం బిజెపి అభివృద్ధి గణాంకాలతో తొమ్మిదేళ్లప్రగతిని ప్రచారంచేసుకుంటుంటే మోడీ 9 ఏళ్లపాలనపై కాంగ్రెస్ పార్టీ నౌసాల్ నౌసవాల్ అంటూ విస్తృత ప్రచారం ప్రారంభించింది. నరేంద్రమోడీ ప్రజలను వంచనచేసారని, భారీ పర్వతం ఎత్తునఅబద్దాలుచెప్పారని కాంగ్రెస్ పార్టీ విమిర్శంచింది. వీటిలోముందుగా కొవిడ్ పర్యవేక్షణలో లోపాలను ఎత్తిచూపించింది. సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు జైరామ్‌రమేష్ పార్టీనాయకులు పవన్‌ఖేరా, సుప్రియా శ్రీనాతేలు ఒక బుక్‌లెట్‌ను విడుదలచేసారు. నౌసాల్‌నౌసవాల్ అంటూ ప్రధాని మోడీకి సూటిప్రశ్నలేవేసారు. అంతకుముందు రాహుల్‌గాంధీసైతం ఇదేవిదంగాప్రధానిమోడీ ప్రగతిని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకించి ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతుల ఆదాయం రాబటి రెట్టింపు హామీ వంటి వాటిని గాలికొదిలేసిందని జైరామ్‌రమేష్ ఆరోపించారు. ఎల్ఐసి, ఎస్‌బిఐ వంటి వాటిలో ఉన్న ప్రజల సొమ్మును ఆదాని వంటి పారిశ్రామికస్నేహితులకు జమచేయడం వంటివి అవినీతి కాదా అనిప్రశ్నించింది. బిజెపి పాలిత రాష్ట్రాల్లోని అవినీతిపై మీ సమాధానం ఏమిటని ప్రశ్నించింది.

చైనా ఉద్రిక్తతలు, జాతీయభద్రతపైనా కాంగ్రెస్‌ప్రశ్నించింది. సరిహద్దు ఉద్రిక్తతలపై 18 సార్లు సమావేశంజరిగినా ఇప్పటికీ ఒరిగిందేమీలేదన్నారు. సామాజిక సామరస్యం మచ్చుకైనా కనిపించదని, విద్వేష ప్రచారాలతో ప్రజల్లో ఉద్రిక్తతలను రెచ్చగొట్టలేదా అని ప్రశ్నించింది. మహిళలు, దళితులు,ఎస్సీ ఎస్టీ, ఒబిసిలు, మైనార్టీలపై దాడులు జరుగుతుంటే ఎందుకు మౌనం వహించారని, కులగణనసర్వే ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించింది.

ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని గాలికొదిలేసారని, తొమ్మిదేళ్లలో ప్రతిపక్షనాయకులు, పార్టీలపై రాజ్యాంగ బద్ధమైన విచారణసంస్థలను వినియోగించి కక్షపూరిత రాజకీయాలకు పాల్పడటంలేదా అని ప్రశ్నించారు. సంక్షేమపథకాలు నిరుపేదలకు, అర్హులైన గిరిజనులకు అందుతుతున్నాయా ఎందుకు మీరు బడ్జెట్‌లలో కోతలు పెడుతున్నారని ప్రశ్నించారు. కొవిడ్‌కారణంగా చనిపోయిన కుటుంబాలకు పరిహారం అందించడంలో మీరు ఎందుకు మౌనంగా ఉన్నారని, ఎంతమేరకు సాయం అందించారంటూ కాంగ్రెస్ తొమ్మిదిప్రశ్నలను సంధించింది.

# ఇమ్రాన్‌ఖాన్‌ను నోఫ్లై లిస్టులో చేర్చిన పాక్ ప్రభుత్వం



**ఇస్లామాబాద్, మే 26:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు కష్టకాలం కొనసాగుతోంది. ఇటీవలే అరెస్టయిన ఇమ్రాన్ ఖాన్ సుప్రీంకోర్టు జోక్యంతో అతికష్టమ్మీద విడుదలయ్యారు. ప్రధానిగా ఉన్నప్పుడు అవినీతికి పాల్పడ్డారని ఆయనపై 150 వరకు కేసులు నమోదయ్యాయి. తీవ్రవాద ఆరోపణలతోనూ కొన్ని కేసులు నమోదు చేశారు. ఇమ్రాన్ ఖాన్‌ను ఇబ్బందిపెట్టే ఏ అవకాశాన్ని అక్కడి ప్రభుత్వం వదులుకోవడంలేదు. తాజాగా, ఇమ్రాన్ ఖాన్ దేశం విడిచి పారిపోకుండా నో ఫ్లై లిస్టులో ఆయన పేరు చేర్చింది. ఇమ్రాన్ ఖాన్ భార్య బుష్రా బీబీ, ఇమ్రాన్ పార్టీ పిటిఐకి చెందిన పలువురు నేతల పేర్లను కూడా ప్రభుత్వం నో ఫ్లైజాబితాలో పొందుపరిచింది. దీనిపై ఇమ్రాన్‌ఖాన్ స్పందించారు. ఇతర దేశాల్లో తనకేమీ ఆస్తులు, వ్యాపారాలు లేవని, బ్యాంక్ అకౌంట్లు కూడా లేవని తనను నో ఫ్లై జాబితాలో చేర్చినందుకు కృతజతలు అంటూ ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యంగ్యం ప్రదర్శించారు. పాక్ మీడియా కథనం ప్రకారం 600 మంది పిటిఐ నేతలను ప్రభుత్వం నో ఫ్లై లిస్టులో చేర్చినట్లు తెలుస్తోంది. అంతేకాదు అసలు పిటిఐ పార్టీనే లేకుండా చేయాలని పాక్ ప్రభుత్వం భావిస్తోంది. మే 9న జరిగిన హింసను దృష్టిలో పెట్టుకుని పిటిఐ పార్టీపై నిషేధం విధించే అంశాన్ని పరిశీలిస్తున్నామని పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజ ఆసిఫ్ తెలిపారు.

# జూన్‌లో రాష్ట్రానికి సిద్దరామయ్య, డికె శివకుమార్ రాక

## బిఆర్ఎస్ వైఫల్యాలపై 20 రోజుల కార్యక్రమం: కాంగ్రెస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** తెలంగాణ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా 20 రోజుల పాటు నిర్వహించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. పార్టీ అధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహణపై నేతలు చర్చించారు. ఇకపై ప్రతి నెలా మొదటి వారంలో పీఏసి భేటీ జరగాలని వారు అన్నారు. సమావేశ వివరాలను పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ మీడియాకు తెలిపారు. జూన్ 2 నుంచి బిఆర్ఎస్ వైఫల్యాలపై 20 రోజుల కార్యక్రమం చేపడతామని వివరించారు. ప్రతి మండల కేంద్రంలో పార్టీ జెండాతో పాటు జాతీయ జెండాను ఎగురవేస్తామని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే కార్యకర్తలు తమ ఇంటిపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. 20 రోజుల కార్యక్రమంలో భాగంగా కర్ణాటక సిఎం సిద్దరామయ్య, డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌ను ఆహ్వానించాలని నిర్ణయించామని తెలిపారు. 30శాతం కమిషన్ తీసుకునే ముఖ్యమంత్రికి వచ్చే ఎన్నికల్లో దిమ్మ తిరిగే తీర్పు ప్రజలే ఇస్తారని ఆయన సిఎం కెసిఆర్‌పై ధ్వజమెత్తారు.

# గాల్లోనే తెరుచుకున్న విమానం డోర్

## వణికిపోయిన ప్రయాణికులు

**సియోల్, మే 26:** దక్షిణ కొరియాకు చెందిన ఓ విమానానికి భారీ ప్రమాదం తప్పింది. విమానం గాల్లో ఉండగానే అందులోని ఓ వ్యక్తి అత్యవసర ద్వారాన్ని తెరవడం తీవ్ర కలకలం రేపింది. క్యాబిన్‌లోకి భారీగా గాలులు వీయడంతో అందులోని ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. తీవ్ర గాలులతో కొందరికి శ్వాసకోశ సమస్యలు తలెత్తగా మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. చివరకు విమానం సురక్షితంగా ల్యాండ్ కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. దక్షిణ కొరియాలోని బెజూ ద్వీపం నుంచి డెయగూ నగరానికి ఏసియానా ఎయిర్‌లైన్స్ ఎయిర్‌బస్ విమానం బయలుదేరింది. విమానంలో 194 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం సుమారు గంట . విమానం గాల్లో ఉండగానే అందులోని ఓ ప్రయాణికుడు అత్యవసర ద్వారాన్ని తెరచేందుకు ప్రయత్నించాడు. దీంతో తోటి ప్రయాణికులు అతడిని అడ్డుకునేందుకు యత్నించారు. అప్పటికే ఆ అత్యవసర ద్వారా తెరచుకుంది. దీంతో భారీగా గాలిచొరబడడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని కూర్చున్నారు. ఈ ఘటనను అందులో ఉన్న కొందరు ప్రయాణికులు చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. లోపలికి వీస్తున్న భారీ గాలితో ప్రయాణికులు అందోళన చెందుతున్న దృశ్యాలు కనిపించాయి. చివరకు విమానం సురక్షితంగా ల్యాండ్ కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం డోర్ తీసినట్లు భావించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నిరు. ఈ చర్యకు పాల్పడటం వెనుక అతడి ఉద్దేశం మాత్రం తెలియరాలేదు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని ఏసియానా ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. ఈ పరిణామంతో విమాన ప్రయాణికులు భయాందోళనకు గురైనప్పటికీ ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని ఏసియానాతో పాటు అక్కడి రవాణాశాఖ ప్రకటించాయి.

# వివేకా మృతి విషయం జగన్‌కు ముందే తెలుసు.. అవినాష్‌రెడ్డే చెప్పారా?

## హైకోర్టులో సిబిఐ అదనపు అఫిడవిట్ దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** వివేకా హత్య మిస్టరీలో.. సిబిఐ మరో సంచలన విషయాన్ని బయటపెట్టింది. హత్య విషయం... బాహ్య ప్రపంచానికన్నా ముందే జగన్‌కు తెలిసినట్లు దర్యాప్తులో తేలిందని సిబిఐ స్పష్టం చేసింది. అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటీషన్‌పై విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టులో సిబిఐ ఈ మేరకు అదనపు అఫిడవిట్ దాఖలు చేసింది. వివేకా పిఏ కృష్ణారెడ్డి బయటపెట్టక ముందే హత్య విషయం జగన్‌కు తెలుసునని స్పష్టం చేసింది. జగన్‌కు అవినాష్‌రెడ్డే చెప్పారా అనేది దర్యాప్తు చేయాల్సి ఉందని అఫిడవిట్‌లో పేర్కొంది. అదే విధంగా అవినాష్‌ను కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాల్సి ఉందని సిబిఐ తెలిపింది. విచారణకు అవినాష్‌రెడ్డి సహకరించడం లేదని సిబిఐ పేర్కొంది. వివేకా హత్య వెనుక భారీ కుట్ర ఉందన్న విషయం చెప్పేందుకు అవినాష్ ముందుకు రావడం లేదని ఆరోపించింది. హత్య జరిగిన రాత్రి 12.27-1:10 వరకు అవినాష్ వాట్సప్ కాల్స్ మాట్లాడారని, ఈనెల 15న నోటీసు ఇస్తే 4 రోజులు సమయం కావాలన్నారని తెలిపింది. మరోసారి ఈనెల 19న నోటీసు ఇస్తే తల్లి అనారోగ్యం వల్ల రాలేనన్నారని సిబిఐ పేర్కొంది. తల్లి అనారోగ్యం పేరుతో ఉద్దేశపూర్వకంగా హైదరాబాద్ విడిచి వెళ్లారని విచారణకు రావాలని ఫోన్ చేసి కోరినా అవినాష్ రాలేదని చెప్పింది. ఈనెల 22న నోటీస్ ఇస్తే తల్లి అనారోగ్యం వల్ల వారంపాటు రానన్నారని. అవినాష్ అరెస్ట్‌కు ఈనెల 22న మా బృందం కర్నూలుకు వెళ్లిందని సిబిఐ పేర్కొంది. అవినాష్ అనుచరులను చూసి శాంతిభద్రతల సమస్య రావచ్చని అనిపించిందదని సిబిఐ కోర్టుకు తెలిపింది. జూన్ 30లోగా వివేకా హత్య కేసు దర్యాప్తు పూర్తి చేయాలని... దర్యాప్తు పూర్తి చేయాల్సి ఉన్నందున అవినాష్‌కు బెయిల్ ఇవ్వవద్దని కోరింది. మరోవైపు అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటీషన్‌పై తెలంగాణ హైకోర్టు ఏం చెప్పనుందో శనివారం తేలే అవకాశం ఉంది.

# అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లు షురూ..

## ఇవిఎంల పరిశీలన ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** ఎన్నికల సంఘం తెలంగాణలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దిశగా కార్యాచరణ ప్రారంభించింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈవీఎంల పరిశీలన ప్రారంభమైంది. ఉన్నతాధికారుల నుంచి క్షేత్ర స్థాయి సిబ్బంది వరకు శిక్షణకు షెడ్యూల్‌ను నిర్దేశించుకుంది. ఈ మేరకు శుక్రవారంనాడు తొలిదశ ఈవీఎంలను చెకింగ్ వర్క్‌షాప్‌ను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ప్రారంభించారు. 33 జిల్లాకు చెందిన జిల్లా ఎన్నికల అధికారులు,.డిప్యూటీ ఎన్నికల అధికారులకు ఈవీఎంల తొలిదశ పరిశీలన శిక్షణా సదస్సు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల ఆధ్వరంలో జరిగిన శిక్షణా శిబిరంలో ఈవీఎంల నోడల్ అధికారులు పాల్గన్నారు. త్రిపుర,ఏపీ, అండమాన్, డామన్,డయ్యు, దాద్రానగర్ హవేలీలకు చెందిన అధికారులతో ఈసీఐఎల్ ఇంజనీర్లు ఈ సదస్సులో పాల్గొన్నారు. తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 4న విడుదల చేసేందుకు ఈసీ సన్నాహాలు చేస్తోంది.

# ఒక్క నీటిపారుదల ప్రాజెక్టుకయినా జాతీయ హోదా ఇవ్వాలి

## ● కేంద్రానికి మంత్రి కెటిఆర్ విజ్ఞప్తి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** తెలంగాణలో ఒక్క నీటిపారుదల ప్రాజెక్టుకు అయినా జాతీయ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర ఐటీ,. పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ట్వీట్ చేశారు. ఒకప్పుడు ఎండిపోయిన ప్రాంతంగా ఉన్న తెలంగాణ నేడు భారతదేశపు ధాన్యాగారంగా మారుతోందని,దేశాభివృద్ధికి దోహదపడే రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని కెటిఆర్ కోరారు. దీని కోసం కనీసం ఒక్క నీటిపారుదల ప్రాజెక్టుకు అయినా జాతీయ హోదా ఇవ్వాలని శుక్రవారం ట్విట్టర్ ద్వారా విజ్ఞప్తి చేశారు. గతంలోనూ జాతీయ హోదా గురించి కేంద్రాన్ని అడిగామని, అయితే ఇంత వరకు స్పందించలేదని,మరోసారి అడుగుతున్నామని తెలిపారు. తెలంగాణ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఏదైన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని మొదటి నుంచి కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది. దేశంలో అత్యధికంగా జాతీయ ప్రాజెక్టు ఉత్తరాది రాష్ట్రాల్లోనే ఉండగా, రాష్ట్ర విభజన అనంతరం ఏపీలోని పోలవరానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదాను ఇచ్చింది. కాళేశ్వరానికి జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక డిమాండ్లను చేస్తున్న వేళ... కర్ణాటకలోని అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా కేంద్రం ఇచ్చింది. ఈ ఏడాది లోకసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.5,300 కోట్లు కేటాయించింది.

# కేంద్రం నిర్వహించే సమావేశాలకు కెసిఆర్ హాజరుకాకపోవడం బాధ్యతారాహిత్యమే: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** పార్లమెంట్ నూతన భవనం ప్రారంభోత్సవంపై ప్రతిపక్షాలు అవనసర రాద్ధాంతం చేస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రతినిధులు రాకపోతే పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం ఆగిపోతుందా? అని ప్రశ్నించారు. కేంద్రం నిర్వహించే సమావేశాలకు కెసిఆర్ హాజరు కాకపోవటం బాధ్యతా రాహిత్యమే అవుతుందని దుయ్యబట్టారు. బిఆర్ అంబేద్కర్ సచివాలయం ప్రారంభోత్సవానికి గవర్నర్‌ను ఎందుకు ఆహ్వానించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్‌తో నీతులు చెప్పించుకునే పరిస్థితుల్లో బిజెపి లేదని ఆయన వ్యాఖ్యానించారు. నీతి అయోగ్ సమావేశానికి కూడా బిఆర్ఎస్ దూరంగా ఉండటం దుర్మార్గపు చర్య అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. సిఎం కెసిఆర్ వైఖరి కారణంగా పోరాడి సాధించుకున్న తెలంగాణ నష్టపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి అధికారిక కార్యక్రమాలకు సిఎం రాకపోవడం సిగ్గుచేటన్నారు. కెసిఆర్‌కు మహారాష్ట్ర వెళ్లేందుకు తీరిక ఉంది కానీ, అంబేద్కర్,జగ్జీవన్‌రామ్ జయంతికి పూలమాలలు వేయటానికి తీరిక లేదని విమర్శించారు. కేంద్రంతో ఘర్షణాత్మకమైన వైఖరితో రాష్ట్రం నష్టపోతోందని... అవకాశం ఉన్న చోట తెలంగాణ గొంతు వినిపించటంలో కెసిఆర్ విఫలమయ్యారని దుయ్యబట్టారు. ప్రభుత్వాల మధ్యలో ఘర్షణాత్మకవమైన వైఖరి తెలంగాణకు నష్టం చేకూరుస్తోందన్నారు. జూన్ 3,4 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే జాబన మేళాకు భారీగా హాజరుకావాలని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి నిరుద్యోగులకు సూచించారు.

# హత్యకేసులో ఆరుగురు ముద్దాయిల అరెస్టు, రిమాండ్

## వాడిన ఆయుధాలు, వాహనాలు స్వాధీనం



హత్యకేసులో నిందితుల అరెస్టును మీడియాకు చూపుతున్న డిఎస్పీ, సిఐ, ఎస్ఐలు

**శ్రీకాళహస్తి, మే 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా వరదయ్యపాళెంలో గత ఏడాది జూలై 26వ తేదీన జరిగిన విశ్రాంత అసిస్టెంట్‌లైన్‌మెన్ హత్యకేసుకు సంబందించి బుచ్చినాయుడుకండ్రిగ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు డిఎస్పీ వి.భీమారావు ఆధ్వర్యంలో పాత్రికే యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా హత్యకు సంబందించి వివరాలను వెల్లడిస్తూ కృష్ణాజిల్లా గుడివాడ గ్రామానికి చెందిన బోలపాటి వెంకటేశ్వర్లు విద్యుత్ శాఖలో అసిస్టెంట్‌లైన్‌మెన్‌గా పనిచేసి పదవీవిరమణ పొందిన అనంతరం వరదయ్యపాళెంకు చేరుకున్నారు. విద్యుత్‌శాఖలో అసిస్టెంట్ లైన్‌మ్యాన్‌గా పదవీవిరమణ చెందిన బోలపాటి వెంకటేశ్వర్లు(63) మిస్సింగ్‌పై ఆయన సోదరుడు బోలపాటి.ఆజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అయితే ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు బుచ్చినాయుడుకండ్రిగ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యన్.విక్రమ్‌ను దర్యాప్తుకి ఆదేశించడంతో ఈకేసులో తొట్టంబేడు పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసుగా నమోదు చేసి కేసు దర్యాప్తుని వివిధ కోణాల్లో పరిశీలించి ఈకేసులో అనుమానితులు మరియు అతని అనుచరులపై ప్రత్యేక నిఘా ఉంచగా ఈనెల 24వతేదీన శ్రీకాళహస్తి-పిచ్చాటూరు రోడ్డులోని చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ క్రాస్‌లో ఉన్న నలుగురుని అదుపులోకి తీసుకుని విచారించారు. అదుపులోకి తీసుకున్న వారు చెప్పిన వివరాల మేరకు తొట్టంబేడు తహశీల్దార్ సుధీర్‌రెడ్డి,శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో వైద్యుల బృందం, అటవీశాఖ సిబ్బంది మరియు నలుగురు ముద్దాయిల సమక్షంలో ఈకేసులో ప్రధాన ముద్దాయి విజయయకుమార్ అలియాస్ విక్కీ మరియు అతని అనుచరులు మృతుడు వెంకటేశ్వర్లు(61)ను గుప్త నిధులు ఉన్నాయని చెప్పి నమ్మించి తొట్టంబేడు మండలం బోనుపల్లి రెవెన్యూ పరిధిలోని రిజర్వు ఫారెస్టుకు రాత్రి 11గంటలకు తీసుకువచ్చి గుప్త నిధులకోసం అక్కడికి వెళ్ళి అందరు ఉన్న సమయంలో వెంకటేశ్వర్లును చంపి ఆతని శరీరభాగాలు వేరు వేరుగా పూడ్చిపెట్టారు.

తిరిగి పలుమార్లు వెంకటేశ్వర్లు శరీరభాగాలను పూడ్చిపెట్టిన ప్రదేశాలకు చేరుకుని వాటిని బయటకుతీసి ఆధారాలను చెరిపివేసిన ప్రదే శంలో అధికారులు బృందం మృతదేహం మరియు ఇతర భాగాలు పూడ్చిన ప్రదేశాన్ని వెలికి తీయగా అక్కడ దానికి తారుమారు చేసి, సాక్ష్యాన్ని అక్కడ లేకుండా చేసి తెలుగుగంగ కాలువలో పడేసినట్లు వివరించారు. ఈమేరకు మండల తహశీల్దార్ అక్కడ దొరికిన వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. దీంతో ఈనెల 25న ఉదయం రాబడిన సమాచారం మేరకు వరదయ్యపాళెం బజారువీధికి చెందిన పసుపులేటి విజయకుమార్ అలియాస్ విక్కీ(35), వరదయ్యపాళెం అంబూరు యానాది సెంటర్‌కు చెందిన తుపాకుల చిన్నపుట్ట య్య(35)అలియాస్ పుట్టయ్య, వరదయ్యపాళెం మండలం చావలి లింగమనా యుడుపల్లి గ్రామంకు చెందిన పోలూరు మహేష్ అలియాస్ పాండా(35)లతో పాటు వరదయ్యపాళెం మండలం చెంగాలమ్మ గుడి సమీపంలోని బిసి కాలనీకి చెందిన కాసుల లోకేష్(21)లను అదుపులోకి తీసుకున్నారు.

వీరితో పాటు ఈనెల 25వతేదీన కొత్తకండ్రిగ గ్రామం ఉన్న నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం మండలం రామకృష్ణనగర్, ప్రస్తుతం వరదయ్యపాళెంలో నివాసం ఉంటున్న పసుపులేటి దుర్గాప్రసాద్ అలియాస్ ఠాగూర్(21), వరదయ్యపాళెం మండలం చావాలి లింగమనాయుడుపల్లి ఎస్టీ కాలనీకి చెందిన తుపాకుల చెల్లయ్య అలియాస్ ప్రకాష్(23)లను అదుపులోకి తీసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ఈకేసులో ముద్దాయిలను రిమాండ్ తర్వాత పూర్తిస్థాయిలో విచారించి మిగిలిన ఇద్దరి పాత్ర ఏమేరకు ఉందోవిచారణ చేపడుతామని డిఎస్పీ వివరించారు. ఈకేసును చేధించడంలో ప్రధానంగా ఉన్న బుచ్చినాయుడుకండ్రి సిఐ విక్రమ్, సత్యవేడు సిఐ శివ కుమార్,ఎస్ఐ నాగార్జున, తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర, బిఎన్‌కండ్రిగ ఎస్ఐ మంజునాధరెడ్డి, మరియు సిబ్బందిని అభినందించారు.

# కాంగ్రెస్‌లో అంతా కట్టప్పలే.. పాలమూరు పాపం వారిదే

## ఆ పార్టీ నేతల విమర్శలపై మంత్రి నిరంజన్‌రెడ్డి కౌంటర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** కాంగ్రెస్ పార్టీ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడటం మానేసి... తమ పాలనలో పాలమూరు జిల్లాలో జరిగిన అన్యాయానికి అక్కడి ప్రజలకు క్షమాపనలు చెప్పాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. జడ్చర్ల బహిరంగ సభలో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన విమర్శలపై మంత్రి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాల కాంగ్రెస్ పాలన పాపమే... పాలమూరు వలసలు,అకలి చావులు,ఆత్మహత్యలు అని ఆక్షేపించారు. మరి ఇప్పుడు ఆ పార్టీ నేతలు ఏ ముఖం పెట్టుకొని అక్కడి ప్రజలను ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు.


నాలుగున్నరేళ్ల కెసిఆర్ అభివృద్ధి పరమైన పాలనను చూసి 2018లో ఉమ్మడి పాలమూరు ప్రజలు 14 స్థానాలకు 13 స్థానాలు కట్టబెట్టారని మంత్రి గుర్తు చేశారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీకి ఈ జిల్లాలో స్థానం లేదని అన్నారు. మరో ఆరు నెలల్లో వచ్చే ఎన్నికల్లోనూ తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. కర్ణాటక ఫలితాలను చూసి కాంగ్రెస్ నేతలు పగటి కలలు కంటున్నారని... ఆ రాష్ట్రంలో ప్రత్యామ్నాయం లేకే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించారని చెప్పారు.

# సిబిఐ జగన్ పేరు ప్రస్తావించడం చిల్లర చేష్ట: సజ్జల రామకృష్ణారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** వివేకా హత్య కేసులో సిబిఐ... సిఎం జగన్ పేరు ప్రస్తావించడం దారుణమని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడుతూ సిబిఐవి చిల్లర చేష్టలంటూ అసహనం వ్యక్తం చేశారు. ‘ ఎంపీ అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటీషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో సడన్‌గా సిబిఐ సిఎం జగన్ పేరు ప్రస్తావించడం చిల్లర చేష్టగా అనిపిస్తోంది. సంచలనం చేయడానికి చేసిన ప్రయత్నంగా ఇది కనిపిస్తోంది. సిబిఐ లాంటి సంస్థ ఎందుకు సంచలనం చేయాలనుకుంటుందో వివరణ ఇవ్వాలి. దీని వెనుక ఉన్న కుట్రకోణంపై విచారణ చేయాలి. అవినాష్‌రెడ్డిని ఎలాగైనా అరెస్ట్ చేయాలని టార్గెట్‌గా పెట్టుకుని విచారణ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారు’ అని సజ్జల ఆరోపించారు.

# పంచాయతీ కార్యాలయంలో జింక భద్రం

**చిన్నశంకరంపేట, మే 26, ప్రభాతవార్త:** కుక్కలు జింకపై దాడి చేస్తుండగా చిన్నశంకరంపేట మండలం కామారం గ్రామానికి చెందిన ధశి శుక్రవారం అర్ధరాత్రి దానిని కాపాడి గ్రామ పంచాయతీ భవనంలో భద్రపరిచాడు. అటవీ శాఖ అధికారి సయ్యద్ అజాం హుస్సేన్‌కు సమాచారం అందించాడు. జింకకు స్వల్ప గాయాలు అవ్వగా ప్రతమ చికిత్స అందించినట్లు అతను తెలిపాడు.



కామారం గ్రామ పంచాయతీలో భద్రంగా ఉన్న జింక

# రైతు గుండెకు ‘నకిలీ’ పోటు..

≫ ఉంచారు. ఈ సమాచారం తెలిసిన టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఈ రెండు మండలాల్లో దాడులు చేసి 23 క్వింటాళ్లకు పైగా నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు 2 కోట్ల రూపాయల మేర ఉంటుందని అంచనా. దేశంలోనే పత్తి విత్తనాల ఉత్పత్తికి ప్రసిద్ది చెందిన గద్వాల జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున నకిలీ విత్తనాలు దొరకడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇంత పెద్ద మొత్తంలో నకిలీ విత్తనాలు దొరకడం పలు అనుమానాలకు దారితీస్తోంది. దేశంలోనే నడిగడ్డ సీడ్ పత్తికి పేరుగాంచింది. రైతులు ఎక్కువగా సీడ్ పత్తినే ప్రధాన పంటగా సాగు చేస్తున్నారు. సుమారు 50 వేల ఎకరాలలో సీడ్ పత్తి సాగవుతుంది. రైతులు పండించిన సీడ్ పత్తి ఆర్గనైజర్ ద్వారా వివిధ కంపెనీలకు తరలిస్తుంటారు. అక్కడ జిన్నింగ్ చేసి దూదిని, విత్తనాలు వేరుచేస్తారు. డిలీంటింగ్ ప్రక్రియలో భాగంగా విత్తనాలు శుద్ధిచేస్తారు. శుద్ధిచేసిన విత్తనాలను తిరిగి పాకెట్లలో ప్యాక్‌చేసి తిరిగి మార్కెట్‌లో విక్రయిస్తారు. కాని డిలీంటింగ్ చేసిన విత్తనాలలో జీఓటి తక్కువగా ఉన్న విత్తనాలను క్రష్ చేస్తారు. జోగులాంబ గద్వాల జిల్లా పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని డిలీంటింగ్ ప్రక్రియను నిలిపివేశారు. ఆయా కంపెనీలు డిలీంటింగ్ ప్రక్రియను ఇతర రాష్ట్రాలలో కొనసాగించి జిఓటి తక్కువగా ఉన్న విత్తనాలు ఫెయిల్ కింద పరిగణిస్తున్నారు. ఫెయిల్ అయిన విత్తనాలు ఇతర రాష్ట్రాలనుంచి గద్వాల జిల్లాలోకి రవాణా చేయడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫెయిల్ అయిన విత్తనాలు మార్కెట్‌లో విక్రయించడంతో రైతులు వేసిన పంటకు దిగుబడి రాక అప్పుల బారిన పడి ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలున్నాయి. వీటిని అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం నకిలీ విత్తనాలను అమ్మేవారిపై నిఘా ఉంచి కేసులు నమోదు చేస్తుంది. నకిలీ విత్తనాల వల్ల రైతులు మోసపోకుండా టాస్క్‌ఫోర్స్, వ్యవసాయ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులను చైతన్యం చేస్తున్నారు. అయినా ఎక్కడో ఒకచోట నకిలీ విత్తనాల వల్ల రైతులు మోసపోతున్నారు. జిఓటి తక్కువగా ఉన్న పత్తి విత్తనాలు మార్కెట్‌లో విక్రయించరాదని నిబంధన ఉంది. ఫెయిల్ అయిన విత్తనాలు క్రష్ చేసి రైతులకు ఇవ్వాల్సి వస్తుంది. మరీ ఓ ప్రముఖ కంపెనీ వారు ఫెయిల్ అయిన పత్తి విత్తనాలను క్రష్ చేయకుండా రైతులకు ఎందుకిచ్చారు. రైతులు పండించిన సీడ్‌లో ఏఏ లాట్ ఫెయిల్ అయిందో పూర్తి వివరాలు ఆయా శాఖల అధికారులకు జాబితా ఇచ్చినప్పుడు ఫెయిల్ అయిన విత్తనాలను ఎందుకు క్రష్ చేసి ఇవ్వలేదని అనుమానం కూడా ఉంది. కావేరి సీడ్ కంపెనీకి చెందిన విత్తనాలు 33.54 క్వింటాళ్ల పత్తి విత్తనాలు, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, అధికారుల సమాచారం ద్వారా పోలీస్ సహకారంతో పట్టుకున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు.

ఈ నకిలీ విత్తనాలను పట్టుకునేందుకు వికారాబాద్ జిల్లా టాస్క్‌ఫోర్సు పోలీసులు గట్టి నిఘా ఉంచారు. ఇందులో భాగంగానే శుక్రవారం స్థానిక పోలీసులు, టాస్క్‌ఫోర్సు పోలీసులు తనిఖీలు నిర్వహించి 10 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా బాపట్లకు చెందిన జాగర్లపూడి శ్రీనివాస్‌రావు నకిలీ పత్తి విత్తనాలు విక్రయించేందుకు వికారాబాద్ ఎన్నెపల్లి చౌరస్తాలో అనుమానాస్పధంగా తిరుగుతున్నాడు. ఇది గమనించిన పట్టణ సీఐ టంగుటూరు శ్రీను, టాస్క్‌ఫోర్సు సీఐ వెంకటేశంలు నింధితుడు శ్రీనివాస్‌రావును తనిఖీ చేయగా, అతని వద్ద పెద్ద ఎత్తున నకిలీ పత్తి విత్తనాలు లభించాయి. నింధితుడు శ్రీనివాస్‌రావును అదుపులోకి తీసుకుని విచారించగా, కర్ణాటక రాష్ట్రం ముదెపల్లి మండలం వీర్లపల్లి గ్రామంలో గత రెండు నెలల క్రితం ఓ అద్దె ఇల్లు తీసుకుని నకిలీ విత్తనాలను దాచి ఉంచినట్లు నిందితుడు తెలిపాడు. విషయం తెలుసుకున్న పోలీసులు కర్ణాటకలోని వీర్లపల్లి గ్రామానికి చేరుకుని అక్కడ దాచి ఉంచిన 9.75 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను తీసుకువచ్చారు. మొత్తం 10 క్వింటాళ్ల పత్తి విత్తనాలు నింధితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. వీటి విలువ సుమారు రూ.13 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రకాశం జిల్లా వెటపాలెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు గత రెండు రోజుల క్రితం మోమిన్‌పేట పోలీసులకు నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తూ పట్టుబడ్డాడు. నిందితుడి వద్ద నుంచి క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. వీటి విలువ సుమారు రూ.1.30 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న శ్రీనివాస్‌రావు, వెంకటేశ్వర్లులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహారించిన పట్టణ సీఐ టంగుటూరు శ్రీను, టాస్క్‌ఫోర్సు సీఐ వెంకటేశంలను ఎస్పీ అభినంధించారు. ఈ సమావేశంలో వికారాబాద్ డీఎస్పీ సత్యనారాయణ, టాస్క్‌ఫోర్సు సిబ్బంది పాల్గొన్నారు. ఆర్గనైజర్ ద్వారా రైతుకు పోయిన పత్తి విత్తనాలను రిటర్న్ తీసుకుని కంపెనీ నుంచి వచ్చిన వీటిపై తదుపరి చట్టపరంగా చర్య తీసుకుంటామని చెప్పారు..

అదేవిధంగా హైదరాబాద్‌లోనూ నకిలీ పత్తి విత్తనాల ముఠాను పట్టుకున్నారు. అంతరాష్ట్ర నకిలీ విత్తనాలను తయారు చేస్తున్న నిందితులను పట్టుపడ్డారు. బోలేరో వాహనంలో ఈ నకిలీ విత్తనాలను ఏడుగురు తరలిస్తుండగా 85 లక్షల రూపాయల విలువైన 2.65 టన్నుల పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. బాచుపల్లి, బాలానగర్, షాబాద్ ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు సరఫరా చేస్తుండగా వీరు పట్టుబడ్డారు. బిజి-3 విత్తనాలను కేంద్రంతో పాటు, తెలంగాణలోనూ బ్యాన్ చేశారు. వాటినే వీరు సరఫరా చేస్తున్నారు. బ్రాండెడ్ సీడ్ పౌచ్‌లను తయారు చేసి అందులో ఈ విత్తనాలను ప్యాక్ చేసి డీలర్లు, రైతులకు అమ్ముతున్నట్లు గుర్తించారు.

# ఐఐఎఫ్‌ఏ అత్యున్నత పురస్కారం



గ్రాండ్ ఇంటర్నేషనల్ ఇండియన్‌ఫిల్మ్ అకాడమీ (ఐఐఎఫ్‌ఏ అవార్డులు)కు రంగం సిద్ధమైంది... ఈ మెగా మూవీ వేడుక 23వ ఎడిషన్ మే 26,27 తేదీల్లో అబుదాబి లోని యాస్ ఐలాండ్‌లోని ఎతిహాద్ ఎరీనాలో గ్రాండ్ లెవల్లో స్టార్ట్ కాబోతోంది. హిందీ సినిమా స్టార్లు అభిషేక్ బచ్చన్, విక్కీ కౌశల్ ఈఏడాది ఈవెంట్‌కు హోస్ట్‌లుగా వ్యవహరిస్తున్నారు.. అబుదాబిలో తెల్లవారుజామున జరిగిన కర్టెన్ రైజర్ ప్రెస్‌మీట్‌లో,ఐఐఎఫ్‌ఏ మేనేజ్‌మెంట్‌తో పాటు అడ్వైజరీ బోర్డు సభ్యులు, దిగ్గజ నటుడు, దర్శకుడు కమల్ హాసన్‌కు భారతీయ సినిమాలో ఐఐఎఫ్‌ఏ అత్యుత్తమ విజయ పురస్కారం అంద జేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసింది.. 2023 ఏడాది తమిళ, భారతీయ సినిమాలస్థాయిని మరింతగా పెంచటంలో కమల్‌హాసన్ చేసిన కృషికి ఈ అవార్డును అందజేస్తున్నారు.. ప్రస్తుతం కమల్‌హాసన్ , శంకర్ గ్రాండ్ లెవల్లో తెరకెక్కి స్తున్న భార తీయుడు-2లో నటిస్తున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే అందరిలో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే.

# సిద్ధార్థ్ 'టక్కర్' నుంచి సాంగ్ రిలీజ్


చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో 'టక్కర్' సినిమాలో సరికొత్తగా అలరించనున్నారు.. ఈచిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ , పాషన్ స్టూడియోస్‌తోకలిసి టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఈసినిమాలో దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ ఏడాది



జూన్ 9న ఈచిత్రం తెలుగు, తమిళ, భాషల్లో భారీస్థాయిలో విడుదలకానుంది.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం నుంచి ఊపిరే.. అంటూ సాగే మూడవ పాటను విడుదలచేశారు.. ఈచిత్రానికి నివాస్ కె.ప్రసన్న సంగీతం అందిస్తున్నారు.. కథానాయికగా హీరోకి ఉన్న ప్రేమను తెలిపేలా ఎంతో అందంగా ఈపాట ఉంది.. అద్భుతమైన సాహిత్యం ఆకట్టుకుంది.. హీరో, హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది.. రొమాంటిక్ యాక్షన్ రైడ్‌ప్రేక్షకులను ఆకట్టుకుని ఘన విజయం సాదిస్తుందని మేకర్స్ నమ్మకంగా తెలిపారు..

# పర్ఫెక్ట్ స్పై థ్రిల్లర్ 'గ్రే'

అరవింద్ కృష్ణ, ఆలీ రెజా, ప్రతాప్ పోతన్, ఊర్వశీరాయ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'గ్రే'... రాజ్ మదిరాజు దర్శకత్వం వహించారు. అద్వితీయ మూవీస్ ప్రై.లి. పతాకంపై ప్రొడక్షన్ నెం1గా కిరణ్ కాళ్లకూరి నిర్మించారు. పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌కు ఎంపికైన ఈ మూవీ మే 26న ప్రేక్షకులముందుకు వచ్చింది. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, కొన్నేళ్ల క్రితం మనదేశంలో రెండేళ్ల వ్యవధిలో దాదాపు 12 మంది న్యూక్లియర్‌సైంటిస్టులు కనపడకుండా పోయారని, ఇలా గతంలో కూడ చాలా సార్లు జరిగిం



దన్నారు.. వీటన్నింటికికీ కారణం ఏంటంటే ఫారిన్ ఇంటెలిజెన్స్ ఏజన్సీస్ వారుచాలా జాగ్రత్తగా వలపన్ని చేసిన ఆపరేషన్స్ అందులోనుంచి పుట్టిన ఐడియానే గ్రే మూవీ అన్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత బ్లాక్ అండ్ వైట్‌లో వస్తున్నచిత్రమన్నారు. దానికోసం అన్ని అంశాలను రీసెర్చ్ చేయటం జరిగిందన్నారు. ప్రతి ఆలోచన వెనుక మన ఆలోచనలకు కూడ అందని కొన్ని వింతైన ఎక్స్‌ప్రెషన్స్ ఉంటాయని, అదే ఈ స్పై డ్రామా అన్నారు. ఈచిత్రాన్ని పీవీఆర్ పిక్చర్స్ రిలీజ్ చేయటం హ్యాపీగా ఉందన్నారు. కార్యక్రమంలో హీరో అరవింద్ కృష్ణ, నిర్మాత కిరణ్ కాళ్లకూరి తదితరులు మాట్లాడారు.

# 'ప్రియమైన ప్రియ' ట్రైలర్, ఆడియో

గోల్డెన్ గ్లోరి బ్యానర్‌పై అశోక్‌కుమార్ , లీషా ఎక్లెయిర్స్ హీరోహీరోయిన్లుగా ఎజే సుజిత్ దర్శకత్వం వహించిన చిత్రం ప్రియమైన ప్రియ.. ఎజె సుజిత్, ఎ బాబు నిర్మించిన ఈచిత్రం ట్రైలర్, ఆడియో రిలీజ్ వేడుకను ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. ప్రముఖ సంగీత దర్శకుడు దేవా కుమారుడుశ్రీకాంత్ దేవా ఈచిత్రానికి సంగీతం అందించారు.. ఆయనకు ఇది 100వ చిత్రంకావటం విశేషం.. తెలుగుఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బసిరెడ్డి, నిర్మాతల మండలి



అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, నిర్మాత ఎంఆర్ చౌదరి వడ్లపట్ల హాజరయ్యారు.. సిహెచ్ సీతారామ్ యాదవ్ నిర్మాణ నిర్వహణలో రూపొందిన ఈచిత్రాన్ని మన స్క్రీన్ మ్యాక్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ద్వారా థియేటర్లలో రిలీజ్ చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు. హీరో అశోక్ మాట్లాడుతూ, ఈచిత్రం ఒక మంచి సైకో థ్రిల్లర్ అన్నారు. ఇందులో తాను హీరోగా నటిస్తున్నానని తెలిపారు.. హీరోయిన్ లీషా మాట్లాడుతూ, ఈచిత్రాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నానని అన్నారు.



న్యూ ఫొటో షూట్ ఆదాశర్మ

# సూపర్‌స్టార్ మాటలతో మరింత ఉత్సాహం

లహరి ఫిల్మ్స్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్‌తో కలిసి చేసిన మరో ఆసక్తికరమన చిత్రం 'మేమ్ ఫేమస్'.. సుమంత్ ప్రభాస్ దర్శకత్వం వహించటంతోపాటు ప్రధానపాత్రలోనటించారు.. మణి ఏగుర్ల , మౌర్యచౌదరి, సార్య, సిరి రాసి నటించారు.. అనురాగ్‌రెడ్డి, చంద్రు మనోహరన్ నిర్మించారు. శుక్రవారం ఈచిత్రం విడుదలైంది.. నిర్మాత అనురాగ్‌రెడ్డి మాట్లాడుతూ, నా జీవితంలో చాలా మిరాకిల్స్



చూశానని, పరిశ్రమకి చదువుని పట్టుకొని వచ్చానన్నారు. ఈచిత్రంలో అందరూకొత్తవాళ్లు నటించారన్నారు.. అందరూ మీకు గుర్తుండిపోతారన్నారు. సూపర్‌స్టార్ మహేష్‌బాబుగారి స్ఫూర్తితోమంచి సినిమాను ప్రేక్షకుల వద్దకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. మాకు సపోర్ట్‌చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ అన్నారు. అందులో అందరూ కుర్రాళ్లుచేశారన్నారు.కార్యక్రమంలో సుమంత్ ప్రభాస్, శరత్‌చంద్ర, ,చంద్రు మనోహర్, సార్య, సిరి రాసి తదితరులు మాట్లాడారు.

# '2018' సక్సెస్ సెలబ్రేషన్స్

మలయాళం మూవీ '2018' కేరళలో మే5న విడుదలైంది.. విడుదలైన పదిరోజుల్లో వసూళ్లు వందకోట్లు దాటేశాయి.. నేటికి వసూళ్లు రూ.140 కోట్లకు చేరింది.. దేశవ్యాప్తంగా వసూళ్ల సంచలనం సృష్టిస్నుత్న 2018 ఇతర భాషల్లో విడుదలైంది.. తెలుగులో ప్రముఖ నిర్మాత బన్నీవాసు విడుదల చేశారు.. 2018లో కేరళను ముంచెత్తిన భీకర వరదల్ని, ఆ వరదల్లో బాధితులు ప్రాణాల కోసం వాళ్లు చేసిన పోరాటాన్ని ఆధారంగా చేసుకుని ఈచిత్రానిన రూపొందించారు.. దర్శకుడు జూడ్ అంథనీ జోసెఫ్ హృద్యమైన కథను తీసుకున్నారు.. ఎంగేజింగ్ స్క్రీన్‌ప్లేతోపాటు హార్ట్‌టచింగ్ సీన్స్, యాక్టర్స్ పెర్ఫామెన్స్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.. టోవినో థామస్ మరోసారిఈసినిమాలో తన పాత్రలో జీవించాడనే ప్రశంసలు వస్తున్నాయి.. ఈచిత్రం తెలుగులో సూపర్‌హిట్స్ కావటం కావటం వల్ల గీతా ఆర్ట్స్‌లో సక్సెస్‌మీట్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వంశీ, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యాన్స్‌కు తీపి కబురు!

సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఓమూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తిచేసుకుంది. జూన్ నుంచితదుపరి షెడ్యూల్ షూటిం గ్ స్టార్ట్ అవుతుందని తెలిసిది. పల్నాడు బ్యాక్‌డ్రాప్ లో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాస్ టచ్‌లో కథ ఉంటుందని తెలిసింది.. ఈ సినిమాకు సంబంధించి టైటిల్‌ను మే 31న రిలీజ్ చేస్తారని ప్రచారం జరుగు తున్న విషయం విదితమే.కాగా సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా టైటిల్‌ను ఆవిష్కరిస్తారని అంటున్నారు. దీనిపై యూనిట్‌క్లారిటీ ఇచ్చిది.. ఒకపోస్టర్ వేసి మరీ టైటిల్‌ను రివీల్ చేయబోతున్నట్టు ప్రకటించింది.. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ ట్విట్టర్ ద్వారా టైటిల్ రివీల్ గురించి అప్‌డేట్ ఇచ్చారు.. మే 31న డైరెక్టుగా బిగ్‌స్క్రీన్‌పై టైటిల్‌ను రివీల్ చేయబోతున్నట్టు ప్రకటించారు.. ఈ చిత్రంలో పూజాహెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు..బాలీవుడ్ సీనియర్ స్టార్ భామ కాజోల్ కీలకపాత్రలోకన్పించనున్నారని టాక్ విన్పిస్తోంది.. పాన్‌ఇండియా స్థాయిలో సూపర్‌స్టార్ మహేష్ నుంచి రాబోతున్న తొలిచిత్రం ఇదే కావటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి.



# చాలా హ్యాపీగా ఉంది: కీర్తిసురేష్

కీర్తి సురేష్.. తెలుగు చిత్ర పరిశ్రమలోస్టార్ నటిగా మంచి సక్సెస్‌లతో రాణిస్తోంది.. ఇటీవల నానితో కలిసి 'దసరా' చిత్రంలో అలరిం చిన సంగతి తెలిసిందే..ఇపుడతామె పలు ప్రాజెక్టు లతో బిజీగాఉంది.. తాజాగా ఆమె సోదరి రేవతి సురేష్ దర్శకురాలిగా ఎంట్రీ ఇవ్వబోతున్నారు.. తన సోదరి దర్శకత్వం వహిస్తున్న థాంక్యూ షార్ట్‌ఫిల్మ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కీర్తి సురేష్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేసింది.. ఈ స్వీట్ షార్ట్‌ఫిల్మ్ థాంక్యూ కి నా సోదరి దర్శకురాలిగా ఎట్టకేలకు అరంగేట్రం చేయటం చాలా సంతో షంగా ఉందని పేర్కొంది.. రేవతి నీకు చాలా లవ్ మరియు హగ్స్ పంపుతున్నాను అంటూ.. ఆమె పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోది.. ఈ షార్ట్‌ఫిల్మ్ విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నారు.



# 'నేను స్టూడెంట్ సార్' సెన్సార్ కంప్లీట్

యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ తాజా చిత్రం నేను స్టూడెంట్ సార్.. ఈ చిత్రానికి రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు.. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్స్ పై నాంది సతీష్ వర్మ నిర్మించారు.. యాక్షన్ థ్రిలర్‌గా తెరకెక్కింది.. జూన్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రస్తుతం ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. తాజాగా ఈచిత్రం సెన్సార్ కంప్లీట్ చేసుకుంది.. సెన్సార్ బోరుడ యూబైఎ సర్టిఫికెట్ అందించింది.. ఈచిత్రంలో గణేష్‌కు జోడీగా అవంతిక దస్సాని నటించింది.. సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..





# 'ది కేరళ స్టోరీ' రికార్డుల వర్షం!

చిన్నచిత్రంగా 'ది కేరళ స్టోరీ' థియే టర్లలో విడుదలై సంచనల విజయం నమోదు చేసింది. కంటెంట్ బాగుంటే, ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తారని మరోసారి ఈచిత్రం నిరూపిం చింది.. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద సూపం 'స్ట్రాంగ్‌గా కొనసాగుతోంది.. ఈ చిత్రం తాజాగా మరో రూ. 3.10 కోట్ల వసూళ్లను రాబట్టింది.. దీంతో ఈసినిమా ఇప్పటి వరకు 213.47 కోట్ల వసూళ్లకు చేరుకుంది.. ఫిమేల్ లీడ్‌తో ఈ తరహా సినిమా వసూళ్లు రాబట్టటం పట్ల యూనిట్ సంతోషం వ్యక్తంచేసింది.. ఈ తరహా చిత్రం 200 కోట్ల క్లబ్‌లోకి చేరటం ఇదే తొలిసారి.. లాంగ్‌రన్‌లో ఈచిత్రం మరింత వసూళ్లను రాబట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.. సుదిప్తో సేన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రంలో ప్రముఖ హీరో యిన్ ఆదాశర్మ, సిద్ధి ఇర్నానీ కీలకపాత్రల్లో నటించారు.



# సోషల్ మీడియాలో కల్లోలం!

'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి కూతురు జాన్వీకపూర్ ఇండస్ట్రీలో సొంతగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆరాటపడుతుందనే సంగతి తెలిసిందే.. నటిగా తనను తాను ప్రూవ్ చేసుకునే క్యారెక్టర్లను మాత్రమే ఎంచుకుంటూ కెరీర్‌లో దూసుకెళ్తోంది.. సినిమాలో ఒకింత మామూలుగా కన్పించే ఈ అందాల భామ సోషల్ మీడియాలో మాత్రం మరోస్థాయిలో కల్లోలం సృష్టిస్తూనే ఉంటోంది.. ఫ్యాన్స్‌కు దగ్గరయ్యేలా ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది.. తన ఫొటోలను షేర్ చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లోనే జాన్వీకి 21.5 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు.. అందుకే వారిని మెప్పించేలా ఎపుడూ కొత్తకొత్త ఫొటోలు షేర్ చేస్తూనే ఉంది. తాజాగా సాగర కన్య మాదిరి మెరిసిన అందంతోమరో బోల్డ్ ఫొటోతోకనువిందు చేసింది.. కెరీర్ పరంగా చూస్తే జాన్వీ త్వరలో తెలుగులోకి ఎంట్రీ ఇవ్వబోతోంది.. ఎన్టీఆర్ సరసన ఆయన 30వ చిత్రం 'దేవర'లో నటిస్తోంది.. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు.


# మానసిక చికిత్సకు తోడ్పడే ముగ్గు



ఆమె ఓ డిజైనర్.. కెరియర్‌లో దూసుకెలుతున్నారు. అలాంటిది ఓ ప్రమాదం వల్ల మెదడుకీ చేతికీ అనుసందానం తప్పింది. చేస్తున్న పనేంటో.. తన స్నేహితులెవరో మర్చి పోయారు. అలాంటి ఆమె జీవితాన్ని ముగ్గు తిరిగి గాడిలో పెట్టింది. ఆ స్ఫూర్తితో దాన్ని మరెందరికో పనికొచ్చేలా చేస్తున్నారావిడ. అదెలాగో తెలుసుకోవాలంటే భార్గవిమణిని కలుసుకోవాలి.


భార్గవి.. ఇంటీరియర్ డిజైనింగ్ చదివారు. సింగపూర్, దుబాయ్‌ల్లోడిజైన్ సంస్థలు నెలకొల్పారు. దేశానికి తిరిగొచ్చి 2011లో చెన్నైలో 'ఎడ్జ్ డిజైన్ హౌజ్ (తర్వాత భార్గవి మణి అండ్ కన్సల్టెన్సీగా మార్చారు) ప్రారంభించారు. కమ్యూనికేషన్ డిజైన్, ఫొటోగ్రఫీ, యానిమేషన్.. ఇలా వివిధ అంశాల్లో సేవలందిస్తుందీ సంస్థ. కెరియర్ పరంగా రాణిస్తూ గుర్తింపూ సంపాదించరుకున్నారు. 2018లో ప్రమాదంలో పదేళ్ల జ్ఞాపకాలు మర్చిపోయారామె. చుట్టూ ఉన్నవాళ్లు, కెరియర్.. అన్నీ మర్చిపోయారు. మెదడుకీ, చేతికి అనుసంధానం తప్పి.. చేత్తో తినడం, నీళ్ల గ్లాసు పట్టుకోవడమూ కష్టమయ్యేది. తన జీవితమేంటో తనకే తెలియని స్థితిలో పడిపోయారామె. అప్పుడు వాళ్లమ్మ సలహా ఆమె జీవితాన్ని నిలబెట్టింది.

'మాది చెన్నై. చిన్నప్పుడు రోజూ తెల్లవారుజామున లేచి కోలమ్ (ముగ్గు) వేసేదాన్ని. అదో సరదా జ్ఞాపకం. తరువాత చదువు, కెరియర్‌లో పడి మానేశా. అమ్మ 'కోలమ్ ప్రయత్నించి చూడు కనీసం ఓ వ్యాపకంగా అయినా పనికొస్తాందన్న సలహానిచ్చింది. మార్కెట్‌లో చాలా వెదికా ఏవైనా పుస్తకాలు కనిపిస్తాయేమోనని. అవేవీ నేర్చుకోవడానికీ, ప్రయత్నించడానికీ వీలుగా అనిపించలేదు. దీంతో అమ్మ సాయంతో మొదలుపెట్టా. ఒక్క గీత గీయడానికే రోజులు పట్టింది. అయినా పట్టు వదలకుండా ప్రయత్నించా. వారం రోజుల్లోనే చేతికి, కంటికీ సమన్వయం ప్రారంభమైంది. ఆ ఉత్సాహంతో రోజూ కొన్ని గంటలు ముగ్గు వేయడానికే కేటాయించేదాన్ని. ఇంటి ముందూ రోజుకో రకం వేయడం ప్రారంభించా. బాగున్న రోజు పాల అబ్బాయి నుంచి ఇంటి ముందు వాళ్లవరకు అందరూ వచ్చి చెప్పేవారు. క్రమంగా జ్ఞాపకాలూ తిరిగిరావడం ప్రారంభించాయి. ఒక్కొక్కరూ గుర్తుకు రావడం మొదలైంది. నాకెంతో ఇష్టమైన కెమెరానీ, నా కెరియర్‌నీ మర్చిపోయా కొన్ని రోజులపాటు ఎవరినీ గుర్తించలేక గదికే పరిమితమయ్యా. తర్వాత అవన్నీ గుర్తొచ్చినప్పుడు ఆనందాన్ని మాటల్లో చెప్పలేను అంటారామె. కోలమ్ (ముగ్గు) మానసిక చికిత్సకీ తోడ్పడుతోంది అని గుర్తించాక దాన్ని అందరికీ చేరువచేయాలనుకున్నారామె.



ఇన్‌స్టా, యూట్యూబ్ మాత్రమే కాదు. 'కోలమ్ పోడు' పేరుతో వెబ్‌సైట్‌నీ ప్రారంభించారు. ఇన్‌స్టాగ్రామ్‌ని దాదాపు లక్షన్నర మంది అనుసరిస్తున్నారు. చుక్కల నుంచి మొత్తం గీయడం వరకూ నేర్చుకునేలా వాటిని తీర్చిదిద్దారు. 'ముగ్గు ఫోకస్‌ను పెంచుతుంది. సృజనాత్మకతతోపాటు సమస్యా పరిష్కార నైపుణ్యాలనూ మెరుగుపరుస్తుంది. నలుగురినీ ఒక చోటికి చేర్చగలదు అనే ఆవిడ తన ఆనెళ్ల ద్వారా వేలమంది పిల్లలు, పెద్దవాళ్లకు సాయపడుతున్నారు కూడా. సంప్రదాయ కళను సులువుగా నేర్చుకోగలుగుతున్నాం. మీ స్ఫూర్తి మేమూ ప్రయత్నిస్తున్నాం, పిల్లలకీ నేర్పిస్తున్నాం. ఏకాగ్రత పెరిగింది, మీ స్ఫూర్తిత మేమూ ప్రయత్నిస్తున్నాం. పిల్లలకీ నేర్పిస్తున్నాం. ఏకాగ్రత పెరిగింది. అంటూ కామెంట్లూ పెడుతుంటారు. ఇంటి ముందు సాధారణంగా వేసే ముగ్గు. వేలమందికి మానసికంగా సాయపడటం గొప్ప విషయమే కదూ!

# పుచ్చకాయతో మోముకి మెరుపు



మోముకి మెరుపు తెచ్చే పుచ్చకాయ కాలాన్ని బట్టి చర్మ సంరక్షణ అవసరం. ముఖ్యంగా వేసవిలో ఎండ, తేమతో కూడిన వాతావరణం నుంచి మేనుని మెరిపించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకోసం పుచ్చకాయ చక్కగా ఉపయోగపడుతుంది. దీన్నెలా వినియోగించాలంటే..

**ఫేషియల్ మిస్ట్:** పుచ్చకాయలో అధికశాతం నీరు ఉంటుంది. ఇది చర్మాన్ని సహజంగా తేమగా ఉంచుతుంది. పుచ్చకాయ ముక్కల్ని చేత్తో నలిపి రసాన్ని వడకట్టాలి. దీనికి కాస్త నిమ్మరసం చేర్చి ముఖానికి స్ప్రే చేస్తే సరి. చల్లదనంతో పాటూ మోము తాజాగానూ మెరిసిపోతుంది.

షుగర్ స్క్రబ్: ఈ పండులో విటమిన్ సితో పాటు యూంటీ ఆక్సిడెంట్లూ పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మన్ని మృదువుగా మారుస్తాయి. పుచ్చకాయ రసానికి కొద్దిగా పంచదార, కొబ్బరినూనె కలిపి ఒంటికి రాసుకుని వలయాకారంలో రుద్దాలి. ఇలా ఓ ఇరవై నిమిషాలు చేశాక కడిగేసుకుంటే సరి చర్మం కాంతులీనుతుంది.

**ఫేస్ మాస్క్:** జర్నల్ ఆఫ్ మెడిసినల్ ఫుడ్ అధ్యయనం ప్రకారం. పుచ్చకాయకు యూవీ కిరణాల వల్ల చర్మం దెబ్బతినకుండా కాపాడే శక్తి ఉంది. ఇది వాపునీ తగ్గించగలదట. ఇందులో ఉండే లైకోపీన్ ముఖాన్ని వన్నెలీనేలా చేస్తుంది. దీనికోసం పుచ్చకాయ ముక్కని నలిపి దానిలో కొద్దిగా పెరుగు, కొంచెం తేనె కలిపి ముఖానికి పూత వేసి కడిగితే పై ఫలితం మీ సొంతమవుతుంది.

**తలకు పూత:** ఈ వేసవి వేడికి ముఖమే కాదు జుట్టూ నిర్జీవంగా మారి, చిట్లుతుంది. ఈ ఇబ్బందులు తగ్గాలంటే పుచ్చకాయ రసానికి కాస్త కొబ్బరినూనె, నిమ్మరసం కలిపి తలకు పట్టిస్తే సరి. ఇలా ఓ అరగంట ఉంచి తర్వాత తలస్నానం చేస్తే కేశాలకు కావలసిన పోషణ అంది నిగనిగలాడతాయి. ❑

# వేసవిలో సంప్రదాయ చేనేత



వేసవి మొత్తం కాటన్ డ్రెస్సులతోనే కలర్‌ఫుల్‌గా కనిపించడం ఎలాగా అని ఆలోచించేవారికి అచ్చతెలుగు అమ్మాయిలా లంగావోణీలో కనిపించాలనుకున్నా, లెహంగాలో గ్రాండ్ లుక్‌తో మెరిసిపోవాలన్నా, చుడీదార్‌తో ఆధునికం అనిపించాలన్నా, చీర అంచుతోనే అందాన్ని చుట్టేయాలన్నా మన చేనేతలు ఎప్పుడూ అగ్రభాగాన ఉంటాయి. పట్టుకున్న ప్రాముఖ్యత కాటన్స్‌కు లేదు అనుకునేవారికి సరైన ఎంపిక అవుతున్నాయి. వాటిలో ఖాదీ, మంగళగిరి, ఇక్కత్, నారాయణపేట్, గద్వాల్, వెంకటగిరి వంటి కాటన్ హంగులు తీరైన నిండుదనాన్ని తీసుకువస్తున్నాయి. ఈ వేసవిని ఇంపైన కళగా మార్చేద్దాం.









## చెలి చిట్కా

గ్రే వీల తయారీకి ఇంట్లో ఉల్లి పాయలు లేకపోతే క్యాబేజీ తురుమును ప్రత్యామ్నాయంగా వాడి చూడండి. కూరలు అదే రుచితో నోరూరించడం ఖాయం.

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో నోటి సమస్యలు-2





డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

రకాలు:

1, బాక్టీరియల్ జింజినోస్టోమటైటిస్ : స్ట్రెప్టోకాకస్ బార్టీరియా వల్ల నోటి అపరిశుభ్రత వల్ల నోటి లోపం, చిగుళ్లపై పొక్కులు పుండ్లు ఏర్పడడం.

**వైరల్ జింజినోస్టోమటైటిస్ : (కోల్డ్‌సోర్స్):** హెర్పిస్ సింప్లెక్స్, కాక్సకి వైరస్ వల్ల నీటి పొక్కులు, బొబ్బలు, నోటి లోపల, నోరు వెలుపల జ్వరం, గొంతునొప్పి, ఆకలిలేకపోవడంతో వస్తుంది.

**థ్రష్:** నాలుక, పెదవులు లోపల, బుగ్గల లోపల తెల్లటిపూత ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది.

**ఆప్థాస్ స్టోమటైటిస్ (కాంకర్ సోర్స్):** 20% మందిలో 10-10 సంవత్సరాల ఒక దాని తర్వాత ఒకటి నోటి లోపల వస్తాయి.

**హ్యాండ్ ఫుట్ డిసీజ్:** నోటి ముందు భాగంలో నోటితో పాటు అరికళ్ళు, అరచేతుల్లో వస్తుంది.

**హెర్పింజినా:** వేసవికాలంలో, నోటివెనుక గొంతులో పొక్కులతోపాటు జ్వరం, గొంతునొప్పి 5 సంవత్సరాల పిల్లల్లో కన్పిస్తుంది.

**ట్రమాటిక్ స్టోమటైటిస్:** గాయాలు, గాట్లు, కోతలు, పగుళ్ళ వల్ల నోటి సమస్యలు వస్తాయి.

**రిస్క్ :** మెంటల్ రిటార్డేషన్, సెరిబ్రల్ పాల్సీ, ఆటో ఇమ్యూన్ వ్యాధులున్నవారిలో, ఇమ్యూనిటీ ఉన్నవారిలో, ఎయిడ్స్ ఉన్న వారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్:** క్రానిక్ అల్సరేషన్, ... అల్సర్, సెకండరీ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, కార్సినోమా వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**వ్యాధి లక్షణాలు :** నోటి ముందు భాగంలో ఎక్కువగా వస్తుంది. నోటిలో మండుతున్నట్లు, ఏదో గుచ్చుకున్నట్లు ఏర్పడకముందు ఉంటుంది. పొక్కులు, పుండ్లు వచ్చిన తర్వాత జ్వరం అలసట, చిగుళ్ళవాపు, లాలాజలం ఎక్కువగా ఊరడం, మింగడంలో ఇబ్బంది. పుండ్లతో పాటు కొద్దిగా రక్త స్రావం, నొప్పి, నోరు దుర్వాసన లింఫ్ గ్రంథులు వాపు, ఆకలి లేకపోవడం, నీరసం వంటి లక్షణాలు కల్గుతాయి.

**జాగ్రత్తలు-చికిత్స :** చిన్నవిగా ఉండే మందులు అవసరం లేదు. పొక్కులు 3 వారాలుపైన తరుచుగా ఉండే డాక్టర్ని సంప్రదించాలి. ఉప్పునీరు, బేకింగ్ సోడాతో పుక్కిలించి నోటి శుభ్రత పాటించాలి. మృదువైన బ్రిస్టల్ టూత్ బ్రష్‌తో మృదువుగా తోముకోవాలి. తినకముందు, తిన్న తర్వాత నోరు శుభ్రంగా కడగాలి. సమతుల్య ఆహారం తర్వాత నోరు శుభ్రంగా కడగాలి. సమతుల్య ఆహారం తీసుకోవాలి. సులభంగా జీర్ణమయ్యే ఆహారం, పండ్లు, కూరగాయలు, (జామ, బొప్పాయి, ద్రాక్ష, క్యారెట్, క్యాపికం) తీసుకోవాలి. వేడి చేయకుండా కొబ్బరి నీళ్ల పెరుగు, 2-3 క్లాసుల మజ్జిగ, పండ్ల రసాలు, సూప్‌లు, గంజి తీసుకోవచ్చు. అవసరాన్ని బట్టి బి కాంప్లెక్స్, జింక్, మల్టీవిటమిన్, ఆంటి బయాటిక్స్,కార్టికోస్టీరాయిడ్స్, ఆస్ట్రింజెట్స్, జెల్స్, వకాత్ వాష్ వాడాల్సి ఉంటుంది. పడని పదార్థాలకి దూరంగా ఉండాలి. సోడా, కారం, జంక్‌ఫుడ్ పుల్లవి తినరాదు. నొప్పి ఉన్న పొక్కులు, పుండ్లపై నెయ్యి, తేనె, లవంగ నూనె, తలసిరసం, వెన్న ఆలోవెరా, గ్లిసరిన్ అప్లై చేయవచ్చు. దంత వైద్యుడి దగ్గర చెకప్‌కి వెళ్లి దంత సమస్యల్ని సరి చేసుకోవాలి.

**హోమియో చికిత్స :** ఆంటిమ్ క్రూడమ్-కారం, పులుపు తినలేరు. నాలుక మీద తెల్లనిపూత, పొక్కులుంటాయి.

సల్ఫర్: క్రానిక్‌గా, తరుచుగా వచ్చేవారికి నాలుక అంచులు ఎర్రగా పొక్కులుంటాయి.

మర్క్యెసాల్: నోటి పుండ్ల వల్ల నోరు దుర్వాసన, పసుపురంగుపూత ఇవేగాక అల్యుమినీ,నైట్రిస్ ఆసిడ్, ఆసిడ్ సల్ఫ్ వాడవచ్చు. ❑

# ఖర్చు గురించి చర్చించారా ?



పెళ్లికి ముందే అబ్బాయితో ఇష్టాయిష్టాలు, అభిరుచులు వగైరా పంచుకుంటున్నారు. తెలుసుకుంటున్నారు అమ్మాయిలు. ఆర్థిక విషయాలు, భవిష్యత్తు ప్లాన్ చేసేసుకుంటున్నారు. మరి పెళ్లి ఖర్చు సంగతో? వివాహ సమయంలో విభేదాలకు దారితీసే ముఖ్య అంశాల్లో ఇదీ ఒకటి. అందుకే గురించి ముందే చర్చించమంటున్నారు నిపుణులు.

- పెళ్లంటే మామూలు ఖర్చా? మధ్యతరగతి కుటుంబాలకు అది ఇప్పటికీ భారమే. మీ ఇంటి, అమ్మానాన్నల ఆర్థిక పరిస్థితి ఎలాగే తెలిసే ఉంటుంది. కాబట్టి, దాన్ని దృష్టిలో ఉంచుకుని పెళ్లి ఖర్చును పంచుకునే విషయంపై అవతలి వారితో మాట్లాడండి. ఎవరు వేటిని చేసుకుంటారన్నది తెలిస్తే ప్రణాళిక వేసుకోవడం సులువవుతుంది.
- మన సంప్రదాయంలో పెట్టుపోతలకు ప్రాధాన్య మెక్కువ. ఏదైనా సంఖ్య తెలుసుకొని ఊరుకోవద్దు. మీ బడ్జెట్ అంచనా వేసుకొని, దానిలోనే తీసుకోగలమని ముందే చెప్పండి. ఏమేమి ఇవ్వాలనుకుంటున్నారో ముందుగానే తెలియజేసినా అనవసర విభేధాలకు చోటుండదు.
- జీవితంలో ఒక్కసారి జరిగే వేడుక ఘనంగా అన్న ఆలోచనే చాలా మంచిది. దీనికి తోడు నయా దోరణులను అనుసరించాలన్న కోరిక. మరి ఖర్చు? తడిసి మోపెడవుతుంది. అలాగని అశల్ని వదులుకోనవసరం లేదు. మరీ దగ్గరివారితో హల్దీ, కెమెరాతోనే ఫొటోషూట్‌లు.. ఇలా బోలెడు ప్లాన్ చేసుకోవచ్చు. ప్రాధమ్యాలు గుర్తించాలి. అవతలి వారినీ సర్ అనిపించాలంతే.
- అన్నింటిలోనూ సగం సగం అంటే కొంచెం ఇబ్బందిగానే ఉంటుంది. నీకు సగం నాకుసగం, అలా అనుకోకుండా వేడుకలను పంచుకోండి. పెళ్లి ఒకరు చేస్తే ఇంకొకరు రిసెప్షన్.. ఇలా ఏమనుకుంటారో అని ఆలోచించొద్దు. వివాహమంటే ఇద్దరు మనుషులే కాదు.. రెండు కుటుంబాల కలయిక కూడ. ఒకరినొకరు అర్థం చేసుకుంటేనే ఇరు కుటుంబాల మధ్య అనుబంధం పెనవేసుకునేది. గొడవలు, భవిష్యత్ ఇబ్బందులకు తావివ్వొద్దంటే చర్చించడం మార్చిపోకండి మరి. ❑

# సకలగుణాభిరాముడు



సృష్టికి స్థితికారకుడు శ్రీ మహావిష్ణువు లోకాకళ్యాణం కోసం ఎత్తిన దశావతారాలలో ఏడవది శ్రీరామావతారం. భారతీయులకు ఆరాధ్యదైవం, ఆదర్శ ప్రాయం శ్రీరాముడే! భగవంతుడు ఎత్తిన మానవతారాల్లో రామావతారం పరిపూర్ణమైన అవతారమని రామాయణం చెబుతోంది. ఈ భూమి మీద పుట్టిన మనవుడేలా ప్రవర్తించాలి? ధర్మం తప్పకుండా ఎలా నడుచుకోవాలి? ఇచ్చిన మాటను తప్పకుండా ఎలా నిలుపుకోవాలి? ఇలా ప్రతి సన్నివేశంలో ఎలా ప్రవర్తించాలో కూడా చేసి చూపించాడు శ్రీరామచంద్రుడు. ఆయన ఆచరణే ఇప్పటికీ అందరికీ ఆదర్శప్రాయం. మూర్తీభవించిన ధర్మమే శ్రీరాముడు.



అప్పటినుంచి ఇప్పటిదాకా అన్ని యుగాల తర్వాత కూడా రామరాజ్యమే మనందరి స్వప్నం. మనసుని రంజింపజేసేది రమ్యమైన రామనామం. ఒక్కసారి 'రామా' అని పలికితే వెయ్యి సార్లు పలికిన ఫలితం వస్తుందనీ సాక్షాత్తు పరమేశ్వరుడు పార్వతీదేవికి చెప్పినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఎక్కడ రామనామం వినిపిస్తుందో అక్కడ ఆంజనేయుడు ఉంటాడని, ఆయన గుండెల్లో సీతారాములు కొలువై ఉంటారని చెబుతారు. శ్రీరాముని జీవితం ధర్మపరిపాలన, తన రాజ్యంలోని ప్రజలపట్ల ఆయన చూపిన ప్రేమాభిమానాలు, పితృవాక్య పరిపాలన కోసం జీవితాన్నిపణంగా పెట్టిన ఆయన ధర్మనిరతి, తమ్ముడికోసం రాజ్యాన్ని అలవోకగా వదిలిపెట్టిన రాముడి త్యాగనిరతి, ఇలా జీవితంలో ఏ సందర్భంలోనైనా,ఏ సన్నివేశంలోనైనా రామయణమే మనకు మార్గదర్శకం. అందుకే సకల సద్గుణ స్వరూపుడు శ్రీరాముడు మనకు ఆదర్శప్రాయుడయ్యాడు. ఆదర్శ పుత్రుడిగా,ఆదర్శ సోదరుడిగా, ఆదర్శ భర్తగా, ఆదర్శ రాజుగా, భక్తజన రక్షకునిగా వెలగొందిన శ్రీరామచంద్రుడు సర్వభక్తజన హృదయాలలో చెరగని ఇలవేల్పు అయ్యాడు.

- కాయల నాగేంద్ర

ఆధ్యాత్మికం

# శాకాహారులకు ప్రొటీన్లు ఎలా!

శారీరక ఎదుగుదలకూ, జీవక్రియల చురుకుదనానికీ ఎముక వృద్ధికీ, కండరాల ఆరోగ్యానికీ .. ప్రొటీన్లు ఎంతో అవసరం. మాంసాహారులకు ఇవి పుష్కలంగా అందుతాయి. మరి శాకాహారుల మాటేంటి అంటారా? మీ కోసమే ఈ ప్రత్యామ్నాయ ఆహారాలు.

- సోయాబీన్స్ నుంచి ఒక రోజుకు అవసరం అయిన మాంసకృతుల్లో 72 శాతం పొందవచ్చు. ఇందుకోసం మనం ఆహారంలో 30 గ్రాముల సోయాబీన్స్‌ని చేర్చుకోవాలి. ఆ తర్వాత పొట్టుతియకుండా వేసే పెసరట్ల నుంచి కూడా అత్యధికంగా ఆ పోషకాలను అందుకోవచ్చు. ఇవి లేనప్పుడు బీన్స్‌ని కూరల్లో వాడుకోవచ్చు.
- నువ్వులూ, అవిసెగింజలూ, గుమ్మడి గింజల్లో ఏదో ఒక రకాన్ని పెద్ద చెంచా చొప్పున ఆహారంలో చేర్చుకున్నా రోజువారీ అవసరాల్లో 30 శాతం మాంసకృత్తుల అవసరం తీరిపోతుంది.
- పిస్తా, జీడిపప్పుతో పోలిస్తే బాదం నుంచి మాంసకృత్తులు అధికంగా అందుతాయి. ఇందుకోసం మరీ ఎక్కువ తీసుకోవాల్సిన అవసరం లేదు. ఓ ఇరవై గ్రాములు తింటే చాలు.
- దంపుడు బియ్యంతో పోలిస్తే మొక్కజొన్నలో మాంసకృత్తులు అధికం. సగం పొత్తు తిన్నా రోజవారీ అవసరాల్లో 18 శాతం అందుతాయి.
- గుడ్డతో సమానంగా పీనట్‌బటర్ నుంచి ఒక రోజుకు అవసరం అయినా ప్రోటీన్లులో సగం అందుతాయి. అయితే రోజూ కాకుండా అప్పుదప్పుడు తీసుకోవడం మంచిది. పాలతో పోలిస్తే పెరుగు నుంచి అంటే మాంసకృత్తులు అధికం. ❑



# సన్‌రైజర్స్‌పై అభిమానం చాటుకున్న వార్నర్




**న్యూఢిల్లీ:** జట్టునుంచి తనను తొలగించినా, కెప్టెన్సీనుంచి తనను తప్పించినా జట్టు ఫ్రాంచైజీపై ఆస్ట్రేలియా ఆటగాడు డేవిడ్ వార్నర్ తన మమకారాన్ని వీడలేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ అంటే ముందుగా గుర్తొచ్చేది కూడా ఆతడిపేరే. హైదరాబాద్ తనకు రెండో ఇల్లు అని వార్నర్ గర్వంగా చెపుతుండేవాడు. గత సీజన్‌లో ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్ ఆతడిచేత వాటర్ బాటిళ్లు కూడా మోయించిందని విమర్శలు వచ్చాయి. ఫ్యాన్స్ జీర్ణించుకోలేక పోయారు. తర్వాత సన్‌రైజర్స్‌లో మళ్లీ వార్నర్ కనిపించలేదు. ఇక గత సీజన్‌నుంచి ఢిల్లీకేపిటల్స్ తరపున ఆడుతున్న వార్నర్‌కు తెలుగురాష్ట్రాల్లో భారీ సంఖ్యలోఫ్యాన్స్ ఉంది. వార్నర్‌కు కూడా తెలుగోళ్లంటే విపరీతమైన అభిమానం. తనను తొలగించిన సన్‌రైజర్స్‌పై ఇప్పటివరకూ ఒక్కమాటకూడా మాట్లాడలేదు. ఇటీవలే ఒక షోలో మాట్లాడుతూ సన్‌రైజర్స్‌కు ఆడిన వేళ తాను ఎంతో ఎంజాయ్ చేసానన్నాడు. 2016లో టోర్నీ గెలవాలంటే మరో నాలుగు మ్యాచ్‌లు గెలవాల్సి ఉంది. గెలుపుబాధ్యతను బౌలర్లకు అప్పగించానని, బౌలింగ్‌కు వచ్చినపుడు ఇదే చివరిది అనుకోవాలని చెప్పానని, అలాగే మేం గెలిచామన్నారు. టోర్నీ గెలవడానికి కారణం మా బౌలర్లేనని చెప్పాడు. 2016లో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడిన సన్‌రైజర్స్ టోర్నీ విజేతగా నిలిచింది. ఆసీజన్‌లో బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేసారు. డేవిడ్ వార్నర్, శిఖర్‌ధావన్ బ్యాట్‌తోసత్తాచూపించారు. 2016లో తొమ్మిది అర్ధశతకాలు చేసిన వర్నార్ 848 పరుగులుచేయగా ధావన్ 501 పరుగులుచేసాడు. అందుకే తనకు సన్‌రైజర్స్ అంటే అభిమానం అంటూ చెప్పుకొచ్చాడు.

## ఫైనల్‌మ్యాచ్ టికెట్లకోసం క్యూల్లో తొక్కిసలాట!


### జిసిఎ, బిసిసిఐలపై ఆరోపణల వెల్లువ



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ క్వాలిఫయర్2 ఫైనల్‌మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్ల జారీలో గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ తీవ్ర విమర్శలపాలయింది. టికెట్ల కోసం ఫ్యాన్స్ వెల్లువెత్తడంతో తొక్కిసలాట జరిగింది. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకున్నవారు ఫిజికల్ టికెట్లకోసం భారీ క్యూకట్టారు. టికెట్లకోసం గంటలకొద్దీ లైన్లలో నిరీక్షణ తప్పడంలేదు. లక్షమంది సీటింగ్ కెపాసిటీ ఉన్న స్టేడియంలో ఐపిఎల్ క్వాలిఫయర్2తోపాటు ఫైనల్‌మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్లను ఆన్‌లైన్ వేదికగా అమ్మేసారు. పేటిఎం ఇన్‌సైడర్ యాప్‌ద్వారా టికెట్లన్నీ అమ్ముడుపోగా ఫిజికల్ టికెట్లకోసం ఫ్యాన్స్ పోటెత్తారు. రెండుమ్యాచ్‌లకు సంబంధించిన అభిమానులు రావడంతో పరిస్థితిచేయిదాటిపోయింది. అభిమానులు కంట్రోల్‌చేసే క్రమంలో జిసిసి పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని ఆరోపణలు వెల్లువెత్తాయి. 45 డిగ్రీల ఎండలో జనాలు టికెట్లకోసం బారులు తీరారని, మ్యాచ్‌కోసం అభిమానులు తమజీవితాలు పణంగా పెడుతున్నారని నెటిజన్లు పోస్టులు పెట్టారు. బిసిసిఐతోపాటు జిసిసి అధికారుల తీరుపై ఫ్యాన్స్ అగ్రహంతోఉన్నారు. కనీస ఏర్పాట్లుకూడా చేయలేదని మండిపడుతున్నారు. అయినా ఆన్‌లైన్ వేదికగా టికెట్లు అమ్మినతర్వాత ఫిజికల్ టికెట్లు ఎందుకని నిలదీస్తున్నారు. ఇంత టెక్నాలజీ అందుబాటులో ఉన్నా బిసిసిఐ ఇంకా పాతపద్ధతిని కొనసాగించడం ఎంతవరకూ సమంజసమని నిలదీస్తున్నారు. చాలా టికెట్లను బ్లాక్‌లో అమ్మారని జిసిఎపై తీవ్ర ఆరోపణలువస్తున్నాయి. ఇపుడే ఇలా ఉంటే వన్డేప్రపంచకప్‌లోభాగంగా భారత్‌పాక్ జట్లమధ్య జరిగే మ్యాచ్ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

## గుడ్‌మార్నింగ్ లండన్..

### ఇన్‌స్టాలో కోహ్లీ పోస్ట్




**లండన్:** రెండునెలలపాటు ఐపిఎల్‌తోపూర్తి బిజీగా గడిపిన ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీప్రస్తుతం లండన్‌లో ఉన్నాడు. వచ్చేనెలలో ఆస్ట్రేలియాలో జరగనున్న వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడేందుకు టీమిండియా బ్యాచ్లుగా ఇంగ్లండ్‌కు చేరుతోంది. ఇప్పటికే పుజారా అక్కడికి వెళ్లిప్రాక్టీస్‌ప్రారంభించగా డబ్ల్యుటిసి టెస్టులో ఆడే మిగిలిన టీమిండియా ఆటగాళ్లు బ్యాచ్‌లుగా విడిపోయి ఇంగ్లండ్‌కువెళ్లారు. లండన్ ఓవల్ వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్ జరుగుతుంది. టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్ ఆడటం ఇది వరుసగా రెండోసారి. గత ఏడాది న్యూజిలాండ్‌తోజరిగిన డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఓటమి పాలయింది. ఈసారి మాత్రం ఎలాగైనా ఆసీస్‌ను ఓడించి డబ్ల్యుటిసి ఛాంపియన్‌గా అవతరించాలనిచూస్తోంది. లండన్‌చేరినట్లుగా సూచనచేస్తూ కోహ్లీ సెల్ఫీతీసి ఇన్‌స్టా స్టోరీలో షేర్‌చేసాడు. లండన్‌మార్నింగ్స్ అంటూ క్యాప్షన్ జతచేసాడు. లండన్‌లో వాతావరణం ఎంతో బాగుంది. తొలిరోజు ఆహ్లాదకరంగామొదలైంది అంటూ టెలిపాడు. కోహ్లీని ఇన్‌స్టాలో ఫాలో అవుతున్న వారి సంఖ్య 2.5 కోట్లకు చేరింది. ఐపిఎల్‌సీజన్‌లో కోహ్లీ తన సూపర్‌ఫామ్ కొనసాగించాడు. 14 మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ 639 పరుగులుచేసాడు. వీటిలో రెండు వరుస సెంచరీలుచేస్తే ఆరు అర్ధసెంచరీలున్నాయి. ఇదే ఫామ్‌ను డబ్ల్యుటిసి ఫైనల్‌లోచూపించేందుకు పట్టుదలతో ఉన్నాడు.

## ప్రపంచ టెస్టుఛాంపియన్ విజేత ప్రైజ్‌మనీ ఎంతంటే...

**దుబాయి:** ఐసిసిసి ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ విజేతకి రూ.13.23 కోట్లు నగదు బహుమతి లభిస్తుందని అంతర్జాతీయ క్రికెట్ మండలి ఐసిసి శుక్రవారం అదికారికంగా ప్రకటించింది. భారత్‌ఆస్ట్రేలియా మధ్య జూన్ ఏడునుంచి 11వరకూ ఇంగ్లండ్ వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్ జరుగుతుంది. ఈ మేరకు ఇప్పటికే కొంతమంది భారత క్రికెటర్లు ఇంగ్లండ్‌కు వెళ్లిపోగా ఈనెల 28న ఐపిఎల్ ముగిసిన తర్వాత మొత్తం అందరూ లండన్‌కు చేరుకుంటారు. టెస్టు ఛాంపియన్‌షిప్‌కి ఆదరణపెరిగినా మొదటి ఎడిషన్‌లో ఇచ్చినంత ప్రైజ్‌మనీ ఈ ఎడిషన్‌లోను ఇవ్వబోతున్నట్లు ఐసిసి వెల్లడించింది. 2019: 2021 ఎడిషన్‌లో న్యూజిలాండ్ టీమ్ విజేతగా నిలిస్తే అప్పట్లో కివీస్‌కి రూ.13.23 కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది. అలాగే రన్నరప్‌గా నిలిచిన భారత్ జట్టుకి రూ.6.61 కోట్లని ఐసిసి ఇచ్చింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2011: 2023 ఎడిషన్‌కోసం ఓవరాల్‌గా రూ.31.4 కోట్ల ప్రైజ్‌మనీని ఐసిసి కేటాయించింది. ఇందులో విజేత రన్నరప్‌కి పెద్ద మొత్తంలో దక్కనుండగా ఆ తర్వాత టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో ప్లేస్ ఆధారంగా మిగిలిన ఏడు జట్లకి ఐసిసి పంచు తుంది. మొత్తం తొమ్మిది టెస్టుదేశాలు ఈ ఛాంపియన్‌షిప్‌లోభాగంగా మ్యాచ్‌లు ఆడాయి. మూడోస్థానంలో నిలిచిన దక్షిణా ఫ్రికాకు 4.50 లక్షల డాలర్లప్రైజ్‌మనీ దక్కనుంది. పాయింట్ల పట్టికలోనాలుగోస్థానంలోనిలిచిన ఇంగ్లండ్‌కు 3.50 లక్షల డాలర్లు, ఐదోస్థానంలోఉన్న శ్రీలంకకు రెండులక్షలడాలర్లు అందుతాయి. ఆరోస్థానంలోనిలిచిన న్యూజిలాండ్, ఏడోస్థానంలో ఉన్న పాకిస్థాన్, ఎనిమిదోస్థానంలోఉన్న వెస్టిండీస్, చివరిస్థానంలోఉన్న బంగ్లాదేశ్‌లకు ఒక్కొజట్టుకు లక్షడాలర్లు అందనున్నాయి.




## భారత్‌లో ఆఫ్ఘాన్ సిరీస్‌కు సీనియర్లు దూరం!

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ముగిసిన వెంటనే భారత జట్టు సొంతగడ్డపై ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడాల్సి ఉంది. అయితే తీరికలేని షెడ్యూలు కారణంగా ఈ సిరీస్ నిర్వహణపై సందేహాలున్నాయి. కానీ బిసిసిఐ మాత్రం సిరీస్ నిర్వహిస్తామని చెపుతోంది. ద్వితీయ శ్రేణి జట్టుతో ఈ సిరీస్ ముగించాలనిచూస్తోంది. దీనితో డబ్ల్యుటిసి ఆడిన జట్టంతా కూడా ఆఫ్ఘన్ వన్డేసిరీస్‌కు దూరంగా ఉండే ఛాన్స్ ఉంది. కెప్టెన్ రోహిత్‌శర్మతోపాటు మాజీ కెప్టెన్ కోహ్లీ ఓపెనర్‌వుభ్‌మన్‌గిలత్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్‌లకు ఈసిరీస్‌నుంచి విశ్రాంతి కల్పిస్తారు. హార్దిక్ పాండ్యా సారథ్యంలో యువ ఆటగాళ్లతో జట్టు ఎంపికచేస్తారని వినికిడి. ఇప్పటికే సెలక్టర్లు జట్టు ఎంపికపై ఫోకస్‌పెట్టారు. ఐపిఎల్‌లో సత్తాచాటిన ఆటగాళ్లకు ఛాన్స్‌ఇస్తారని అంచనా. రాజస్థాన్ ఓపెనర్ యశస్విజైస్వాల్‌తోపాటు రుతురాజ్ గైక్వాడ్, ఆకాశ్‌మధ్వాల్, తిలక్‌వర్మ, సూర్యకుమార్‌యాదవ్, జితేశ్‌శర్మ వంటి యువకులతో జట్టును ఎంపికచేస్తారని అంచనా. సిరీస్ షెడ్యూలు బిసిసిఐ ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఐపిఎల్‌ముగిసాకే క్లారిటీ రానున్నదని అంచనా. ఈ సిరీస్ జూన్‌మధ్యస్తంలో జరుగుతుంది. సిరీస్ ముగిసిన తర్వాత భారత జట్టు వెస్టిండీస్ పర్యటనకువెళుతుంది. అక్కడ రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టి20లు ఆడుతుంది. ఆఫ్ఘన్ సిరీస్‌కోసం అంచనా జట్టు ఈవిధంగా ఉంటుందని తెలుస్తోంది. రుతురాజ్‌గైక్వాడ్, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్‌యాదవ్, రాహుల్‌త్రిపాఠి, తిలక్‌వర్మ, నేహాల్ వధేరా, జితేశ్‌శర్మ, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్‌యాదవ్, ఆకాశ్‌మధ్వాల్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, మోహిసిన్‌ఖాన్, విజయ్‌శంకర్‌లు ఉండవచ్చని ఫ్యాన్స్ అంచనాలు జోరందుకున్నాయి.

## ధోనీకి వచ్చే పాపులారిటీ రోహిత్‌కు ఏదీ?: గవాస్కర్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లోముంబయికి అత్యధికంగా ఐదుసార్లు ట్రోఫీని అందించి గొప్ప కెప్టెన్‌గా రోహిత్‌శర్మ కొనసాగుతున్నసంగతి తెలిసిందే. గత ఐపిఎల్‌లోపేలవంగా ప్రదర్శించి తర్వాత పుంజుకుని ఈ సీజన్‌లో తిరిగి తన జట్టును టైటిల్‌రేసులో నిలిపాడు ధోనీ. చెన్నై సారథి ధోనీకి వచ్చినంత పాపులారిటీ రోహిత్‌కు రాలేదని మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ అన్నాడు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో లక్నోపై ఆకాశ్ మధ్వాల్ అద్భుత ప్రదర్శనచేసాడు. ఆతడికి ఛాన్స్ ఇచ్చి ప్రోత్సహించిన సారధి రోహిత్‌పై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఇలాంటి విషయాల్లో చెన్నై సారధి ధోనీకి వచ్చినంతపేరు హిట్‌మ్యాన్‌కు వస్తుందని భావించడంలేదని గావస్కర్ లన్నాడు. నిజానికి ఆతడిపై అంచనాలు పెద్దగా ఉండవు. అయితే ఆతడు ముంబయి జట్టుకు ఐదు టైటిళ్లు తెచ్చాడు. ఒకవేళ ధోనీ సారథ్యంలో మధ్వాల్ ఈప్రదర్శనచేస్తే క్రికెంట్‌ప్రపంచం ఆతడిగురించి ఎంతో గొప్పగా చెప్పేదని కానీ రోహిత్‌పరంగా అలాజరగదని సన్నీ అన్నాడు. లక్నోతో మ్యాచ్‌లో రోహిత్ వ్యూహాలను గవాస్కర్ ప్రశంసించాడు. వధేరాను ఇంపాక్ట్ ప్లేయర్‌గా తీసుకున్నారని, తొలుత బ్యాటింగ్‌చేస్తున్నపుడు ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటర్లను తీసుకోరు. రోహిత్ మాత్రం ఇక్కడ ఇలాంటినిర్ణయం తీసుకుని రిజల్టు సాధించాడని గవాస్కర్ పేర్కొన్నారు. ఆతడిదే ఈ క్రెడిట్‌అని కితాబునిచ్చాడు.

# అలీబాబాలో కొత్తగా 15వేల కొలువులు!

**చైనా, మే 26:** ఆర్థిక అనిశ్చితితో ప్రపంచమంతా అనేక కంపెనీల్లో నియామకాలు మందగించి లేఆఫ్‌ల బాటపడుతున్న వేళ చైనాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబా గ్రూప్ గుడ్‌న్యూస్ అందించింది. ఈ సంవత్సరం 15వేల మందిని నియమించుకోనున్నట్లు ప్రకటించింది. చైనీస్ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ తన ఆరు ప్రధాన వ్యాపార విభాగాలన్నింటిలో కలిసి ఈ యేడాది మొత్తంగా 15వేల మందిని నియమించుకోనున్నట్లు అలీబాబా గ్రూప్ చైనీస్ మైక్రో బ్లాగింగ్ వెబ్‌సైట్ వీబో ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది. కొత్త నియామకాల్లో 3వేల మంది యూనివర్సిటీ గ్రాడ్యుయేటర్లను రిక్రూట్ చేయనున్నట్లు తెలిపింది. అంటే ఫ్రెషర్లకు అవకాశం ఇవ్వనుంది. తమ సంస్థలో భారీగా తొలగింపులు జరగనున్నాయని గతంలో వచ్చిన వార్తలను పుకార్లుగా కొట్టిపారేసింది.




ఉద్యోగులు వెళ్లిపోవడం అనేది సాధారణ ప్రవాహంలో భాగమని పేర్కొంది. కాగా అలీబాబాకు చెందిన క్లౌడ్ విభాగం ఉద్యోగ కోతలను ప్రారంభించిందని, సుమారు 7శాతం సిబ్బందిని తగ్గించవచ్చని కూడా ఇటీవల బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది. అలీబాబా 15వేల ఉద్యోగాల నియామకాల గురించి వెల్లడించడం ద్వారా బ్లూమ్‌బర్గ్ నివేదిక అవాస్తవం అని తెలియచేసింది. సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డేనియల్ జాంగ్ మే నెల ప్రారంభంలో మొదటిసారిగా కంపెనీ వివరాలను వెల్లడించారు. 2023 మార్చి నాటికి సంస్థలో 2,35,000 మందికిపైగా ఉద్యోగులు ఉన్నారు.

## ఆరువేల మందికి మెటా గుడ్‌బై

**న్యూయార్క్, మే 26:** ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ప్లాట్‌ఫామ్స్ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను వేగవంతం చేసింది. తాజాగా మరో 6వేల మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. కంపెనీ సామర్థ్యాన్ని మెరుగుపర్చడంలో భాగంగా ఉద్యోగులను తీసివేయనున్నట్లు మార్చిలో సిఇఒ మార్క్ జుకర్ బర్గ్ ప్రకటించిన విషయం విదితమే. దాదాపు 10వేల మందికి ఉద్వాసన పలుకుతామని మార్చిలోనే మెటా ప్రకటించింది. వీటిని ఏప్రిల్, మేలో రెండు విడతలుగా చేపడతామని వెల్లడిం చింది. అందుకనుగుణంగానే ఏప్రిల్‌లో 4వేల మందిని ఇంటికి పంపింది. మిగిలిన 6వేల మందిని తాజాగా తొలగించింది. మార్కెటింగ్, సైట్ సెక్యూరిటీ, ఎంటర్‌ప్రైజ్ ఇంజినీరింగ్, ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ సహా చాలా విభాగాల్లో తొలగింపులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా ఇంజినీరింగ్‌యేతర విభాగాల్లో అత్యధిక తొలగింపులు ఉన్నట్లు తెలిసింది. ఉద్వాసనకు గురైన ఉద్యోగులు లింక్డిన్ వేదికగా తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తొలగింపుల్లో భాగంగా భారత్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల నూ మెటా ఇంటికి పంపింది. పింక్ స్లిప్స్ అందుకున్న వారిలో భారత్‌లో పలువురు ఉన్నతోద్యోగులు ఉన్నట్లు తెలిసింది. మార్కెటింగ్ విభాగం డైరెక్టర్ అవినాశ్ పంత్, మీడియా పార్ట్‌నర్‌షిప్స్ డైరెక్టర్ సాకేత్ ఝా సౌరభ్ కూడా ఉద్యోగాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఇలా భారత్‌లో మార్కెటింగ్, అడ్మినిస్ట్రేషన్, మానవ వనరుల విభాగాల్లో పలువురు ఉద్యోగాలు కోల్పోయారు.




## లక్ష మార్క్‌నకు చేరనున్న సెన్సెక్స్: జెఫరీస్

**ముంబై, మే 26:** ప్రముఖ అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థ జెఫరీస్ సెన్సెక్స్ ఎప్పుడైనా లక్ష మార్క్‌ను చేరుకోవచ్చని పేర్కొంది. ప్రస్తుతం సెన్సెక్స్ 62,486 వద్ద ఉంది. అంటే ఇక్కడి నుంచి మరో 60 శాతం పెరిగితే కానీ సెన్సెక్స్ లక్ష మార్కును చేరుకోలేదు. జెఫరీస్ ఈక్విటీస్ గ్లోబల్ హెడ్ క్రిస్టోఫర్ వూడ్ ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు. భారత స్టాక్ మార్కెట్ అనిశ్చితుల్లోనూ ముందుకే కొనసాగుతుందన్న అంచనాలను వ్యక్తం చేశారు. సెన్సెక్స్ 1,00,000 మార్క్‌ను




చేరుకునేందుకు ఎంతో సమయం పట్టక పోవచ్చు. భారత్ దీర్ఘకాల బుల్ మార్కెట్ బాటలోనే ఉంది. అవరోధాలను అధిగమించుకుని ముందుకే సాగుతుంది. రాబోయే 12 నెలలకు సంబంధించి ఒక ఆందోళనకరమైన ప్రశ్న ఉదయిస్తోంది. మోడీ తిరిగి ఎన్నికవుతారా? అన్నదే ఈ ప్రశ్న అని క్రిస్టోఫర్ వూడ్ పేర్కొన్నారు. సెన్సెక్స్ 2026 చివరికి లక్ష మార్క్‌ను చేరుకోవచ్చని గతేడాది ఫిబ్రవరిలో క్రిస్టోఫర్ వూడ్ తన అంచనాను వ్యక్తంచేయడం విశేషం. ఆసియా, వర్ధమానదేశాల్లో భారత్ దీర్ఘకాలంలో మంచి పనితీఉ చూపిస్తుందని జెఫరీస్ అంచనా వేసింది. దీర్ఘ కాలంలో వాల్యూయేషన్లు నిదానిస్తాయని, భారత్ వృద్ధి అవకాశాల పట్ల ఇన్వెస్టర్లు నమ్మకం ప్రదర్శించొచ్చని పేర్కొంది. భారత్‌లో స్థానిక డిమాండ్ బలంగా ఉంది. ఇది ఈక్విటీ మార్కెట్ల అంచనాలకు మద్దతుగా నిలుస్తుంది. రుణాల్లో వృద్ధి కొద్దిగా నిదానించినా, ఇప్పటికీ బలంగా ఉంది అంటూ తన అంచనాలను వ్యక్తీకరించింది.

# వాణిజ్యం

## ఇంధన ధరల వల్లే జర్మనీ మాంద్యం

**బెర్లిన్, మే 26:** గత సంవత్సరం విపరీతంగా పెరిగిన ఇంధన ధర జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఆర్థిక మాంద్యంలోకి జారుకోవడానికి కారణమైంది. అలాగే 2022 చివరి నాటికి యూరప్‌లోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి దెబ్బతింది. ఫెడరల్ స్టాటిస్టికల్ ఆఫీస్ విడుదల చేసిన డేటా ప్రకారం జనవరి-మార్చి కాలంలో జర్మనీ జిడిపి 0.3శాతం క్షీణించింది. ఇది 2022 చివరి త్రైమాసికంలో యూరప్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో 0.5శాతం తగ్గుదలని అనుసరిస్తుంది. వరుసగా రెండు త్రైమాసికాల్లో జర్మన్ ఆర్థిక వ్యవస్థ తగ్గిపోయింది. మొదటి త్రైమాసికంలో గృహ వ్యయం 1.2శాతం తగ్గింది. దుకాణదారులు ఆహారం, బట్టలు, ఫర్నిచర్‌పై స్ప్లాష్ చేయడానికి ఇష్టపడరు. గత త్రైమాసికంతో పోలిస్తే ప్రభుత్వ వ్యయం కూడా 4.9శాతం తగ్గింది. అధికంగా పెరిగిన ఇంధన వ్యయాలు ద్రవ్యోల్బణానికి దారితీసింది. గత యేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసినప్పుడు యూరోపియన్ ఇంధన ధరలు విపరీతంగా పెరిగాయి. ఆ తర్వాత రష్యా యూరోపియన్ దేశాలకు గ్యాస్ సరఫరాను నిలిపివేసింది. జర్మనీ అత్యవసర పరిస్థితిని ప్రకటించేలా చేసింది. రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధం కారణంగా జర్మనీ ఆర్థిక వ్యవస్థ భారీగా ప్రభావితమైంది. రష్యా సహజవాయువు సరఫరా అకస్మాత్తుగా ఆపివేయబడితే, 2023లో దేశ జిడిపి 2.2శాతం తగ్గుతుందని 2022 ఏప్రిల్‌లో జర్మన్ ఎకనామిక్ ఇన్‌స్టిట్యూట్‌ల నివేదిక వెల్లడించింది.

ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థలుగా ఉన్న జర్మనీ మాంద్యంలోకి జారుకోవడం ప్రత్యక్షంగా భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయనప్పటికీ ఆ ప్రకంపనల ప్రభావం కొంత ఉంటుంది. యునైటెడ్ కింగ్‌డమ్ పారిశ్రామిక దేశాలలో ఇది చెత్త పనితీరును కలిగి ఉంది.




## రూ.2వేల నోట్లను నిలిపేసిన ఎన్‌బిఎఫ్‌సిలు!

**న్యూఢిల్లీ, మే 26:** ప్రముఖ ఎన్‌బిఎఫ్‌సి కంపెనీ ఇటీవల ఆర్‌బిఐ ఉపసంహరించుకున్న రూ.2వేల నోట్లను వినియోగదారులకు ఇవ్వడం నిలిపివేసినట్లు తెలిపాయి. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ముత్తూట్ ఫిన్‌కార్ప్, ఇండెల్ మనీతో సహా ప్రముఖ గోల్డ్ లోన్ కంపెనీలు తమ కస్టమర్లకు రూ.2వేల నోట్లను జారీచేయట్లేదని స్పష్టం చేశాయి. ఆర్‌బిఐ సెప్టెంబరు 30 వరకు పెద్దనోటు చట్టబద్ధంగాఉంటుందని చెప్పినప్పటికీ ఎన్‌బిఎఫ్‌సి కంపెనీలు తాజా నిర్ణయం తీసుకున్నాయి. అయితే ఎన్‌బిఎఫ్‌సీలన్నీ రూ.2వేల నోటును ప్రజల నుంచి తీసుకోవడం కొనసాగిస్తున్నాయని, అవసరమైనప్పుడు కెవైసి వివరాలను కోరుతున్నట్లు పేర్కొంటున్నాయి. వినియోగదారులు ఇబ్బందిపడకూడదనే ఉద్దేశంతో బంగారంపై రుణంతీసుకునే వారికి రూ.2వేల నోటును ఇవ్వడం లేదని ముత్తూట్ ఫిన్‌కార్ప్ డైరెక్టర్ థామస్ జార్జ్ ముత్తూట్ అన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్‌కు రైతులు వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేస్తారు. అలాగే స్కూళ్లు, కాలేజీల కోసం అంటూ రానున్న మూడు నెలల పాటు బంగారంపై రుణాలు తీసుకోవడం పెరుగుతాయి. ఈ సమయంలో రూ.2వేల నోట్లను వారికి ఇవ్వడం వల్ల మార్పిడి విషయంలో ఇబ్బందులు పడవచ్చు.



## గల్ఫ్‌లో భారతీయులకు రూ.2వేల నోట్ల కష్టాలు!

**న్యూఢిల్లీ, మే 26:** రూ.2వేల నోట్లు ఉపసంహరణ విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు, భారత పర్యాటకులకు కష్టాలు తెచ్చిపెడుతోంది. వాటిని మార్చుకునేందుకు ఆయా దేశాల్లోని మనీ ఎక్స్‌ఛేంజీలు నిరాకరిస్తున్నాయి. ఫలితంగా నోట్ల మార్పిడి కోసం అష్టకష్టాలు పడుతున్నారు. మరీ ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లోని మనీ ఎక్స్‌ఛేంజీలు నోట్లు మార్చేందుకు నిరాకరిస్తున్నాయి. భారతీయ టూరిస్టుల నుంచి ఆ నోట్లను తీసుకుంటే మళ్లీ తాము వాటిని మార్చుకోగలమో, లేదోనన్న అనుమానం వారిని వేధిస్తోంది. అందుకనే ఎందుకొచ్చిన గొడవ అంటూ వాటిని తీసుకునేందుకు నిరాకరిస్తున్నాయి. నోట్లను భారతీయ బ్యాంకుల్లోనే మార్చుకోవాలని చెబుతున్నాయని పర్యాటకులు వాపోతున్నారు. దీంతో ఏం చేయాలో తమకు పాలుపోవడం లేదని వాపోతున్నారు. రూ.2వేల నోటును చలామణి నుంచి ఉపసంహ రిస్తుండడం వల్ల తమ వద్ద ఇప్పటికే పేరుకుపోయిన నోట్లకు ఎక్స్‌ఛేంజ్ రేటు బాగా తగ్గిపోతోందని వారు భయపడుతున్నారని తెలుస్తోంది. అందుకే కొత్తగా మళ్లీ రూ.2వేల నోట్లను తీసుకోవడం లేదని తెలిసింది.



## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో స్వల్ప నష్టాల్లో కొనసాగిన సూచీలు వెంటనే లాభాల్లోకి మళ్లాయి. చివరి వరకు అదే ట్రెండ్ కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 629 పాయింట్లు పెరిగి 62,502కి చేరింది. నిఫ్టీ కూడా 178 పాయింట్లు పెరిగి 18,499కి చేరింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.79శాతం, సన్‌ఫార్మా 2.36 శాతం, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 2.02శాతం, హిందుస్థాన్ యూని లీవర్ 1.89శాతం, విప్రో 1.85శాతం చొప్పున లాభపడ్డాయి. భారతీఎయిర్‌టెల్ 0.61శాతం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ 0.36శాతం, ఎన్‌టిపిసి 0.03శాతం చొప్పున నష్టాల్లో ముగిసాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.